V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

ఆదివారం
05-01-2025

సంపుటి : 01 | సంచిక : 244 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD



# వ్యవసాయ యోగ్యమైన భూములకే
# రైతు భరోసా

తెలంగాణ కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. స్వయంగా సీఎం రేవంత్ కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికి రైతు భరోసా ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. ప్రతి ఎకరానికీ ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించినట్లు సీఎం ప్రకటించారు. వీటితో పాటు భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా స్కీమ్ కింద ఏటా రూ.12 వేలు సాయం అందించేందుకు కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. వీటితో పాటు ఈ నెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని సీఎం వెల్లడించారు. ఈ నెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు పంపిణీ జరగనుంది. ఇక ఫిబ్రవరి నుంచి సన్నబియ్యం పంపిణీ జరగనుంది.

## జనవరి 26 నుంచి అమలు

- ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం
- భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా రూ.12వేలు
- నిజమైన రైతులకు మేలు చేయాలన్నదే మా ఆలోచన
- ప్రభుత్వ ఆదాయం పెంచడం.. పేదలకు పంచడం.. మా ప్రభుత్వ విధానం
- కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు
- రేషన్ కార్డు లేని అందరికి కొత్త రేషన్ కార్డు ఇస్తాం
- మంత్రి వర్గ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన సీఎం రేవంత్



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం మీడియాకు వివరించారు. ''రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా సాయం అందిస్తాం. గత ప్రభుత్వం రైతు బంధు పథకం కింద ఏడాదికి రూ.10వేలు ఇస్తే.. ఈ ప్రభుత్వం మిగతా2లో...

అణు శాస్త్రవేత్త రాజగోపాల చిదంబరం

# కన్నుమూత

## పోఖ్రాన్ న్యూక్లియర్ పరీక్షల్లో ఆయన కీలక పాత్ర

- బార్క్ డైరెక్టర్‌గా, అణుశక్తి కమిషన్‌కు ఛైర్మన్‌గా సేవలు
- పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించిన కేంద్ర ప్రభుత్వం
- ఆర్ చిదంబరం మృతిపట్ల ప్రధాని మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం



**ముంబయి:** ప్రముఖ అణు శాస్త్రవేత్త డాక్టర్ రాజగోపాల చిదంబరం (88) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. ముంబయిలోని జస్‌లోక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. పోఖ్రాన్ న్యూక్లియర్ పరీక్షల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. చెన్నైలో జన్మించిన రాజగోపాల చిదంబరం.. మద్రాస్ యూనివర్సిటీ నుంచి ఫిజిక్స్‌తో బీఎస్సీ పూర్తి చేశారు. 1962లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి పీహెచ్‌డీ సాధించారు. 1974లో జరిపిన పోఖ్రాన్ 1 (ఆపరేషన్ స్మైలింగ్ బుద్ధ), 1998లో నిర్వహించిన పోఖ్రాన్ 2 (ఆపరేషన్ శక్తి) అణు పరీక్షల్లో కీలకంగా పనిచేశారు. ఈ రెండు పరీక్షల్లో పాలుపంచుకొన్న అణు శాస్త్రవేత్తగా రాజగోపాల చిదంబరం అరుదైన ఘనత సాధించారు. బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డైరెక్టర్‌గా వ్యవహరించిన రాజగోపాల చిదంబరం.. అణుశక్తి కమిషన్‌కు ఛైర్మన్‌గానూ సేవలందించారు. అణుశక్తి విభాగం కార్యదర్శిగా, భారత ప్రభుత్వానికి శాస్త్రీయ సలహాదారుగా పనిచేశారు. ఆయన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం 1975లో పద్మశ్రీ, 1999లో పద్మవిభూషణ్ మిగతా2లో...

'అందరికీ అమ్మ' పుస్తకాన్ని ఆవిష్కరించిన కేసీఆర్

జూలూరు గౌరీ శంకర్ తెలంగాణ తల్లి పై రాసిన పుస్తకం



2

## అంతరిక్షంలో అంకురోత్పత్తి

స్పేడెక్స్ ప్రయోగం చేపట్టిన ఇస్రో మరో అద్భుత ఘనత



2

గత ప్రభుత్వాలు గ్రామాభివృద్ధిని

# విస్మరించాయి

- వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోలేదు
- దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు ఎక్కువయ్యాయి
- పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయింది: ప్రధాని మోడీ



9

## సినిమాల పేర్లు తెలుగులో ఉంటే బాగుంటుంది

- మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలం
- పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉంది
- డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోడీకరించి భావితరాలకు అందించాలి
- తెలుగు మహాసభల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

2



## విశాఖ సాగర తీరంలో సాహస విన్యాసాలు

- అట్టహాసంగా 'నేవీ డే'
- ఆకట్టుకున్న యుద్ధ విన్యాసాలు, అబ్బుర పరిచిన బంకర్ పేలుళ్లు
- పారాచ్యూట్ సాయంతో 8వేల అడుగుల ఎత్తులో జాతీయ జెండా, నేవీ జెండా ఎగురవేసిన భారత నౌకాదళం

2

ఆరు గ్యారంటీల గురించి ప్రశ్నిస్తే..

## 6 కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు

- కొడంగల్ భూములివ్వని కేసులో కూడా నన్ను ఇరికించే యత్నం చేశారు
- రైతు భరోసాపై గ్రామాల్లో నాయకులంతా చర్చ పెట్టాలి
- మేడిగడ్డ బ్యారేజ్ విషయంలో కాంగ్రెస్సే ఏదో దొంగచాటుగా చేస్తోంది
- సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు



**విశ్వంభర, సిరిసిల్ల:** సీఎం అంటే ఇప్పుడు కటింగ్ మాస్టర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. పర్రె మేడిగడ్డకు పడలేదు.. రేవంత్ పుర్రెకు పడ్డదని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ విషయంలో కాంగ్రెస్సే ఏదో దొంగచాటుగా చేస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. మిగతా2లో...

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 108 | ₹ 130 |
| స్కిన్ | స్కిన్ లెస్ |
| ₹ 189 | ₹ 215 |

## ప్రతి సోమవారం ఫిర్యాదుల స్వీకరణ

హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం

- పూర్తి ఆధారాలు, వివరాలతో హైడ్రా కార్యాలయానికి రావాలని సూచన
- ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్న రంగనాథ్



**విశ్వంభర, హైదరాబాద్:** హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని నిర్ణయం తీసుకున్నారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యా హ్నం 2 గంటల వరకు, తిరిగి మిగతా2లో...



## ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో పేలుడు

- ఒకరి మృతి.. ఏడుగురికి తీవ్రగాయాలు
- భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో బయటకు పరుగులు తీసిన కార్మికులు
- క్షతగాత్రులను హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స
- ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం చర్యలు చేపట్టడం లేదు..
- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

2

చైనాలో హెచ్ఎంపీవీ వైరస్..

## అప్రమత్తమైన తెలంగాణ వైద్యారోగ్యశాఖ

- జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలి
- ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని సూచన



**విశ్వంభర, హైదరాబాద్:** చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. హెచ్ఎంపీవీ మిగతా2లో...

## అంతరిక్షంలో అంకురోత్పత్తి..

**విశ్వంభర, హైదరాబాద్:** ఇటీవల స్పేడెక్స్ ప్రయోగం చేపట్టిన ఇస్రో మరో అద్భుత ఘనత సాధించింది. 'కంపాక్ట్ రీసెర్చ్ మాడ్యూల్ ఫర్ ఆర్బిటల్ ప్లాంట్ స్టడీస్ (క్రాప్స్)పేరిట పీఎస్ఎల్వీ-సీ 60 రాకెట్‌లో ఇస్రో ఓ పేలోడ్‌ను అంతరిక్షంలోకి పంపింది. అందులో 8 అలసంద విత్తనాలను ఉంచింది. ప్రయోగం చేపట్టిన తర్వాత నాలుగు రోజుల్లో అవి మొలెత్తినట్లు తాజాగా ఇస్రో వెల్లడించింది. ' అంతరిక్షంలో జీవం మొలకెత్తింది' అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చింది. త్వరలో ఆకులు కూడా వస్తాయని పేర్కొంది. ఈ పేలోడ్‌ను ఇస్రోకు చెందిన విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం అభివృద్ధి చేసింది. అంతరిక్షంలో విత్తనం మొలకెత్తే విధానాన్ని పరీక్షించడంతోపాటు రోదసిలోని వ్యర్థాలను ఒడిసిపట్టే రోబోటిక్ హస్తం, హరిత చోదక వ్యవస్థ లాంటి వినూత్న ఉపకరణాలను కూడా స్పేడెక్స్ మిషన్ సమయంలో ఇస్రో అంతరిక్షంలోకి పంపింది. అమిటీ విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన ఏపీఈఎంఎస్ ద్వారా.. సూక్ష్మ గురుత్వాకర్షణ వాతావరణంలో పాలకూర వృద్ధిని పరీక్షించనున్నారు. మొక్కలు గురుత్వాకర్షణ, కాంతి దిశను పసిగడుతున్న తీరు గురించి కొత్త అంశాలను ఈ ప్రయోగం వెలుగులోకి తెస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇస్రోకు చెందిన విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం (వీఎస్ఎస్‌సీ) రూపొందించిన డెబ్రీ క్యాప్చర్ రోబోటిక్ మ్యానిప్యులేటర్.. కక్ష్యలో శకలాలను ఒడిసిపడుతుంది. పీఎస్ఎల్వీ-సి60 ద్వారా జంట స్పేడెక్స్ ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించిన సంగతి తెలిసిందే.అంతరిక్ష కేంద్ర నిర్మాణం సహా భవిష్యత్‌లో చేపట్టబోయే పలు రోదసి కార్యక్రమాలకు అవసరమైన డాకింగ్ పరిజ్ఞానాన్ని వీటి ద్వారా పరీక్షించనున్నారు.

## ప్రతి సోమవారం ఫిర్యాదుల స్వీకరణ

**మొదటిపేజీ తరువాయి**

3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని రంగనాథ్ సూచించారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే 040-29565758, 040-29560596 నంబర్లను సంప్రదించాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రంగనాథ్ వెల్లడించారు.

**అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కన్నెర్ర....**

హైదరాబాద్ మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కన్నెర్ర జేశారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రోడ్డును ఆనుకొని 5 అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నారంటూ హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగనాథ్ అక్కడికి వెళ్లి పరిశీలించగా.. 684 గజాల స్థలంలో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 5 అంతస్తుల్లో భవనం నిర్మాణంలో ఉంది. జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ అధికారులు ఇచ్చిన షోకాజు నోటీసులతో పాటు హైకోర్టు ఉత్తర్వులను పరిశీలించారు. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధరించాక కూడా కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని హైడ్రా కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. పూర్తి వివరాలు పరిశీలించాక చర్యలు తీసుకుంటామని రంగనాథ్ స్పష్టం చేశారు.

## సినిమాల పేర్లు తెలుగులో ఉంటే బాగుంటుంది

**విశ్వంభర, హైదరాబాద్:** మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో కొనసాగుతున్న తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. ''వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించుకోవాలి. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలి'' అని కిషన్ రెడ్డి అన్నారు.

## మణిపూర్‌లో జాతుల మధ్య హింస

- **'స్టార్‌లింక్'నుంచి ఇంటర్నెట్ సేవలు వినియోగిస్తున్న మణిపూర్ మిలిటెంట్లు**
- **అనుమానం వ్యక్తం చేస్తున్న పోలీసులు**

ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో జాతుల మధ్య హింస కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే కీలక విషయం వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలోని మిలిటెంట్లు.. ప్రపంచ కుబేరుడు, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కు చెందిన 'స్టార్ లింక్' నుంచి ఇంటర్నెట్ సేవలు వినియోగిస్తున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు 'ది గార్డియన్' పత్రిక కథనం పేర్కొంది. మణిపూర్‌లో అధికారులు స్థానికంగా ఇంటర్నెట్ నిలిపివేసిన సమయంలో మిలిటెంట్లు ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఉపగ్రహ ఆధారిత స్టార్‌లింక్ నుంచి ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తున్నట్లు కథనం పేర్కొంది. ప్రస్తుతం భారత్‌లో 'స్టార్‌లింక్'కు చట్టబద్ధంగా అనుమతి లేదు. కానీ, మణిపూర్ పొరుగున ఉన్న మయన్మార్‌లో మాత్రం దీనిని అనుమతించినట్లు వెల్లడించింది. సరిహద్దు సమీపంలోని కొన్ని ప్రాంతాల్లో స్టార్‌లింక్ సేవలను వినియోగించుకుంటున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. ఈ భూమిపై మారుమూల ప్రాంతాలకూ ఇంటర్నెట్ సేవలు అందించాలన్న లక్ష్యంతో ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ శాటిలైట్లు పనిచేస్తున్న విషయం తెలిసిందే. దీని సేవలు కొన్ని దేశాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. స్టార్‌లింక్ భారత్‌లోనూ అడుగుపెట్టేందుకు సన్నాహాలు చేస్తోందని గతంలో వార్తలు వచ్చాయి.



**ఆరు గ్యారంటీల గురించి ప్రశ్నిస్తే..**

# 6 కేసుల్లో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు

**మొదటిపేజీ తరువాయి**

ఈ ఏడాది స్థానిక సంస్థల ఎన్నికల సంవత్సరం కాబోతోంది.. కాబట్టి ప్రేక్షకపాత్రకు పరిమితం కావద్దని బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. కేసులకైనా భయపడకండి అని.. చిట్టినాయుడు ఏం పీకలేడని ఎద్దేవా చేశారు. చిల్లర మల్లర రాతలు రాయించేవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. బాక్సింగ్‌లో కిందపడ్డా నిలబడి కొట్లాడేటోడే వీరుడు అని చెప్పారు. కాంగ్రెస్ 8, బీజేపీ 8 ఎంపీలు అయ్యారని కానీ కేంద్రం నుంచి వచ్చింది మాత్రం గుండు సున్నా అని విమర్శించారు.

చిన్న చిన్న తప్పిదాలతోనే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ ఒక రోజు దేశంలో చక్రం తిప్పే రోజు ముందుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ నాడు బీఆర్ఎస్ ప్రభుత్వానికి రూ.369 కోట్ల రెవెన్యూ మిగులుతో అప్పజెప్పితే.. మనం దిగిపోయేనాడు రూ. 5 వేల 564 కోట్ల మిగులుతో కాంగ్రెస్‌కు అప్పజెప్పామని తెలిపారు. రెవెన్యూ మిగులు విషయంలో ముఖ్యమంత్రిదో మాట.. ఉప ముఖ్యమంత్రిదో మాట ఉందని విమర్శించారు. పదేళ్లలో రూ. 4 లక్షల 17 వేల కోట్లు మనం అప్పు చేస్తే.. కాంగ్రెస్ ఒక ఏడాదిలో రూ. 1 లక్షా 37 వేల కోట్ల అప్పు చేసిందని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల జరిగిన అభివృద్ధి గురించి మేం చెప్తాం.. మీ అప్పులతో ఏం జరిగిందో మీరు చెప్పగలరా అని నిలదీశారు. ఈ ప్రభుత్వం హైడ్రా పేరిట పేదల పొట్ట కొట్టడం తప్ప ఏం చేసిందని ప్రశ్నించారు. పైసలన్నీ ఢిల్లీకి పంపుతున్నారని అన్నారు. ఢిల్లీకి తెలంగాణ ఏటీఎం అయిపోయిందని విమర్శించారు. కోటి ఆరు లక్షల మంది నుంచి దరఖాస్తులు తీసుకుని ఏం చేసినట్టు? మళ్ళీ ఈ రైతు ప్రమాణ పత్రాలెందుకు అని ప్రశ్నించారు.

ఆరు గ్యారంటీల గురించి ప్రశ్నిస్తుంటే.. తననను ఆరు కేసుల్లో ఎలా ఇరికిద్దామా అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కేటీఆర్ విమర్శించారు. కొడంగల్ భూములివ్వని కేసులో కూడా తనను ఇరికించే యత్నం చేశారని తెలిపారు. ఆయన కేసుల గురించి ఆలోచిస్తుంటే.. మనం రైతుల గురించి ఆలోచిద్దామని



తెలిపారు. త్వరలో పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభించి, బూత్ కమిటీ నుంచి రాష్ట్ర కమిటీలు వేసుకుందామని తెలిపారు. రైతు భరోసాపై గ్రామాల్లో నాయకులంతా చర్చ పెట్టాలని సూచించారు.



## 'అందరికీ అమ్మ' పుస్తకాన్ని ఆవిష్కరించిన కేసీఆర్

**విశ్వంభర, హైదరాబాద్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పలువురు బీఆర్ఎస్ మాజీ మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , మాజీ ఎమ్మెల్యేలు , ప్రజా ప్రతినిధులు శనివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ , రచయిత జూలూరు గౌరీ శంకర్ తెలంగాణ తల్లి పై రాసిన 'అందరికీ అమ్మ' పుస్తకాన్ని కేసీఆర్ ఆవిష్కరించారు. కేసీఆర్‌ని కలిసిన నేతల్లో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు జి. జగదీష్ రెడ్డి , వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీలు తాతా మధు, ఎం సి కోటిరెడ్డి, జడ్పీ చైర్మన్లు బండ నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, రమావత్ రవీంద్ర కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, గొంగిడి సునితా మహేందర్ రెడ్డి, గ్యాదరి కిషోర్ కుమార్, కందాల ఉపేందర్ రెడ్డి, నల్లమోతు భాస్కర రావు, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, పలువురు బి ఆర్ ఎస్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, నర్సింహా రెడ్డి, పాల్వాయి స్రవంతి, రేగట్టే మల్లిగార్జున్ రెడ్డి, మందడి సైదిరెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, పల్లె ప్రవీణ్ రెడ్డి, నేవూరి ధర్మేందర్ రెడ్డి, వలమల కృష్ణ, నూకల యుగంధర్ రెడ్డి ఉన్నారు.

## వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా

**మొదటిపేజీ తరువాయి**

రూ. 12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. తండాలు, గూడేలు, మారుమూల గ్రామాలు, పల్లెల్లో ఉన్న భూమి లేని వ్యవసాయ రైతు కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమి లేకపోవడం ఒక శాపం అయితే.. ప్రభుత్వం కూడా ఆదుకోవడం లేదని పాదయాత్ర సమయంలో మా దృష్టికి వచ్చింది. అందుకే భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాది రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయించాం. వారు కూడా సమాజంలో.. మనలో భాగమే అని గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నాం. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం.

చాలా సంవత్సరాల నుంచి రాష్ట్రంలో రేషన్ కార్డుల సమస్య ఉంది. అందుకే రేషన్ కార్డు లేని అందరికి కొత్త రేషన్ కార్డు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకాలన్నింటినీ జనవరి 26 నుంచి అమలు చేస్తాం.



మన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా జనవరి 26 నుంచి ఈ పథకాలు అమలు చేయాలని నిర్ణయించాం. వ్యవసాయం యోగ్యం కాని భూములు.. రాళ్లురప్పలు ఉన్నవి, మైనింగ్ కోసం ఇచ్చినవి, రహదారి నిర్మాణంలో భాగంగా పోయినవి, రియల్ ఎస్టేట్ వెంచర్ వేసిన భూములు, పరిశ్రమలకు తీసుకున్న భూములు, రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన భూములకు రైతు భరోసా ఇచ్చే ప్రసక్తే లేదు. దీనిపై రెవెన్యూ అధికారులు గ్రామాల వారీగా సమాచారం సేకరించి, గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. వ్యవసాయ భూముల్లో ఇతర కార్యకలాపాలు చేస్తున్నప్పటికీ రెవెన్యూ రికార్డుల్లో అప్‌డేట్ చేయలేదు. అందువల్ల కొంతమందికి గతంలో రైతు బంధు నిధులు వచ్చాయి. దయచేసి ఎవరికివారే స్వచ్ఛందంగా ముందుకొచ్చి ప్రభుత్వానికి వివరాలు అందించాలి. ప్రభుత్వ ఆదాయం పెంచడం.. పేదలకు పంచడం.. మా ప్రభుత్వ విధానం. ప్రస్తుతం ఉన్న వెసులుబాటు మేరకు నిజమైన రైతులకు మేలు చేయాలన్నదే మా ఆలోచన. అధికారుల వద్ద ఉన్న సమాచారం మేరకు ఈ పథకాలను అమలు చేస్తాం. ఈ సందర్భంగా మీడియా మిత్రులకు నా సూచన. సమాచారాన్ని స్పష్టంగా ప్రజలకు వివరించండి. అనవసరమైన అంశాలు, వివాదాలకు తావివ్వొద్దు'' అని సీఎం విజ్ఞప్తి చేశారు.

## చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ .. అప్రమత్తమైన తెలంగాణ వైద్యారోగ్యశాఖ

**మొదటిపేజీ తరువాయి**

వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.

**వ్యాప్తి ఇలా..**

- దగ్గు, తుమ్ము వల్ల వెలువడే తుంపర్లు
- వైరస్ బారిన పడిన వ్యక్తులతో సన్నిహితంగా మెలగడం, కరచాలనం, తాకడం వంటి చర్యలు
- వైరస్ వ్యాపించిన ప్రాంతాలను తాకిన తర్వాత నోరు, ముక్కు, కళ్లను తాకితే

**నివారణ ఇలా..**

- చిన్నపాటి ముందుజాగ్రత్త చర్యలతో ఈ వైరస్ దరిచేరకుండా చూసుకోవచ్చు.
- సబ్బుతో 20 సెకండ్ల పాటు తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలి
- శుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని తాకకుండా చూసుకోవాలి
- వైరస్ బారినపడిన వ్యక్తులకు దూరం పాటించాలి
- తరచూ తాకాల్సి వచ్చే పరిసరాలను శుభ్రం చేసుకోవాలి
- వైరస్ బారినపడినవారు దగ్గు, తుమ్ము వచ్చేప్పుడు నోరు, ముక్కును కవర్ చేసుకోవాలి. ఆ తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలి
- ఆ వ్యక్తులు తమ వస్తువులను ఇతరులతో పంచుకోకుండా చూసుకోవాలి
- లక్షణాలు కనిపిస్తున్నప్పుడు నలుగురిలోకి వెళ్లడం కంటే ఇంట్లో రెస్ట్ తీసుకుంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. దానివల్ల వ్యాప్తికి అడ్డుకట్ట వేయవచ్చని చెప్తున్నారు.

## విశాఖ సాగర తీరంలో సాహస విన్యాసాలు

**విశ్వంభర, విశాఖపట్నం:** 'నేవీ డే' సందర్భంగా విశాఖలోని ఆర్కే బీచ్‌లో భారత నౌకాదళ వాయువిభాగం విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. విన్యాసాల్లో భాగంగా భారత నౌకాదళ పాటవం, పరాక్రమం ప్రదర్శించారు. దాదాపు 8వేల అడుగుల ఎత్తు నుంచి పారాచ్యూట్ సాయంతో జాతీయ జెండా, నేవీ జెండాను ఎగురవేసి ఆహుతులను ఆశ్చర్యపర్చారు. సాగర తీరంలో యుద్ధ విమానాలు, నౌకలు, హెలికాప్టర్లు, ట్యాంకర్లు సందడి చేశాయి. ఉగ్రవాదుల నుంచి బంధీలను రక్షించే క్రమంలో యుద్ధ విన్యాసాలు, సముద్రంలో చిక్కుకున్న వారిని హెలికాప్టర్ల సాయంతో రక్షించే విధానం ప్రదర్శించిన తీరు సందర్శకులను ఆకట్టుకుంది. సముద్రంలో బంకర్ పేలుళ్లు అబ్బురపరిచాయి. నేవీ డే విన్యాసాలను తిలకించేందుకు వచ్చిన నగరవాసులతో సాగర తీరం జనసంద్రంగా మారింది.



## ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో పేలుడు

**విశ్వంభర, పెద్దకందుకూరు:** యాదగిరిగుట్ట మండలంలోని ఓ పరిశ్రమలో పేలుడు సంభవించింది. పెద్దకందుకూరులోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన కనకయ్య అనే కార్మికుడు మృతి చెందాడు. మరో ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మొగిలిపాక ప్రకాష్ పరిస్థితి విషమంగా ఉంది. దీంతో ఆయన్ను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. యాజమాన్యం ఎమర్జెన్సీ సైరన్‌తో కార్మికులను అప్రమత్తం చేసింది. పలువురు క్షతగాత్రులను హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుప్రతులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

**ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం చర్యలు చేపట్టడం లేదు.. : బీర్ల ఐలయ్య**

ఘటనాస్థలాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరిశీలించారు. ప్రమాదం గురించి పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం చర్యలు చేపట్టడం లేదని మండిపడ్డారు. గత మూడేళ్ల వ్యవధిలో ఐదుగురు కార్మికులు చనిపోయారని.. కార్మికుల ప్రాణాలు పణంగా పెట్టి కంపెనీలు ధనార్జన చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెయ్యి మంది ఉద్యోగులు ఉన్న కంపెనీలో అంబులెన్స్ కూడా లేదన్నారు. ప్రమాదాల నివారణపై యాజమాన్యంతో చర్చిస్తామని చెప్పారు. ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## చైనాలో 'హెచ్‌ఎంపీవీ' కలవరం.. కేంద్ర వైద్యారోగ్యశాఖ సమీక్ష



**ఢిల్లీ:** చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ సహా పలు శ్వాసకోశ వ్యాధులు విజృంభిస్తున్నాయన్న వార్తలు దుమారం రేపుతున్న వేళ భారత్ అప్రమత్తమైంది. ఈ క్రమంలోనే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన శనివారం జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి భారత్‌లో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సమావేశంలో నిపుణులు తెలిపారు. ఈ మేరకు కేంద్ర వైద్యారోగ్యశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. పొరుగుదేశంలో చోటు చేసుకుంటున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. డబ్ల్యూహెచ్‌వో కూడా ఆ దేశంలోని పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు ఆరా తీస్తోందని తెలిపింది. ముందస్తు చర్యల్లో భాగంగా హెచ్‌ఎంపీవీ వైరస్ టెస్టింగ్ లేబొరేటరీలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించింది. ఈ ప్రక్రియను ఐసీఎంఆర్ పర్యవేక్షిస్తుందని తెలిపింది.

శీతాకాలంలో చోటుచేసుకున్న మార్పుల కారణంగానే చైనాలో ఇన్‌ఫ్లూయెంజా, ఆర్‌ఎస్‌వీ, హెచ్‌ఎంపీవీ తరహా వైరస్‌లు వ్యాప్తి చెందుతున్నాయని జేఎంజీ తేల్చింది. భారత్‌లో అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. ముందస్తు చర్యల్లో భాగంగా ఇప్పటికే వివిధ చోట్ల ఆర్ఎస్‌వీ, హెచ్‌ఎంపీవీ తదితర పరీక్షలు చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఒకవేళ శ్వాసకోశ వ్యాధుల అనుకోకుండా పెరిగినా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఈ సమావేశానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నిపుణులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెల్, ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రాం (ఐడీఎస్పీ), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎమ్ఆర్), ఎమర్జెన్సీ మెడికల్ రిలీఫ్ డివిజన్ తదితర సంస్థల ఉన్నతాధికారులు, ఎయిమ్స్-దిల్లీకి చెందిన వైద్య నిపుణులు హాజరయ్యారు.

## అణు శాస్త్రవేత్త రాజగోపాల చిదంబరం కన్నుమూత

**మొదటిపేజీ తరువాయి**

పురస్కారాలతో సత్కరించింది.

**మోదీ, చంద్రబాబు దిగ్భ్రాంతి..**

రాజగోపాల చిదంబరం మరణంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ''భార అణు కార్యక్రమ నిర్మాతల్లో రాజగోపాల కీలకమైన వ్యక్తి. దేశ శాస్త్రీయ, వ్యూహాత్మక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేశారు. ఈ దేశం మొత్తం ఆయనకు రుణపడి ఉంటుంది. ఆయన సేవలు రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకం'' అని ప్రధాని గుర్తుచేసుకున్నారు. శాస్త్రవేత్త మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ''దేశ అణుశక్తి విభాగానికి నాయకత్వం వహించి ఆయుధ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ అణు శాస్త్రవేత్త రాజగోపాల చిదంబరం మరణం విచారకరం. దేశం నిర్వహించిన రెండు అణు పరీక్షలలో ఆయన పాత్ర చిరస్మరణీయం. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా'' అని చంద్రబాబు రాసుకొచ్చారు.

# రైతు భరోసాతో రైతన్నకు కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి దగా..

## మండిపడ్డ హరీశ్ రావు




**విశ్వంభర, హైదరాబాద్:** రైతుబంధు కింద ఇచ్చే పెట్టుబడి సాయం పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతన్నను మరోసారి దగా చేసిందని బీఆర్ఎస్ సీనియర్ నేత టీ హరీశ్ రావు ఆరోపించారు. నమ్మించి గొంతు కోసిన రేవంత్ సర్కార్‌కు తెలంగాణ ప్రజలు తప్పక బుద్ధి చెబుతారని అన్నారు. రైతు భరోసా కింద ఏటా ఎకరానికి రూ.15000 ఇస్తామని ఆశలు పెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడైతే రూ.10,000, మాకు ఓటేస్తే రూ.15,000 అని ఊరించిండు. నమ్మించి ఓట్లు కొల్లగొట్టి గద్దెనెక్కారు. గద్దెనెక్కినాక గద్దల్లాగా మారి రైతులను దారుణంగా వంచిస్తున్నారు. ఈరోజు జరిగిన క్యాబినెట్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆశలను అడియాసలు చేసింది. రైతు భరోసాను రైతు గుండె కోతగా మార్చారు అని హరీశ్ రావు అన్నారు.

రైతు భరోసా కింద ఎకరానికి ప్రతి సీజన్‌లో ఎకరానికి రూ.7,500 చొప్పున ఇస్తామని చెప్పి, రూ.6,000లకు కుదించారు. కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి ఇది పరాకాష్ట. మోసానికి పర్యాయపదం రేవంత్ రెడ్డి అనేది ఈరోజు నగ్నంగా బయటపడింది. కేసీఆర్ మానస పుత్రిక, ప్రపంచమే మెచ్చిన రైతుబంధు స్ఫూర్తికి వ్యతిరేకంగా శనివారం క్యాబినెట్ నిర్ణయాలు తీసుకుంది అని హరీశ్ రావు ధ్వజమెత్తారు. భూమి కలిగిన రైతులకే కాదు, కౌలు రైతులకు సైతం రెండు సీజన్లలో కలిపి ఎకరాకు రూ.15,000 పంట పెట్టుబడి సహాయం అందిస్తామని ప్రమాణం చేశారు. క్యాబినెట్ లో ఆ విషయమే చర్చించలేదు. కౌలు రైతుల గుండెలపై గుద్దారు. దారుణంగా ధోకాకు పాల్పడ్డారు. వానా కాలంలో ఎగ్గొట్టిన రైతు భరోసాను కూడా యాసంగితోపాటు కలిపి ఎకరానికి రూ.15,000 చొప్పున చెల్లించాలి అని హరీశ్ రావు డిమాండ్ చేశారు.రుణమాఫీ సగం మందికి ఎగ్గొట్టడం ద్వారా అదొక చిల్లర నాటకంగా మార్చేశారు. బోనస్ ఇస్తామన్న హామీ ఉత్త బోగస్ గానే మిగిలిపోయింది. పంట బీమా పత్తా లేకుండా పోయింది. తెలంగాణ రైతాంగం ఈ ద్రోహాన్ని క్షమించరు. నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీకి తగిన సమయంలో బుద్ధి చెబుతారు అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# మహబూబ్‌నగర్ పాలిటెక్నిక్ కాలేజీలో దారుణం..



**విశ్వంభర, మహబూబ్‌నగర్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ గర్ల్స్ కాలేజీలో కెమెరా కలకలం సృష్టించింది. అమ్మాయిల టాయిలెట్స్‌లో శనివారం మొబైల్‌తో వీడియోలు రికార్డు చేస్తున్నట్లు గుర్తించిన విద్యార్థినులు కాలేజీ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ విషయంపై కాలేజీ ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు నిరసనకు దిగాయి. కాలేజీ ఎదుట విద్యార్థినులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి వచ్చి దర్యాప్తు చేపట్టారు. విచారణ జరిపిన పోలీసులు నిందితుడిని అదే కాలేజీలోని థర్డ్ ఇయర్ స్టూడెంట్ సిద్ధార్థ్‌గా గుర్తించారు. బ్యాక్‌లాగ్ పరీక్ష రాసేందుకు వచ్చిన సమయంలో వాష్‌రూంలో మొబైల్ కెమెరా పెట్టినట్లుగా నిందితుడు ఒప్పుకున్నాడని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. నిందితుడి నుంచి వీడియో స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. విద్యార్థినుల స్టేట్‌మెంట్స్ రికార్డు చేశామని అన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని చెప్పారు. కాగా, నిందితుడిని కఠిన శిక్ష పడేలా చూస్తామని డీఎస్పీ ఇచ్చిన హామీతో విద్యార్థినులు ఆందోళన విరమించారు.

## ఆల శశిధర్ రెడ్డికి ఘన నివాళులు

**విశ్వంభర, మహబూబ్‌నగర్:** మహబూబ్‌నగర్ జిల్లా( మూసాపేట ) భూత్పూర్ మండలం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సోదరుడు దివంగత ఆల శశిధర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించిన అడ్డాకుల మండల మాజీ జెడ్పిటీసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి, అడ్డాకుల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల సింగిల్విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అడ్డాకుల మండల అధ్యక్షులు టి. శ్రీనివాస్ రెడ్డి, మండల మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు బి. తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, జడ్పీ మాజీ కోఆప్షన్ పొన్నకల్ మహిముద్, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, రమేష్ గౌడ్, జాజాల రాజేశ్వర్ రెడ్డి, టి. కృష్ణయ్య యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, డేవిడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### నల్లగొండ జిల్లాలో

# ఘోర రోడ్డు ప్రమాదం..

## ఇద్దరు మృతి



**విశ్వంభర, నల్లగొండ :** నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు. మిర్యాలగూడెం మండలం దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన గందం శ్రీనివాస్ (33) నల్గొండ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తుండగా, అదే వైపు నుంచి వస్తున్న కారు మిర్యాలగూడ వైపు అతివేగంగా వెళతూ వెనుక నుంచి బైక్‌ను ఢీ కొట్టింది. అనంతరం కారు రోడ్డు పక్కన ఉన్న ఒక చెట్టును ఢీ కొట్టి ఆగిపోయింది.కారు నుజ్జునుజ్జు కాగా... ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న శ్రీనివాస్ కొద్ది దూరంలో ఎగిరిపడి చనిపోయారు. కారులో ఉన్న మరో మహిళ సైతం కారులో నుంచి ఎగిరి పక్కనే ఉన్న పొలాల్లో పడి స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. కారులోని మరో ఇద్దరికి సీరియస్‌గా ఉండటంతో, చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## సొంతింటి కల నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే : ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



**విశ్వంభర, సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చిన ఘనత కేసీఆర్‌దే అని సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులకు డ్రా పద్ధతిన ఇంటి నెంబర్లను ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి కేటాయించారు.ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ పారదర్శకంగా జరిగింది. నిజమైన అర్హతగల పేదలకే ఇండ్లు కేటాయింపు జరిగింది. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల కోడ్, ఇతర పనుల జాప్యం వల్ల నెంబర్లు కేటాయింపు ఆలస్యమైంది. సూర్యాపేట నియోజకవర్గంలో ఎటువంటి అవకతవకలకు అవకాశమివ్వను. ప్రశాంతతకు ఆటంకం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. డబుల్ బెడ్రూం ఇండ్ల నెంబర్లు తీసుకున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు. త్వరలోనే పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాలు చేసుకుందామని ఎమ్మెల్యే తెలిపారు.

# కాంగ్రెస్ అంటేనే చీటింగ్

## - ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**విశ్వంభర, హైదరాబాద్ :** ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వాల పని అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీనిపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందిస్తూ.. బాగా చెప్పారు కేటీఆర్ గారూ.. కాంగ్రెస్ అంటేనే చీటింగ్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పునాదులే మోసం మీద నిర్మించబడ్డాయని ఆర్ఎస్పీ విమర్శించారు.ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అర్ధ శతాబ్దం పాటు కాంగ్రెస్ పార్టీనే పాలించింది. కానీ పేదలకు చేసిందేమీ లేదు. ప్రతి దినం గడిచేందుకు పేదలు ప్రభుత్వాలపై ఆధారపడుతూనే ఉన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లను కూడా కాంగ్రెస్ మోసం చేసింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలో పాటు మైనార్టీలకు అనేక మోసపూరిత హామీలిచ్చింది. ఈ వర్గాలను ప్రయోజకులుగా తీర్చిదిద్దలేదు. ప్రతి స్కామ్‌లో కాంగ్రెస్ హస్తం ఉంటుంది. అమృత్ గేట్ నుంచి కోల్ గేట్ వరకు అన్ని కుంభకోణాలే. ఈ స్కామ్‌లకు పాల్పడింది అగ్రవర్ణ ధనికులే. కుంభకోణాలు చేసేందుకు నిరుపేదలను ఉపయోగించుకున్నారు. అంబేద్కర్, జగ్జీవన్ రామ్, బీపీ మండల్, పీవీ నరసింహారావు, వీపీ సింగ్, షెల్జా, కాకా కాల్కేకర్‌తో పాటు జస్టిస్ మురళీధర్ రావు లాంటి వారిని మోసం చేసింది కాంగ్రెస్ పార్టీనే.. ఈ జాబితాలో ఇంకా ఎంతో మంది ఉన్నారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. నేటి బీజేపీని సృష్టించడం వెనుకాల కాంగ్రెస్ పార్టీ నేతలే ఉన్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.

### కాలయాపన కోసమే..

# రైతు భరోసాకు మళ్లీ దరఖాస్తులు

## - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**విశ్వంభర, హైదరాబాద్:** రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చాక కోతలు పెట్టేందుకు ప్రయత్నిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. డిసెంబర్ తర్వాత రూ.7500 అని చెప్పి నేటికీ ఇవ్వలేదని.. ఇప్పుడు సంక్రాంతికి ఇస్తామని మరోసారి రైతులను మభ్యపెడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రజాపాలన కింద అన్ని వర్గాల నుంచి దరఖాస్తులు స్వీకరించిందని.. అందులో రైతు భరోసా దరఖాస్తులు కూడా ఉన్నాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు తీసుకున్న రైతుల వివరాలు ఉండగా.. మళ్లీ కొత్తగా దరఖాస్తులు ఎందుకని ప్రశ్నించింది. ఇప్పుడు అభిప్రాయ సేకరణలో రైతుల సూచనలనే పరిగణనలోకి తీసుకున్నామని చెబుతూ.. రైతుల చేతుల వారి నెత్తిపైనే పెట్టే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి సర్కారు రైతు భరోసా ఇచ్చేందుకు అనేక ఆంక్షలు పెడుతుందని.. ఇందులో భాగంగానే కొత్తగా దరఖాస్తుల స్వీకరణకు తెరలేపిందన్నారు. గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ప్రభుత్వం అభయహస్తం కోసం దరఖాస్తులు తీసుకుందని.. ఏ పథకం, వాగ్దానాన్ని అమలు చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రైతును యూనిట్‌గా తీసుకొని.. ప్రతి రైతుకూ రైతుబంధును అందించిందన్నారు. కానీ, కాంగ్రెస్ సర్కారు రైతు కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుంటోందని.. గత ప్రభుత్వం ఒక రైతుకు ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతుబంధు ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోతలు పెడుతూ ఏడు ఎకరాలుగా సీలింగ్ విధించే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.

# పోలవరంతో తెలంగాణకు ముప్పుపై ఐఐటీ హైదరాబాద్‌తో అధ్యయనం..!




**విశ్వంభర, హైదరాబాద్:** ఏపీలో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణపై పడే ప్రభావంపై ప్రభుత్వం అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అధ్యయనం బాధ్యతలను ఐఐటీ హైదరాబాద్‌కు అప్పగించింది. నీటి పారుదలశాఖ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పోలవరం నిర్మాణం నేపథ్యంలో రాష్ట్రంపై ప్రభావం ఎంత మేరకు పడుతుందో తెలుసుకునేందుకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో నివేదిక తయారు చేయించాలని సీఎం ఆదేశించారు. నెల రోజుల్లోగా సమగ్ర నివేదిక తయారు చేయాలని చెప్పారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో కోఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు.పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. 2022లో 27 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిన సమయంలో భద్రాచలం వద్ద ముంపునకు గురైనట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాజెక్టుపై ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిందని వివరించారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని సీఎంకు అధికారులు తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ అభ్యంతరాలను తెలపాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే.. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుతో పాటు కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ఆదేశించారు.

## శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో జీయర్ స్వామి పూజలు




**విశ్వంభర, నాగర్‌కర్నూల్ :** అత్యంత పురాతనమైన శ్రీపురం శ్రీ రంగనాయక స్వామి ఆలయాన్ని త్రిదండి శ్రీ శ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామి శనివారం సందర్శించారు. ధనుర్మాసం సందర్భంగా వికాస తరంగిణి ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాలో చేపట్టిన ఆలయ సందర్శన కార్యక్రమంలో భాగంగా స్వామివారు శ్రీపురం శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో విశేష పూజలను నిర్వహించారు.భక్తులకు తీర్థ గోష్ఠి నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. పురాతన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. హైందవ మతంలో దేవాలయాలకు ప్రత్యేక స్థానం ఉందని, భక్తితో పాటు ఐకమత్యం పెంచడంలో ఆలయాలు కీలక భూమిక పోషించాయన్నారు. శ్రీపురం శ్రీ రంగనాయక స్వామి ఆలయం ఎంతో మహిమ కలిగిన ఆలయం అని.. వైకుంఠ ఏకాదశి నాడు ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం వల్ల సకల పాపాలు తొలగిపోతాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం, గోదాదేవి కల్యాణ ఉత్సవాల కరపత్రాలు స్వామివారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రంగాచార్యులు, ప్రధాన అర్చకులు వినోదాచార్యులు, కమిటీ సభ్యులు నరసింహా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వరదయ్య, గంధం ప్రసాద్, చంద్ర నారాయణ్, గోపినాథ్ రెడ్డి, మాధవ్ రెడ్డి, జగన్ మోహన్ రావు, యోగానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PMC By
TATA
TATA PROJECTS
Marketed By
South Icon Group
Your Trust Our Legacy
RICHMOND
LIVING SPACES
at ISNAPUR, (Patancheruvu)
COMING SOON....
A life worthy to be called
Your Life



Project Highlights
Grand Club House | Half Basketball Court | Tennis Court | Badminton Court
Infinity Swimming Pool | Party Lawn | Kids Play Area | Business Lounge
Spa And Saloon | Super Market | ATM Centre | Gym | Conference Rooms
Banquet Hall | Jogging Track | Cricket Net | Open Amphitheater | Traffic Free Podium
Reading Lounge | Box Cricket | Creche Area For Kids | Squah Court
Skating Rink | Guest Rooms | Pool View Sundeck
For Offers and more details Contact
9652167668

రిపోర్టర్స్ కావలెను V3 NEWS విశ్వంభర తెలుగు దినపత్రిక
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాల వారిగా
V3 న్యూస్ ఛానల్ & విశ్వంభర తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్స్,
కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్స్ కావలెను.
Wanted Reporters & Marketing Executives
Contact: 9441222429 | 8885402108




# భూ భారతితో రైతన్నలకు మేలు జరగాలి

ధరణి పోర్టల్‌తో అక్రమాలకు వీలు ఏర్పడింది
భూభారతిని మంత్రివర్గ ఉపసంఘం వేసి.. ప్రభుత్వం సమగ్రంగా రూపొందించింది
ఈ చట్టానికి ప్రజల నుంచి రైతు సంఘాల నుండి సానుకూల స్పందన

గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూరికార్డులను శాశ్వత పరిస్కారంగా శాస్త్రీయంగా ఉండేందుకు మూడు సంవత్సరాలు కసరత్తుచేసి 'ధరణి పోర్టల్' ను 2018లో తీసుకొచ్చారు.కానీ,ధరణి పోర్టల్ లో భూ రహస్యానికి చోటు కల్పించింది.దీనితో అనేక అక్రమాలకు వీలుఏర్పడింది. ఈ లోపాలను సవరించటానికి జిల్లా కలెక్టర్స్/ఆర్డిఓ లకు ఉండాలని కోరుతూ రైతులు, ప్రజాసంఘాలు, ప్రతిపక్షాలు చెబుతున్నప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఉదా : భూ రికార్డుల ప్రక్షాళన సమయంలో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో చాలకాలంగా రైతులు సాగుచేసుకుంటున్న భూములు సర్వే నెంబర్ 149 నుండి 168 లలోని సుమారు 1,827 ఎకురాలను ధరణి పోర్టల్ లో ఫారెస్ట్ భూమిగా ఎక్కించారు. గ్రామానికి చెందిన 1200 మంది రైతుల పేర్ల స్థానంలో అడవి అని నమోదు చేశారు. దీనితో రైతులకు పట్టా పాస్ బుక్స్ రాక,పంటల బీమా, రైతు బంధు, రైతు భీమా రాలేదు. అమ్ముకోలేక కొనలేక అనేక అవస్థలు పడ్డారు. ఆరు సంవత్సరాలుగా రైతులు తిరగని ఆఫీసులేదు. మంత్రి ఆదేశాలతో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ జివో నెం.94 జారిచేసి ధరణిలో అడవి నమోదు తొలగించి రైతులపేర్లు నమోదుచేసినారు. ధరణిలో ఉన్న లోసుగులను అడ్డం పెట్టుకొని అధికార పార్టీ నాయకులు వారి ఏజెంట్లు వేలాదిఎకరాల ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేసుకున్న సంఘటనలు కోకొల్లలు.

**రెవెన్యూ వ్యవస్థ ధ్వంసం:**
వీఆర్వోలు, వీఆర్ఏలు అవినీతి పాల్పడారంటూ రెవిన్యూ వ్యవస్థలో పనిచేస్తున్న దాదాపు 22 వేలమందిని తొలగించటం.. వారు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వారిని వివిధ శాఖలకు బదిలీ చేయడం జరిగింది. దీనివల్ల రెవిన్యూ వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైంది. భూములపై పర్యవేక్షణ లేకుండా పోయింది.

**రైతంగానికి భూభారతి భరోసా:**
రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు రెవిన్యూ లో సంస్కరణ తీసుకురావాలని నిర్ణయించి ధరణి ని రద్దు చేస్తూ, దాని స్థానంలో నూతన ఆర్ ఓ ఆర్-2024 భూ మాత బిల్లును తెలంగాణ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డిసెంబర్ 18 న ప్రవేశపెట్టారు. అసెంబ్లీలో దీని విధి విధానాలపై చర్చ జరిగింది. ధరణి కన్నా భూ మాత మరింత మెరుగైనదని వివరించిన తర్వాత ఈ బిల్లు ఆమోదం పొందింది. ఇప్పటికే ధరణిలో చట్టంలోఉన్న లొసుగులను సమగ్రంగా రూపొందించడానికి మంత్రివర్గ ఉప సంఘాన్ని వేయడం జరిగింది. ఈ ఉప సంఘం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పర్యటించి వివిధ వర్గాల ప్రజలను రైతులనుండి అభిప్రాయాలు సేకరించి సమగ్రమైన భూ సంస్కరణకు శ్రీకారం చుట్టింది. దానికి భూభారతి అని నామకరణం చేయడం జరిగింది.భూ భారతి పోర్టల్ ను ప్రభుత్వం నూతన సంవత్సరం సంక్రాంతి నుండి అందుబాటులోకి తెచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.భూ భారతి చట్టంపై ఇప్పటికే ప్రజల నుంచి రైతు సంఘాల నుండి సానుకూల స్పందన రావడం.. ప్రభుత్వం భూభారతి ని సమగ్రంగా రూపొందించిందనే చెప్పాలి.

**వీఆర్ఏ వ్యవస్థ పునరుద్ధరణ :**
రెవెన్యూ సంస్కరణలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన నేపథ్యంలో గ్రామస్తాయిలోపనిచేస్తున్న పాత విఆర్వోలు, వీఆర్ఏల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు గతంలో పనిచేసిన 22 వేల ఉద్యోగులను తిరిగి నియమించెందుకు గాను, ఆసక్తి కలిగిన వారు గూగుల్ ఫామ్ లో అర్హతలు ఉన్న వారు దరఖాస్తులను పెట్టుకోవాలని ఏర్పాట్లు చేసినారు. క్షేత్రస్థాయిలో విఆర్ఓలు, వీఆర్ఏలు కీలకంగా పనిచేస్తుంటారు. రెవిన్యూ గ్రామాల పరిధిలో ఎంత విస్తీర్ణంలో ప్రభుత్వ స్థలం ఉంది, పట్టా భూములు ఏ మేరకు ఉన్నాయో, పంటసాగు వివరాలు వీఆర్వోలకు స్పష్టంగా తెలుస్తుంది. అలాగే బీడు భూములు అన్యాక్రాంతానిక గురయ్యే వాటిపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటారు.కాగా వీరి సేవలు ఉపయోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.వీరి ద్వారానే ఇతర ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన విచారణలు ప్రధానంగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ఆసరా పింఛన్, ఇండ్లు, రేషన్ కార్డులు కోసం నిత్యము వందలాది మంది దరఖాస్తు చేసుకుంటున్నప్పటికీ వారి ఆర్ధిక స్థితిగతులను తెలుసుకొని ఉన్నతాధికార్లకు సకాలంలో సమాచారం చేరవేసే యంత్రంగం తాసిల్దార్ కార్యాలయాలలో ఉంటూ, క్షేత్రస్థాయి సమాచారం అందించే విఆర్వోలు, విఆర్ఏలు అవసరమని ప్రభుత్వం భావించింది.

**రాష్ట్రంలో భూమి సాగు వివరాలు:**
తెలంగాణ విస్తీర్ణం1,12,000 చదరపు కిలోమీటర్లు.. అంటే దాదాపు 2 కోట్ల 75 లక్షలు ఎకరాల భూమి.దీనిలో కోటి 60 లక్షల ఎకరాల సేవ్యంలో ఉన్నది.66 లక్షల ఎకరాల అటవీ భూమి, మిగిలినవి గ్రామకంఠాలు, పట్టణాలు, దేవాలయాలు, మాన్యాలు, ఒక్కు ఇనాం శిఖం కింద ఉన్నాయి. ఈ లెక్కలన్నీ కూడా ఉజ్జాయింపు లెక్కలే కానీ, వాస్తవమైన స్పష్టమైన లెక్కలు లేవు. వీటిపై కొంత కష్టమైన పొజిషన్ ప్రకారం సమగ్ర భూ సర్వే చేసి తీరుతాం, లెక్కలు తీస్తామని, అన్యాక్రాంతం, కబ్జాలకు గురైన ప్రభుత్వ భూముల రక్షణ కోసం కట్టుబడి ఉన్నదని,దాని కోసం సీసీఎల్ ఏ ను పటిష్టంగా ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది.

రైతు భరోసా సాయం మీద కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం పాస్ పుస్తకం ఉన్న ప్రతి మనిషికి రైతుబంధు ఇచ్చింది. కొండలు, గుట్టలు, ఫామ్ హౌస్ లకు, కంచెలకు కూడా డబ్బులు ఇచ్చింది. నేటి ప్రజా ప్రభుత్వం కేవలం సేవ్యంచేసిన భూములకు మాత్రమే సాయం అందిస్తామని ప్రకటించింది. ప్రతి గ్రామంలోని విలేజ్ అగ్రికల్చరల్ ఆఫీసర్, శాటిలైట్ సహాయంతో పంట పొలాలను గుర్తించి నిజమైన రైతులకు సాయం అందించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రంలో 10 ఎకరాల లోపు రైతులు 88 శాతం ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. కనీసం వారికందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో లో సంక్రాంతి ఇచ్చి ఏర్పాట్లు చేస్తున్నారు. వాస్తవంగా సాగుదారులకు అందించే విధంగా చూడాలి.ఇలా స్పష్టమైన పటిష్టమైన అవగాహనతో పునః నిర్మాణం అవుతున్న తెలంగాణ గ్రామీణ వ్యవసాయ రంగం, అభివృద్ధి వైపు ప్రయాణాన్ని కొనసాగించాలని కోరుకుందాం..



-ఉజ్జిని రత్నాకర్ రావు
సెల్ -9490952646

## ధరణితో విధ్వంసం

గత ప్రభుత్వాలు భూమిలేని పేదలకు సామాజికంగా, ఆర్థికంగా మెరుగుపరచడం కోసం ఉమ్మడి రాష్ట్రంలో వివిధ మార్గాల ద్వారా భూపంపిణీ చేపట్టాయి. కానీ కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారి రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని 'ధరణి ' ప్రవేశపెట్టి రాష్ట్రంలోని 25-30 లక్షల కుటుంబాలు అశాంతిని, అలజడిని కలిగించారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా విదేశాల్లోని స్టాఫ్ వేర్ సంస్థలకు రాష్ట్ర భూములపై పెత్తనాన్ని అప్పగించారు. ఇందులో ఉన్న లొసుగులను ఆసరా చేసుకుని అధికార పార్టీ నాయకులు, వారి అనుంగులు,పైరవి కారులు,అధికారులు ఇష్టం వచ్చిన రీతుగా భూములు మార్పిడిలు జరిగినవి. ప్రభుత్వ భూములను నిస్సిగ్గుగా అర్ధరాత్రి పూట కూడా రిజిస్ట్రేషన్ చేసుకున్న సంఘటనలు కోకొల్లలు. అంతేకాదు గత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పంపిణీ చేసిన అసైన్డ్ భూముల్లోనూ అత్యధిక భూములను ప్రభుత్వ అవసరాల నిమిత్తం స్వాధీనం చేసుకొని, ఆ తరువాత ప్రైవేట్ కంపెనీలకు అమ్ముకున్నారు. వివాదాస్పద భూములను, డిమాండ్ ఉన్న భూములను ధరణి చట్టాలలోని లొసుగులను ఉపయోగించుకొని గత ప్రభుత్వ నేతలు తమ అనుయాయులకు పంపిణీ చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇక ప్రభుత్వ అండతో అసైన్డ్ భూములు, ఇనాం భూములు, ఫారెస్ట్ భూములు, ఇతరత్రా సమస్యలను భూములను ఆ పార్టీ నాయకులు కొందరు కబ్జాలకు పాల్పడ్డారు.




# భారత అణుకార్యక్రమ రూపశిల్పి డా.ఆర్ చిదరంబరం

ప్రముఖ అణు శాస్త్రవేత్త డాక్టర్ రాజగోపాల చిదంబరం (88) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. ముంబయిలోని జస్‌లోక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. పోఖ్రాన్ న్యూక్లియర్ పరీక్షల్లో ఆయన కీలక పాత్ర పోషించారు.''భార అణు కార్యక్రమ నిర్మాతల్లో రాజగోపాల కీలకమైన వ్యక్తి. దేశ శాస్త్రీయ, వ్యూహాత్మక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేశారు.'దేశ అణుశక్తి విభాగానికి నాయకత్వం వహించి ఆయుధ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకునేందుకు విశ్వంభర ప్రత్యేక కథనం..

భారతదేశంలో అత్యంత విశిష్ట ప్రయోగాత్మక భౌతిక శాస్త్రవేత్తల్లో చిదంబరం కూడా ఒకరు. ఈయన దేశంలోని ప్రాథమిక సైన్స్, న్యూక్లియర్ టెక్నాలజీకి సంబంధించిన అనేక రంగాలకు విశేష కృషి చేశారు. చెన్నైలో జన్మించిన రాజగోపాల చిదంబరం.. మద్రాస్ యూనివర్సిటీ నుంచి ఫిజిక్స్‌తో బీఎస్సీ పూర్తి చేశారు. ఈయన 1962లో బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుండి పిహెచ్‌డి చేశారు. చిదంబరం బహుముఖ పండితుడు.మొదట అతనికి భౌతికశాస్త్రంలో మంచి ఆసక్తి ఉండేది. గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన తరువాత, న్యూక్లియర్ ఫిజిక్స్ పట్ల అతని ఆసక్తి తగ్గిపోయింది. భౌతికశాస్త్రంపై అతనికున్న పరిశోధనా ఆసక్తి ఆ రంగంలో సహకరించడానికి ప్రేరేపించలేదు.దానికి బదులుగా చిదంబరం స్ఫటికాకార శాస్త్రం, ఘనీకృత పదార్థ భౌతిక శాస్త్రంపై ఆసక్తి కనబరిచి శాస్త్రీయ కథనాలను రాశాడు. తరువాత ఆధునిక విజ్ఞాన పదార్థాల అభివృద్ధిలో ప్రతిభావంతమైన పాత్ర పోషించాడు.ఘనీకృత పదార్థ భౌతిక శాస్త్రం, భౌతిక శాస్త్రం మెరుగుదలకు చేసిన సహకారానిక D.Sc., ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్రంలో నిర్వహించిన ప్రయోగాలపై వైద్యులు కొరకు రాసిన చిదంబరం రాసిన పరిశోధన వ్యాసాలు సమర్పించిన తరువాత అతనికి ఎనిమిది భారతీయ విశ్వవిద్యాలయాలు భౌతిక శాస్త్రంలో డాక్టరల్ డిగ్రీలను ప్రదానం చేశాయి.బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బిఎఆర్‌సి) లో చేరారు. ఆ తర్వాత ఈ రిసెర్చ్ సెంటర్‌కి డైరెక్టర్ అయ్యారు. 1993-2000 వరకు చిదంబరం అటామిక్ ఎనర్జీ కమిషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌గా వ్యవహరించారు.

## దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం



**దేశం నిర్వహించిన రెండు అణు పరీక్షలలో ఆయన పాత్ర కీలకం..**
1974లో పోఖ్రాన్‌లో శాంతియుత అణు విస్ఫోటనం ప్రయోగం రూపకల్పన, అమలులో ఈయన కీలక పాత్ర పోషించారు.1974లో పోఖ్రాన్ వద్ద అణు పరికరం పరీక్షించిన తరువాత, చిదంబరం అధిక పీడన భౌతికశాస్త్రంలో 'ఓపెన్ రీసెర్చ్' ప్రారంభించాడు. దీని కోసం డైమండ్ అన్విల్ కణాల ప్రక్షేపకాల ప్రయోగానికి గ్యాస్-గన్ వంటి పూర్తి స్థాయి పరికరాలను దేశీయంగా తయారుచేసాడు. మొదటి సూత్రాల పద్ధతుల ద్వారా పదార్థాల స్థితి, దశ స్థిరత్వాన్ని లెక్కించడానికి సైద్ధాంతిక అధిక - పీడన పరిశోధనకు చిదంబరం పునాది వేశారు. అతని హై ప్రెజర్ గ్రూప్ ప్రచురించిన పేపర్లు కూడా బాగా ఉదహరించబడ్డాయి. 'ఒమేగా ఫేజ్ ఇన్ మెటీరియల్స్' లోని ఒకదాన్ని కండెన్స్‌డ్ మేటర్ ఫిజిక్స్ / మెటీరియల్స్ సైన్స్ ను పరిశోధకుల పాఠ్యపుస్తకంగా భావిస్తారు. అతను మంచి వక్త, విభిన్న విషయాల అవగాహనతో ప్రకాశవంతమైన మనస్సుతో భారతదేశం శాస్త్రీయ దూరదృష్టిని గురించి నిరంతరం అలోచించేవాడు..1967 లో చిదంబరం తన తోటి శాస్త్రవేత్తలతో కలిసి అణ్వాయుధాల లోహ, భౌతిక అంశాలను నిర్మించడం, అణ్వాయుధ రూపకల్పన ప్రయత్నాలలో భాగస్వామ్యం వహించాడు అతని సహచరులులో కలసి ప్లూటోనియం స్థితి యొక్క సమీకరణాన్ని రూపొందించాడు. ఇది ఇప్పటికీ అన్ని అణ్వాయుధ రాష్ట్రాలచే వర్గీకరించబడుతుంది. ఇంప్లోషన్ పద్ధతిని ఎంచుకున్నాడు.భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ దీనిని సాధించడానికి డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ), టెర్మినల్ బాలిస్టిక్స్ రీసెర్చ్ లాబొరేటరీ (టిబిఆర్ఎల్) తో చాలా సన్నిహితంగా పరస్పర సమన్వయంతో వ్యవహరించాడు.చిదంబరం భారత సైన్యానికి దీర్ఘకాలంగా నిర్మించిన భారత ఆర్మీ స్థావరం, రాజస్థాన్‌లోని పోఖ్రాన్ వద్ద ప్రయోగించటానికి ఉపయోగించటానికి ప్రయోజనం చేకూర్చింది. చిదంబరం భారతదేశపు మొదటి అణు పరీక్ష, సంకేతనామం స్మైలింగ్ బుద్ధుడిలో పాల్గొని పర్యవేక్షించిన శాస్త్రవేత్తల బృందంలో ఒక భాగంగా ఉన్న చిదంబరం అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ సత్కరించిన శాస్త్రవేత్తలలో ఒకరు.

చిదంబరం భాభా అణు పరిశోధనా కేంద్రంలో, అతను వివిధ వర్గీకృత ప్రాజెక్టుల సీనియర్ అణు శాస్త్రవేత్తలలో ఒకరిగా ఎదిగాడు. 1990 లో చిదంబరం చివరగా BARC డైరెక్టర్ అయ్యాడు. ఆపరేషన్ స్మైలింగ్ బుద్ధుని రూపకల్పన,దానిని విజయవంతంగా అమలు చేయడంలో అతని ముఖ్య భాగస్వామ్యం,[2] తిరిగి 1998 లో ఆపరేషన్ శక్తి అణుశక్తి విభాగం బృందానికి నాయకత్వం వహించటానికి దోహదపడింది. BARC డైరెక్టర్‌గా అతను సూపర్-కంప్యూటర్ల అభివృద్ధిని ప్రారంభించాడు. ప్రస్తుతం వాటికి మల్టీ-టెరాఫ్లోప్ స్పీడ్ సామర్థ్యం ఉంది.అటామిక్ ఎనర్జీ కమిషన్ అధ్యక్షతన చిదంబరం అణు విద్యుత్ అభివృద్ధిని వేగవంతం చేశాడు.రహస్య పద్ధతిలో అణు పరీక్ష నిర్వహించినందుకు అతను కలత చెందాడు.అణు పరీక్ష ప్రయోగంలో చిదంబరం తన అధికారపత్రం ఇచ్చినప్పుడు,1998 లో ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టల్లోగ్రఫీ వార్షిక సమావేశానికి హాజరు కావడానికి వీసా కోసం యుఎస్‌ను సంప్రదించగా, యుఎస్ సానుకూలంగా స్పందించనందున, క్రిస్టల్లోగ్రఫీ వైస్ ప్రెసిడెంట్,చిదబరం వీసా దరఖాస్తును ఉపసంహరించుకున్నారు.అణు కార్యక్రమాన్ని నిర్మించే కేంద్ర వ్యక్తులలో ఇతను ఒకడు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ) సహకారంతో మే 1998లో పోఖ్రాన్ పరీక్షల్లో ఉపయోగించిన అణు పరికరాలను రూపొందించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ (డిఎఇ) బృందానికి కూడా ఆయన నాయకత్వం వహించారు.పోఖ్రాన్ 2 (ఆపరేషన్ శక్తి) అణు పరీక్షల్లో కీలకంగా పనిచేశారు. ఈ రెండు పరీక్షల్లో పాలుపంచుకొన్న అణు శాస్త్రవేత్తగా రాజగోపాల చిదంబరం అరుదైన ఘనత సాధించారు.

**సైంటిఫిక్ అడ్వైజర్‌గా చిరస్మరణీయమైన సేవలు..**
భారత ప్రభుత్వానికి ప్రధాన శాస్త్రీయ సలహాదారుగా కృష్ణసామి విజయరాఘవన్ను 2018 మార్చిలో నియమించేవరకు చిదంబరం పనిచేశాడు. ఫెడరల్ ప్రభుత్వ మంత్రివర్గానికి శాస్త్రీయ సలహా ఛైర్మన్, ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్‌గా చిదంబరం చేసిన కొన్ని కార్యక్రమాలు, అకాడెమియా-ఇండస్ట్రీ పరస్పర చర్యలను పెంచడానికి ఆటోమోటివ్ సెక్టార్ (CAR) లో ఆర్ అండ్ డి కోసం కోర్ అడ్వైజరీ గ్రూప్‌ను ఏర్పాటు చేయడం, సమర్థవంతమైన అవసర ఆధారిత టెక్నాలజీ డెలివరీ కోసం రుటాగ్స్ (రూరల్ టెక్నాలజీ యాక్షన్ గ్రూప్స్) ను సృష్టించడం పలు కార్యక్రమాలకు అతని సారథ్యం వహించి, గ్రామీణ ప్రాంతాల్లో SETS (సొసైటీ ఫర్ ఎలక్ట్రానిక్ ట్రాన్సాక్షన్స్ అండ్ సెక్యూరిటీ) స్థాపన గణనీయమైన ప్రభావాన్ని చూపుటానికి దోహదపడ్డాడు. గత కొన్ని సంవత్సరాలలో, అతను నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్‌తో కలిసి భారతదేశంలో సుమారు 1,500 విద్యా, పరిశోధనా సంస్థలను అనుసంధానించడానికి హై-స్పీడ్ 'నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్' ఏర్పాటును సంభావితంగా పర్యవేక్షించడంలో సహాయపడ్డాడు. భారతదేశాన్ని వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్గంలో తీసుకెళ్లేందుకు భారత సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎస్ అండ్ టి) ప్రయత్నాలలో 'కోహెరెంట్ సినర్జీ' (అతను సృష్టించిన పదబంధం) అవసరాన్ని నొక్కి వక్కాణించాడు. స్వీయ-నిర్దేశిత ప్రాథమిక పరిశోధనలకు అదనంగా (ప్రత్యామ్నాయం కాదు) 'డైరెక్టెడ్ బేసిక్ రీసెర్చ్' ప్రాముఖ్యతపై కూడా ఆయన దృష్టి కొనసాగింది. డిఎఇ యొక్క ఆయన సారథ్యంలో అణు విద్యుత్ కార్యక్రమం పెద్ద ఊపును ఇచ్చింది. అణు విద్యుత్ ప్లాంట్ల సామర్థ్యం బాగా పెరిగింది. అతను 1994-95 సమయంలో ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఎఇఎ) యొక్క బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఐఎఇఎ 2020 లక్ష్యాలకు సంబంధించిన నివేదికను రూపొందించడానికి ఏర్పాటు చేసిన కమిషన్‌లో ఆయన 2008లో సభ్యునిగా ఉన్నారు. ఆయన 1990-99 వరకు ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టల్లోగ్రఫీ యొక్క గ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు, ఆ తర్వాత ఆయన ఉపాధ్యక్షుడు కూడా అయ్యారు.

**దేశానికి చేసిన సేవలకు పద్మ అవార్డులు..**
బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డైరెక్టర్‌గా వ్యవహరించిన రాజగోపాల చిదంబరం.. అణుశక్తి కమిషన్‌కు ఛైర్మన్‌గానూ సేవలందించారు. అణుశక్తి విభాగం కార్యదర్శిగా, భారత ప్రభుత్వానికి శాస్త్రీయ సలహాదారుగా పనిచేశారు. ఆయన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం 1975లో పద్మశ్రీ, 1999లో పద్మవిభూషణ్ పురస్కారాలతో సత్కరించింది.రాజగోపాల చిదంబరం అటామిక్ ఎనర్జీ కమిషన్ ఛైర్మన్‌గానూ, భారత ప్రభుత్వానికి ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్‌గా పనిచేశారు. 1975లో పద్మశ్రీ, 1999లో పద్మవిభూషణ్ అవార్డులు ఆయనకు దక్కాయి.

**ఆయన సాధించిన అవార్డులు..**
1) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు నుండి విశిష్ట పూర్వ విద్యార్థి అవార్డు (1991)
2) ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ ద్వారా రెండవ జవహర్‌లాల్ నెహ్రూ బర్త్ సెంటెనరీ ఇంటర్నేషనల్ విజిటింగ్ ఫెలోషిప్ అవార్డు (1992)
3) సి.వి ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ యొక్క రామన్ బర్త్ సెంటెనరీ అవార్డు (1995)
4) లోకమాన్య తిలక్ అవార్డు (1998)
5) వీర్ సావర్కర్ అవార్డు (1999)
6) దాదాభారు నౌరోజీ మిలియనం అవార్డు (1999)
7) ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ మేఘనాద్ సాహా మెడల్ (2002)
8) శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి నేషనల్ ఎమినెన్స్ అవార్డు (2003)
9) ఇండియన్ న్యూక్లియర్ సొసైటీ యొక్క హోమీ భాభా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు (2006)
10) ఇండియన్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్ నుండి ఇంజనీరింగ్‌లో లైఫ్‌టైమ్ కంట్రిబ్యూషన్ అవార్డు (2009)
11) ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ నుండి సి.వి రామన్ మెడల్ (2013)
12) కౌన్సిల్ ఆఫ్ పవర్ యుటిలిటీస్ జీవితకాల సాఫల్య పురస్కారం (2014)



-పోతుగంటి వెంకట రమణగుప్త,
బ్యూరోచీఫ్
(వీ3 న్యూస్, విశ్వంభర దిన పత్రిక)
సెల్: 6304475133

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు

- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
- జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రోడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ
- గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి
- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్
- సమీక్షించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**విశ్వంభర, మహబూబాబాద్:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్& బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రొడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని, నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ నాథన్ కెకన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, ఈఈ రోడ్లు భవనాల భీమ్లా నాయక్, రవాణా శాఖ అధికారి జైపాల్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ

**- అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్**



**విశ్వంభర, పటాన్ చేరు:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చేరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. పటాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లు, మున్సిపాలిటీలకు చెందిన 125 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఒక కోటి 25 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పటాన్ చేరు నియోజకవర్గంలో అరులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, పటాన్ చేరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తహసీల్దార్లు రంగారావు, రాధ, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు షెల్టర్లు లేక ప్రయాణికుల ఇబ్బందులు



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ మహానగరంలో బస్సు షెల్టర్లు పూర్తిస్థాయిలో లేక వివిధ రూట్లో తిరిగే బస్సులు ఎక్కువగా లేకపోవడం వీటికి తోడు సమయానికి రాని బస్సులు రావడం లేదు. ఎండైనా వానైనా బస్సు షెల్టర్స్ లేక ఈ విధంగా బస్సుల కోసం వేచి ఉంటున్న నగర ప్రయాణికులు పలు బస్ స్టాప్ ల వద్ద ఇదే తీరుగా కనిపిస్తున్నది.

## రైల్వేలో 32,438 ఉద్యోగాల భర్తీలో విద్యార్హతలో మార్పులు

**విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం:** రైల్వేలో 32,438 గ్రూప్‌డి ఉద్యోగాల భర్తీ చేసేందుకు విద్యార్హతల్లో రైల్వే బోర్డు మార్పులు చేసింది. టెన్త్/ఐటీఐ/నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ ట్రైనింగ్ జారీ చేసిన జాతీయ అప్రెంటిస్ షిప్ సర్టిఫికెట్ ఉన్న ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఈ నోటిఫికేషన్ ద్వారా పాయింట్స్మన్, అసిస్టెంట్, ట్రాక్ మెయింటెయినర్ సహా పలు పోస్టులు భర్తీ చేస్తారు. ఈ నెల 23 నుంచి ఫిబ్రవరి 22 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు.

## గట్టిప్పలపల్లిలో బ్యాంక్ ఏర్పాటు చేయాలి



**విశ్వంభర, తలకొండపల్లి:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ని గట్టు ఇప్పలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గట్టు ఇప్పలపల్లి గ్రామంలో బ్యాంకు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన పార్లమెంట్ సభ్యులు అతి తొందర్లోనే బ్యాంకు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిగొండ మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి సీనియర్ నాయకులు గాదె రేణు రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇందికంటి శివకుమార్, గౌడ్ బొడ్డే కిషన్, మధుసూదన్ రెడ్డి, కోల సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన్ ఉత్సవ్‌కు హాజరైన రామన్నపేట రైతులు



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో ని పలు గ్రామాల నుండి ఉత్సాహవంతులైన 20 మంది రైతులు ఏ.ఈ.ఓ లు కిరణ్, శ్రీను ల ఆధ్వర్యంలో హైదరాబాద్, బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో కేంద్ర సాంస్కృతిక శాఖ సహకారంతో జరిగిన ఉద్యాన్ ఉత్సవ్ కార్యక్రమానికి హాజరయ్యారు. అందులో ఉద్యానవనం, వ్యవసాయం లకు సంబంధించిన పలు స్టాల్స్ ను ప్రదర్శించారు.

## ఫ్లెక్సీల వివాదానికి ముగింపు



**విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం:** ఎమ్మెల్యే జారే ఆదినారాయణను దమ్మపేట మండలం రామచంద్రపురం కాంగ్రెస్ నాయకులు మన్నె కిషోర్ కలిశారు. ప్రస్తుతం వివాదంగా మారిన ఫ్లెక్సీ లో ఎమ్మెల్యే ఫోటో సమస్యకు ముగింపు పలికారు. ఫ్లెక్సీ లో ఎమ్మెల్యే ఫోటో లేకపోవడం వివాదంగా మారింది. దీనిపై కిషోర్ ఫ్రింటింగ్ లో జరిగిన తప్పు వల్ల ఫోటో బయటకు వచ్చిందని ఎమ్మెల్యే కి వివరించారు. దీనిపై ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో రత్నకర్, బాలకృష్ణ, కిరణ్, సూర్య, సుధాకర్, రఘు, పాల్గొన్నారు.

## మండల కాంప్లెక్స్ భవనం ఏర్పాటు చేయండి

**విశ్వంభర, ఆమనగల్లు:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ డాక్టర్ మల్లు రవి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా ఆమనగల్లు చిరు వ్యాపారుల సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆమనగల్లు మండల కేంద్రంలో మండల కాంప్లెక్స్ భవనం నిర్మాణం చేపట్టి చిరు వ్యాపారస్తుల చిరకాల కోరిక తీర్చాలని ఎంపీ మల్లు రవి ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, గాజుల శ్రీను, నరేందర్, రూపం వెంకటరెడ్డి, యాదగిరి, మల్లేష్, రజాక్, తదితరులు పాల్గొన్నారు.



## విద్య వైద్య రంగాలకు ప్రభుత్వ అధిక ప్రాధాన్యత :ఎమ్మెల్యే గండ్ర



**విశ్వంభర, భూపాలపల్లి:** విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వం రెండు కళ్లుగా భావించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యానారాయణ రావు తెలిపారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జంగేడు కేజీబీవీ పాఠశాల, గణపురం మండలంలోని బీసీ, మోడల్, కేజీబీవీ పాఠశాలలు, చిట్యాల మండలంలోని మోడల్ పాఠశాలలలో విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. జంగేడు కేజీబీవీ పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి విద్యార్థులతో అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున హాస్టల్లో ఉన్న విద్యార్థులు స్నానాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని గీజర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని సంక్షేమ, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులు చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయక ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. మీ సమస్యలు అన్ని తీరుస్తాం మీరు బాగా చదవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. అన్ని సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని, ఎవైనా సమస్యలు ఉంటే తనకు తెలియచేయాలన్నారు. విద్యుత్, కిచెన్, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, మైదానం చదును వంటి అన్ని పనులను చేపడతామని స్పష్టం చేశారు. జంగేడు పాఠశాల చుట్టు ప్రక్కల బెల్ట్ షాపులు న్నాయని, వాటి వల్ల విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని తెలుపగా తక్షణమే మార్చుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కట కటాలను పంపిస్తామని ఎంత మాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం 10 వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 55 వేల పోస్టులను భర్తీ చేసామని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు దృష్టి కి తెచ్చిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. నిరంతరం తనిఖీలు చేస్తామని ఏదైనా సమస్య ఉంటే తనకు తెలియచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు కలెక్టర్ విజయలక్ష్మి విద్యాశాఖ అధికారి రాజేందర్ బీసీ సంక్షేమ అధికారి శైలజ కౌన్సిలర్లు, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**విశ్వంభర, రామన్నపేట:** కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శనివారం బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, గీత కార్మికులు జిల్లాలో 20,000 కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి కాళ్లు, చేతులు విరగడం, నడుము పడిపోవడం, చనిపోవడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరంలో 60 మంది చెట్టుపై నుంచి జారి పడ్డారని, వీరిలో 12 మంది చనిపోయారని అన్నారు. అంటే సరాసరి నెలకు ఒకరు చనిపోతున్నారని. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్స్‌గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలని, మెడికల్ బోర్డు విదానం తొలగించాలని, వృత్తిలో ఎక్కడ ప్రమాదం జరిగినా వర్తింపజేయాలని, గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి ఇవ్వాలని, భర్త చనిపోయిన గీత కార్మికులకు వెంటనే గీతా కార్మికులు పెన్షన్ భార్యకి ఇవ్వాలని, చేయూత పథకం ద్వారా కార్మికులందరికి వృత్తిదారులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని అన్నారు. ప్రతి సొసైటీకి చెట్ల పెంచడానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలని, టీడీపీ ప్రభుత్వం హయాంలో కోటి వరాల పథకంలో ఇచ్చిన 26 సొసైటీల భూములకు పెన్సింగ్ చేయించాలని, కల్లుగీత కార్పోరేషన్ నుండి వృత్తిలో చనిపోయిన వారి కుటుంబాలకు ఇస్తున్న తక్షణ సహాయం పెంచాలని, దహన సంస్కారాల కొరకు 50,000లు, గాయాలైన వారికి వైద్య ఖర్చుల కొరకు 25,000లు ఇవ్వాలని, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ప్రతి జిల్లా కేంద్రంలో నీరా ప్రాజెక్టు ఏర్పాటు చేసినట్లయితే గౌడ యువతీ, యువకులకు ఉపాది దొరుకుతుందని, తాటి, ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విదంగా కొత్త చట్టం తీసుకరావాలని, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఎర్ర వెంకటేశం, బాలగోని నరసింహ, గోపగోని మీనయ్య, గుండు లింగయ్య, ఎర్ర సత్తయ్య, వీరమల్ల నరసింహ, గోపగోని శంకరయ్య, కల్లూరి మల్లేశం, ఆకిటి స్వామి, వీరమల్ల ముత్తయ్య, ఆకిటి గణేష్, గోపగోని భాస్కర్, బోయపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు బీం రావు గుండె పోటుతో హఠాన్మరణం

**బౌతిక కాయానికి నివాళులర్పించిన జర్నలిస్టులు**



**విశ్వంభర, హైదరాబాద్:** సీనియర్ జర్నలిస్టు ఎన్ సీ బీం రావు యాదవ్(60) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. హైదరాబాద్ లోని ముషీరాబాద్ కేంద్రంగా ఆయన వివిధ పత్రికల్లో దాదాపు మూడు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా పనిచేశారు. ప్రధానంగా బీంరావు స్థానిక ప్రజా సమస్యలపై వార్తలు, కథనాలు రాసి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడు. మంచి వ్యక్తిత్వం, పట్టుదల, అందరితో కలివిడిగా ఉండే బీంరావు హఠాన్మరణం దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయనకు భార్య, ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. బీంరావు బౌతిక కాయానికి సాయంత్రం మౌలాలిలో అంత్యక్రియలు జరిగాయి.

### పలువురు జర్నలిస్టుల సంతాపం...

బీం రావు మరణవార్త తెలియగానే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్( టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మౌలాలిలోని ఆయన ఇంటికి వెళ్లి బీంరావు బౌతిక కాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీంరావు బౌతిక కాయానికి గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, ముషీరాబాద్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ నాయకులు సీహెచ్ వీరారెడ్డి, కనకరాజు, సాగర్, రాంరెడ్డి, నాగరాజు, తెలంగాణ జన సమితి గ్రేటర్ అధ్యక్షుడు నర్సయ్య తదితరులు నివాళులర్పించారు. భీం రావు యాదవ్ మృతి పట్ల హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తీవ్ర సంతాపాన్ని తెలియజేసారు. భీం రావు మరణ వార్త తనకు తీవ్ర దుఃఖాన్ని కలిగించిందని, గత మూడు దశాబ్దాలుగా ఆయన పాత్రికేయ రంగంలో విశేష సేవలందించారని, ముషీరాబాద్ నియోజకవర్గంలో అనేక సమస్యలు తన వార్తా కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషిచేశారని తెలిపారు. భీం రావు మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటు అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.



## మృతుల కుటుంబాలకు రూ. 10 వేల ఆర్థిక సాయం

**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ 10,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించింది. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఎర్రోళ్ల సత్తయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 5,000 వేలు, అలాగే రేఖ్యతండాకు చెందిన కేతావత్ థావుర్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ ఛైర్మన్, ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఎంపీటీ ప్రియా రమేష్, ఐక్యవేదిక సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, ఉపసర్పంచ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ వార్డు సభ్యులు మూడ అశోక్, లాయక్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి : ఎమ్మెల్యే మురళీ నాయక్



**విశ్వంభర, ఇనుగుర్తి:** టెన్త్ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ విద్యార్థులకు సూచించారు. ఇందుకోసం ఉపాధ్యాయులు కృషి చేయాల్సిందే అన్నారు.10 జీపీఏ సాధించిన వారందరినీ సన్మానిస్తామన్నారు. స్థానిక హై స్కూల్ 10వ, తరగతి బాల బాలికలకు చిన్నాల కట్టయ్య ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ బహూకరించగా ఎమ్మెల్యే శనివారం స్టూడెంట్స్ కు అందజేశారు. ఈ సందర్భంగా కట్టయ్య తో మాట్లాడుతూ మీ మెటీరియల్ బాగుందని, మీ సేవా భావం అభినందనీయమన్నారు. ఇనుగుర్తి హై స్కూల్ రోల్ మోడల్ గా తీర్చిదిద్దడానికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ.1 కోటి విరాళం ప్రకటించి, రూ.6 కోట్లు తన నిధుల వెచ్చించి అత్యున్నత స్థాయిలో తీర్చి దిద్దుతానని ప్రకటించడం హర్షదాయకమని, అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై మురళీధర్, హెచ్ఎంలు రూపా రాణి, వీరయ్య, పీఏసీఎస్,ఏఎంసీ డైరెక్టర్లు కొట్టం మహేందర్, కొట్టం రాము, నాయకులు బైరు అశోక్ గౌడ్, ఒర్రెకవిత, మురళి, రమేష్, నారాయణ, జనార్ధన్, శ్యామ్, సూర్య నాయక్, మీటు నాయక్, మహిళా కొంతం రాములు, ప్రభాకర్, కిషన్ నాయక్, నరేందర్, రాములు, శ్రీరామ్ చందర్, అజయ్, చరణ్, శీను, తిరుపతిరెడ్డి, ఐలయ్య, అంజి, నవీన్ పాల్గొన్నారు.

## మార్చాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**విశ్వంభర, కల్వకుర్తి:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన కదారి వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు, అదే గ్రామానికి చెందిన హుస్సేన్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అట్టి కుటుంబాలకు మార్చాల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాయితి ఆశదీప్ రెడ్డి రూ. 10,000 లు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు 5 వేల రూపాయలను సమకూర్చగా కదారి వెంకటయ్య కుటుంబానికి 10,000, హుస్సేన్ కుటుంబానికి 5,000 అందజేయడం జరిగింది. కదారి వెంకటయ్య కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేస్త్రి తిరుపతయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ ఛైర్మన్ మొహమ్మద్ నిజామొద్దీన్, గ్రామ కార్యనిర్వహక అధ్యక్షుడు ఆధిరాల యాదయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దున్న భాస్కర్, భారతీ సుధాకర్ రెడ్డి, విజయ డెయిరీ వైస్ ఛైర్మన్ రామచంద్రయ్య గౌడ్, మేకల పాండు, డీలర్లు దస్తగిరి, ఆవ గణేష్, మార్గాల రవి, పోలే రవి, ఆవ తిరుపతయ్య, మాజీ వార్డు సభ్యులు బాల కిష్టి గౌడ్, రాంరెడ్డి, తాండ్ర శ్రీను, ఆంజనేయులు, శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ నాయకులు కుర్మయ్య, బీరయ్య, రవి పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

**- పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**



**విశ్వంభర, మహేశ్వరం:** వచ్చే స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు పెద్ద పీట వేస్తామని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఇరువురి నేతలు పార్టీ పదవులు, వచ్చే పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు, గెలిచే అంశాలపై చర్చించారు. మహేశ్వరం నియోజకవర్గంలో బూత్ స్థాయిలో కమిటీలు, ఇన్చార్జులు, గ్రామ పార్టీ పెద్దల సమన్వయం, పార్టీలో చేరికలు, కొత్త పాత వారి మధ్య సమన్వయ కమిటీలను వేసినట్లు పీసీసీ అధ్యక్షుడి దృష్టికి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తీసుకెళ్లారు. పార్టీ సహా అనుబంధ కమిటీలను త్వరగా పూర్తి చేసి నాయకత్వాన్ని పల్లె, డివిజన్, మండల, జిల్లా స్థాయిలో బలోపేతం చేయాలని కే ఎల్ ఆర్ కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మలు చేస్తున్న 6 గ్యారెంటీలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా వారియర్స్ ను వినియోగించుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సహా కే ఎల్ ఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఏఐసీటీయూ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

## ఎన్నుకున్న రాష్ట్ర కార్యవర్గం






**విశ్వంభర, మహబూబాబాద్:** కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో జరిగిన సంఘ ఎన్నికల్లో ఎంసీపీఐ అనుబంధ అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం ఏఐసీటీయూ జిల్లా కార్యదర్శిగా కేసముద్రం మండలం కేంద్రానికి చెందిన మర్రిపెల్లి మొగిలి, కేస ముద్రం మండలం అమ్మినపురం గ్రామానికి చెందిన ఇరుప ప్రియాంకను జిల్లా అధ్యక్షురాలుగా, జిల్లా ఉపాధ్యక్షులుగా జాటోత్ బిచ్చా నాయక్, శివనాగుల శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులుగా అజ్మీర చందు, మాలోతూ ఈరు, వాంకుడు మొగిలి, ఆరుద్రపు యాదమ్మ, ఆరకాల స్వామి, ఇంకా కొంతమందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏఐసీటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎన్ చంద్ర శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన జిల్లా కార్యదర్శి మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పెట్రోల్ బంకుల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా యాజమాన్యాలు శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని ఆరోపించారు. గ్రామపం చాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు గత ఎనిమిది నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజనం కార్మికులకు ఇచ్చే చార్జీలను ప్రస్తుత ధరలకు అనుగునంగా పెంచాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని కోరారు. గ్రానైట్ క్వారీల్లో కార్మికుల సంక్షేమం కోసం అనుసరించాల్సిన నిబంధనలు పాటించడం లేదని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ లకు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ పర్మినెంట్ చేయాలని కోరారు. ఐకేపీ వీఓఏ లకు తక్కువ వేతనాన్ని ఇస్తున్నారని వారికి వేతనాన్ని పెంచాలని కోరారు. మార్కెట్లలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డు లు చాలా సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారని, వారిని వెంటనే పర్మినెంట్ చేసి, కనీస వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నూతన కమిటీ బాధ్యులు ఉన్నారు.



## కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అరవింద్ శర్మ

**విశ్వంభర, ఎల్బీనగర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామ రావు ని మహేశ్వరం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి, ఆర్కే పురం డివిజన్ సీనియర్ నాయకులు పెంబర్తి శ్రీనివాస్, రమేష్ కురుమ లు ఉన్నారు.

## పట్టాలివ్వాలని ఎమ్మెల్యే కు వినతి



**విశ్వంభర, ఇనుగుర్తి:** మండలంలోని చిన్ననాగారం రెవెన్యూ పరిధిలోని మీట్యా, పంతులు, మర్రికుంట తండా ల ఎస్టీ ఎస్సీ బీసీ రైతులకు స.నెం. 130 భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ బాధిత రైతులు ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు బైరు శ్రీనివాస్ గౌడ్, గుగులోతు సుందర్ నాయక్ మాట్లాడుతూ.. గతంలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం సంబంధిత భూములకు పట్టాలు ఇవ్వగా బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి పట్టాలు తొలగించిందన్నారు. దరఖాస్తు ఇచ్చిన వారిలో బైరు బాలయ్య, దేశ నాయక్ ఉన్నారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన



**విశ్వంభర, మహబూబాబాద్:** నేడు కేసముద్రం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన మోడల్ హౌస్ పనులకు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ఎంపీడీఓ క్రాంతి కుమారి, మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న, డీసీసీ ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, వేముల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండీ ఆయాబ్ ఖాన్, నారాయణ రెడ్డి, సిహెచ్ యాదగిరి, కాకి విజయ, మాజీ ఉప సర్పంచ్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వెంకన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గత పదేళ్ల లో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలి

**- బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్**



**విశ్వంభర, ఆమనగల్లు:** గత పది ఏళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆమనగల్లు కు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ఆమనగల్లు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్ స్థానిక బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం 2లక్షల ఇండ్లను మంజూరు చేసిందని ఆ నిధులను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కదారి పట్టించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట ప్రజలను మభ్యపెట్టి పబ్బం గడుపుకున్నారని ఆరోపించారు. నిరుపేదల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలు బీసీ బంధు, దళిత బంధు, గతంలో గులాబీ కార్యకర్తలకే దక్కయని అర్హులైన నిరుపేదలకు ఒక్క పథకం కూడా అంద లేదని ఆయన ఆరోపించారు. ఆమనగల్ పట్టణంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని గత అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చిన ఎందుకు కట్టించలేకపోయారని ప్రశ్నించారు. ఆమనగల్లు పట్టణంలోని చంద బావి నుండి తలకొండపల్లి మండల కేంద్రం వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 37 కోట్లను జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి మంజూరు చేయిస్తే... పనులను ఆమంగల్ నుండి కాకుండా తలకొండపల్లి నుంచి ప్రారంభించడం ఎంతవరకు సమంజసం అని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఆమనగల్లు బీఆర్ఎస్ నాయకులకు కు ఆమనగల్ ప్రజలపై ఉన్న ప్రేమ ఇదేనా అని ప్రశ్నించారు. అదేవిధంగా బీసీ కమిషన్ సభ్యులుగా ఉన్నప్పుడు ఆచారి అటల్ జల్ నల్ పథకం ద్వారా ఆమనగల్లు మున్సిపాలిటీకి ఇంటింటికి తాగునీరు అందించాలనే ఉద్దేశంతో రూ. 32 కోట్లు మంజూరు చేయించిన గతంలో ఎమ్మెల్యేగా ఉన్న జైపాల్ యాదవ్ ఎందుకు పనులు ప్రారంభించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేయించాలని అర్హులకు అన్యాయం చేయకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజలను మభ్య పెట్టాలనే ఉద్దేశంతో మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా చేస్తూ కొత్త డ్రామా కి తెర లేపారు అని ఆరోపించారు. వీరి మాయమాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని ప్రజలందరూ గమనిస్తున్నారని శ్రీకాంత్ అన్నారు. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేయించి అర్హులైన వారికి న్యాయం చేసి అధికారులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని శ్రీకాంత్ సింగ్ కోరారు.

# కోర్టు సముదాయం తొలుత ప్రతిపాదించిన స్థలంలోనే నిర్మించాలి



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలానికి మంజూరైన సీనియర్ సివిల్ అదనపు కోర్టును మొదట ప్రతిపాదించిన కొమ్మాయిగూడం దారిలోనే నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. కొమ్మాయిగూడెం, రామన్నపేట ప్రాంత ప్రజలతో కలసి స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ కు వినతిపత్రం అందించి, అనంతరం మాట్లాడుతూ.. మొదట రెవెన్యూ శాఖ కొమ్మాయిగూడెం రహదారిలో ఐదు ఎకరాల భూమి కేటాయించి, కోర్టుకు ప్రతిపాదించారు. కోర్టుకు అనువైన స్థలం కావడంతో పరిసర భూముల్లో యజమానులు కూడా బాట ఇవ్వడానికి ముందుకు వచ్చారు. కానీ ప్రస్తుతం అంబుజా ఆదాని సిమెంట్ పరిశ్రమ పడుతుందనే సాకుతో శివనేనిగూడెం ప్రాంతానికి మార్చడం, ఈ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేయడం అవుతుందని అన్నారు. మొదట ప్రతిపాదించిన స్థలంలోనే కోర్టును కేటాయించాలని, లేని పక్షంలో రామన్నపేట మండల ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు ఎండి రెహాన్, సీపీఎం మండల కార్యవర్గ సభ్యులు కల్లూరి నగేష్, నాయకులు గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు, సీపీఎం పార్టీ శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, ఎర్ర రవీందర్, పొట్ల చెరువు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిగి నియోజకవర్గం అభివృద్ధికి కృషి

**- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**విశ్వంభర, పరిగి:** పరిగి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..పరిగి నియోజకవర్గం లో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పరిగి ప్రభుత్వ ఆసుపత్రిని 100 బేడ్ల ఆస్పత్రిగా పెంచడానికి పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాని కోరగా పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో 26 కోట్ల రూపాయలతో భవననిర్మాణాము, మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేసి టెండర్లు పిలవడం జరిగిందన్నారు. అత్యాధునిక సాంకేతికతో పరిగి నియోజకవర్గ పేద ప్రజలకు వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎమర్జెన్సీ సేవలు అందించడానికి అన్నివిధాలుగా ఆసుపత్రిని అభివృద్ధి చేస్తానని తెలిపారు. అలాగే పరిగి నుండి షాద్నగర్, పరిగి నుండి నస్కల్ మీదుగా వికారాబాద్ లకు నాలుగు లైన్ల రోడ్లు, గడిసింగాపూర్ నుండి రంగారెడ్డి పల్లి డబల్ రోడ్లుగా మార్చడానికి 340 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. పరిగి నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పరశురాం రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతు, డాక్టర్ ప్రదీప్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, ఉపాధ్యక్షులు ఎజాజ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆనంద్, కాంగ్రెస్ నాయకులు అశోక్, నాగ వర్ధన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్మికుల 48 గంటల దీక్ష

**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు మున్సిపాలిటీ కార్మికుల ఆధ్వర్యంలో 48 గంటల పాటు మున్సిపాలిటీ కార్యాలయం ముందు దీక్షకు పూనుకున్నారు. సీఐటీయూ ఆమనగల్ ఏరియా కన్వీనర్ జి పెంటయ్య దీక్ష ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అది అధికారంలో లేనప్పుడు మున్సిపల్ కార్మికులు ధర్నాలో పాల్గొని మా ప్రభుత్వం వచ్చినంక కనీస వేతనం 26,000 ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యాలు కల్పిస్తామని, పర్మెంటు చేస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం వచ్చి సంవత్సరం దాటిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని, కార్మికుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శించారు. అందుకని ఈనెల 6వ తేదీన కలెక్టర్ ఆఫీస్ పెద్ద ఎత్తున సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ఉంటుంది కాబట్టి మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జిల్లా నాయకులు ఒగ్గు రవి, చిట్టిబాబు, సుధాకర్, చిన్న పట్టాభి, జై నరసింహ అంసమ్మ, కే యాదమ్మ, జయ లక్ష్మమ్మ, కే సుగుణమ్మ, జే బాలమణి, జే యాదమ్మ, విజయ్ పాల్గొన్నారు.

## ధనుర్మాసం సందర్భంగా లక్ష తులసి అర్చన



**విశ్వంభర, భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో రామాలయం అర్చకులు ఆరుట్ల రామాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు ధనుర్మాసం సందర్భంగా స్వామి వారికి లక్ష తులసీ అర్చన, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. 2,116 రూపాయలు చెల్లించి లక్ష తులసి అర్చనలో పాల్గొన్న దంపతులకు స్వామివారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు ఇచ్చి అర్చక స్వాములు ఆశీర్వచనం నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ. మారుతి, సూపరింటెంట్ బుర్రి శ్రీనివాస్, కాళేశ్వరం గ్రామస్తులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది, పాల్గొన్నారు.

## మూసాపేట ఎస్ఐని కలిసిన నాయకులు



**విశ్వంభర, మహబూబ్ నగర్:** మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట మండలం నూతన ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన ఎస్సై వేణు ని శనివారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించారు. ఎస్ఐ వేణు మాట్లాడుతూ మండల ప్రజలకు ఎప్పుడు అందుబాటు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సూది రెడ్డి లక్ష్మి కాంత్ రెడ్డి మూసాపేట మాజీ ఎంపీటీసీ శెట్టి శేఖర్, పోల్కంపల్లి మాజీ సర్పంచి యాదయ్య ఉన్నారు.

## పార్టీ పటిష్టతకు కృషి చేయాలి: ఎమ్మెల్యే సబిత



విశ్వంభర, ఎల్బీనగర్: ఆర్కే పురం డివిజన్ లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలి అని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం సబితా ఇంద్రారెడ్డి ని ఆర్కే పురం డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మురుకుంట్ల విజయ భారతి అరవింద్ శర్మ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా అందరి రైతులకు రైతుబంధు అందజేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తుందన్నారు. ప్రజాపాలన లో ఇచ్చిన దరఖాస్తులను ఏమి చేశారని, రైతులతో మళ్ళీ దరఖాస్తు చేసుకోమని అనడం సరి కాదు అన్నారు. ఎన్నికల ముందు అందరికీ అన్ని ఇస్తానని చెప్పి, అధికారం లోకి వచ్చినాక కొందరికే కొన్ని అన్నట్లు ఈ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటున్నాయని అని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్‌లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కొండగడప శివరాం తండ్రి శ్రీను మరణించగా కొమ్మాయిగూడెం యూత్ ద్వారా మరణ వార్త తెలుసుకున్న మల్లికార్జున స్కూల్స్ అధినేత మారేపల్లి మల్లారెడ్డి రూ. 10,000 లు తక్షణ ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. అలాగే తర్వాత ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని, వారి యొక్క తల్లిదండ్రులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురిజాల మహేష్ రెడ్డి, కల్లూరి శివకుమార్, అంబాల మహేష్, ఆకిటి శేఖర్, కొండగడప రాజు, ఎర్ర కిరణ్, కల్లూరి మహేష్, జల్లెల లింగస్వామి, రేపాక నవీన్ తదితరులు పాల్గొన్నారు.





ఐ. టీ. శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబుని కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, యువజన కాంగ్రెస్ నాయకుడు వక్కలంక స్వరూప్ రాజ్.
(విశ్వంభర, సరూర్ నగర్)



నాంపల్లి టీజీపీఎస్సీ కార్యాలయంలో శనివారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన చైర్మన్ బుర్ర వెంకటేశం, సెక్రెటరీ నవీన్ నికోలస్, మెంబర్స్ అనిత రాజేంద్ర, నర్రి యాదయ్య, రామ్మోహన్ రావు, పల్లవి, రజిని, కుమారి, టీజీవో సిటీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, టీజీపీఎస్సీ ప్రెసిడెంట్ ఎండి షహీదోద్దీన్, సెక్రెటరీ మల్లికార్జున్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, సరిత, సుశీల, ఆంజనేయులు, రోహిత్, చైతన్య.
(విశ్వంభర, హైదరాబాద్)



ముషీరాబాద్ నియోజకవర్గం రాంనగర్ డివిజన్ లో ఉన్న పలు డ్రైనేజ్ సమస్యలు వాటర్ సమస్యల ను వాటర్ వర్క్స్ అధికారి దృష్టికి తీసుకుకొచ్చి తొందరగా పరిశీలించి వాటికి కొత్త లైన్లు వేయాలని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని హైదరాబాద్ రాంనగర్ కార్పొరేటర్ రవి చారి శనివారం వాటర్ వర్క్స్ ఎం.డి అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.
(విశ్వంభర, హైదరాబాద్)

## మహిళా శక్తి పథకం ద్వారా సంచార చేపల విక్రయాలు

**విశ్వంభర, భూపాలపల్లి:** ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సంచార చేపల విక్రయాలు చేపట్టనున్నట్లు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో సంచార వాహనాన్ని మహిళాశక్తి సంఘాలకు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపటిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సంచార చేపల విక్రయానికి 10 లక్షల విలువ గల సంచార చేపల విక్రయ వాహనం మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా చేపల వ్యాపారం, తినడానికి తయారుగా ఉన్నచేపల ఉత్పత్తులు, విలువ పెంచే ఉత్పత్తుల తయారీ, చేపల ఆహార వ్యాపారం చేకుకోవడానికి లబ్దిదారులకు సంచార మత్స్య విక్రయ వాహనాలు లబ్దిదారునికి అందజేయటం జరిగిందని తెలిపారు. అలాగే ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా జయశంకర్ భుపాలపల్లి జిల్లాలోని మల్హార్ మండలంలో తాడిచెర్ల గ్రామానికి చెందిన శ్రీమతి చిగిరి మీనకు మూడు రోజుల పాటు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ శిక్షణ ఇచ్చి 60 శాతం సబ్సిడీతో సంచార మత్స్య విక్రయ వాహనం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి అవినాష్, డీఆర్డీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సాహస్ స్కాలర్షిప్



**విశ్వంభర, హైదరాబాద్:** సీతాఫల్ మండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సాహస్ స్కాలర్షిప్ ప్రోగ్రాం 2024 25 విద్యా సంవత్సరానికి, పదవ తరగతి ఇంటర్మీడియట్ లలో 75 శాతం మార్కులకు పైబడి ఉన్న 15 మంది విద్యార్థులకు అడ్మిషన్ ఫీ, ఎక్జామ్ ఫీ కొరకు 1,24,590 రూపాయలు సాహస్ స్కాలర్షిప్ ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు స్కాలర్షిప్లు రావడానికి కృషిచేసిన సీతాఫల్మండి డిగ్రీ కళాశాల అధ్యాపకులు మరియు హిందీ ప్రొఫెసర్ డాక్టర్ అనుపమ సహకారం అమోఘమని స్కాలర్షిప్పులు పొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామ్ చంద్రం, మరియు అధ్యాపకులు అభినందించారు.

## రాములుకు ఎమ్మెల్యే నివాళి



**విశ్వంభర, నెల్లికుదురు**: నెల్లికుదురు మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన పోతరాజు రాములు మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ విచారం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఆలేరుకు వెళ్లి రాములు భౌతిక కాయంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బాలాజీ నాయక్, డైరెక్టర్, మల్లేశం, నజీమ్, శివ, సుమన్, యుగేందర్, గౌస్, సుధాకర్ ఉన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ ప్రీతి రెడ్డి



**విశ్వంభర, మహబూబాబాద్:** జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్కూల్ ప్రిన్సిపాల్ ప్రీతి రెడ్డి నూతన క్యాలెండర్ ని ఆవిష్కరించారు. అనంతరం అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరూ ఆయురారోగ్యాలతో ఉండి సంతోషంగా జీవించాలని ఆమె కోరారు. అంతేకాకుండా ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు



**విశ్వంభర, వరంగల్:** వరంగల్ నగర్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా ఆదేశానుసారం ఆర్టీఓ జంక్షన్ దగ్గర ఉన్న తెలంగాణా సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీ లో జాతీయ రోడ్ భద్రతా కార్యక్రమం నిర్వహిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ టీ. సత్యనారాయణ ముఖ్య అతిధిగా పాల్గొని ట్రాఫిక్ సంబంధించిన విషయాల గురించి మాట్లాడారు. రోడ్ పై వెళ్ళేటప్పుడు అందరూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని, అందరూ లైసెన్స్ తీసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అతి వేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలు గురికాకుండా మీరు, మీ ఫ్యామిలీ ఇబ్బందులు పడకుండా ఉండాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తో రోడ్ సేఫ్టీ విషయంలో అతివేగాన్ని నివారించి సురక్షితంగా ప్రయనిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ, కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ మమత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రేఖ, కాలేజీ లెక్చరర్స్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి



**విశ్వంభర, భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, అలాగే ట్యాబ్ ఎంట్రీలను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని సజావుగా విక్రయించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించామని, కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం 70,541 మెట్రిక్ టన్నులని, ధాన్యం విలువ 165.65 కోట్ల రూపాయలని రైతుల సంఖ్య 13,963 వేలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, సహకార అధికారి వాలియానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ కు నూతన బస్సులు కేటాయించండి

**ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి**



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** మెదక్ జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని ఈ ప్రాంతంలో ఉన్న ఆర్టీసీ బస్సు డిపోకు నూతన అదనపు బదులను కేటాయించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు విన్నవించారు. శనివారం హైదరాబాదులోని మంత్రుల నివాస ప్రాంగణంలోని పొన్నం ప్రభాకర్ నివాస గృహంలో ఆయనను కలిసిన ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఈ ప్రాంత అభివృద్ధికి రవాణా శాఖ ద్వారా చేపట్టాల్సిన వివరాలను మంత్రికి వివరించారు.

## డి.జె.పి.ఆర్ కాంట్రాక్టును రద్దు చేయాలి

**- ఎర్ర అఖిల్ కుమార్ పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి**

**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో నిర్మాణ పనులు చేపడుతున్న డి.జె.పి.ఆర్ కాంట్రాక్టు సంస్థపై వెంటనే చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనరల్ హాస్పిటల్లో మాతా శిశు విభాగాం దగ్గర డీజేపీఆర్ సంస్థ ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకుండా నిర్మాణం చేపట్టడంతోఅక్కడ ఉండే సహాయకుల మీద రాళ్ళు, దుమ్ము పడటం వల్ల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పై అంతస్తు లో నుండి వ్యర్థాలు కిందకి పడవేయడం వల్ల వెనుక ఉన్న బిల్డింగ్ లోకి వెళ్ళే రోగులు, ప్రజల కళ్ళలో పడి ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్పిటల్ సూపరెండెంట్, వైద్యా శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. రోగం నయం కావాలని వచ్చే ప్రజలకు కొత్తగా ఎం ప్రమాదం జరుగుతుందో అని భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చిన్న చిన్న ఇంటి నిర్మాణ పనులు జరిగే ప్రదేశంలో రక్షణ చర్యలు చేపట్టక పోతే పర్మిషన్ రద్దు చేసే అధికారులు, రోజుకు వందల సంఖ్యలో ప్రజలు వచ్చే ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్మాణ పనులు జరిగే ప్రదేశంలో రక్షణ చర్యలు చేపట్టని డి.జే.పి.ఆర్ సంస్థ పై చర్యలు తీసుకోకపోవడం లో ఆంతర్యం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. తక్షణమే ఆ సంస్థ అనుమతులు రద్దు చేసి, నిర్మాణ జరిగే ప్రదేశంలో రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సోమవారం హాస్పిటల్ దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఘనంగా లూయిస్ బ్రెయిల్ 216వ జయంతి



**విశ్వంభర, సూర్యాపేట:** ఆరు చుక్కలతో అందుల కోసం ప్రత్యేక లిపిని కనిపెట్టి అందుల జీవితాల్లలో వెలుగులు నింపిన మహానుభావుడు లూయిస్ బ్రెయిల్ అని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో లూయిస్ బ్రెయిల్ 216 వ జన్మదిన వేడుకల లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలాన చేసి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చీకట్లో లాంతరు లేకుండా మనం నడవాలంటే భయం భయం గా ఒక్కోక్క అడుగు వేస్తూ నడుస్తాం కానీ అంధులు నిత్యం చీకటి తోనే గడుపుతారని అలాంటి వారి ఆశలను, ఆశయాలను తీర్చుటకు ప్రపంచాన్ని జయించుటకు ఒక్క లిపి ఉండాలని తపించి బ్రెయిల్ లిపిని కనిపెట్టిన మహనీయుడు లూయిస్ బ్రెయిల్ అని తెలిపారు. ఆరు చుక్కలతోనే ప్రపంచం లోని అన్ని భాషలు నేర్చుకునే విధంగా బ్రెయిల్ లిపిని తీర్చిదిద్దటం లూయిస్ బ్రెయిల్ కి మాత్రమే సాధ్యం అయిందని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో అంధుల కోసం బ్రెయిల్ లిపి లో ఈవీయం ద్వారా ఓటు వేసే హక్కు కల్పించి ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశం కల్పించటం జరిగిందని తెలిపారు. దురదృష్టవశాత్తు పుట్టుకతోగానీ, అనుకోని సంఘటనల వల్ల అంధత్వం రావటం చాలా బాధాకరమని అంధత్వం ఉందని మనో ధైర్యాన్ని కోల్పోకుండా సమాజంలో తక్కువ అనే భావన లేకుండా ధైర్యంగా ఉంటూ పది మందికి ఉపాధి కల్పించే స్థాయి కి ఎదగాలని ఆకాక్షించారు. అంధత్వం ఉన్నప్పటికీ పలువురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించటం అలాగే వివిధ రంగాలలో ఉన్నత స్థాయి కి ఎదగటం చాలా అభినందనీయమని తెలిపారు. అంధత్వం లోపం కాదని ఉత్తమ ప్రతిభ చూపెట్టిన పలువురు ఉద్యోగులను జిల్లా అదనపు కలెక్టర్ సన్మానించారు. కుడకుడ యంపీపీఎస్ కి చెందిన ఉపాధ్యాయుడు రవీందర్ మాట్లాడుతూ అంధులు విలువలతో ఒక్కరి మీద ఆధారపడకుండ స్వతంత్రంగా బ్రతకాలని అప్పుడు సమాజం మానవతా దృక్పథం తో సహాయం చేస్తారని తెలిపారు. జిల్లా బ్లైండ్ అసోసియేషన్ అధ్యక్షులు ఐలాపురం యంపీపీఎస్ స్కూల్ టీచర్ సోమయ్య మాట్లాడుతూ పట్టుదల తో ఏదైన సాధించవచ్చని, పెన్ పహాడ్ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య అంధుల గొప్పతనం గురించి పాట పాడి ఉత్సాహపరిచారు. ఇమంపేట మోడల్ స్కూల్ గణితం మాస్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ అంధులు అన్ని అవకాశలు ఉపయోగించుకుంటూనారని ప్రస్తుతం సాఫ్ట్ వేర్ జాబ్ లలో కూడా రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహరావు, జిల్లా ఎస్ సీ సంక్షేమ అధికారి లత, మెప్మా పీడీ రేణుక, జిల్లా శిశు, మహిళా, వికలాంగుల సంక్షేమ శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయ భూమిపై కన్నేసిన కబ్జాదారులు

*** దేవాలయాన్ని కాపాడాలని కలెక్టర్‌ను వేడుకుంటున్న స్థానికులు**



**విశ్వంభర, హనుమకొండ:** కబ్జాదారులకు ప్రైవేటు, స్మశాన భూములు, ప్రభుత్వ భూములంటూ తారతమ్యం లేకుండా ఎప్పుడెప్పుడు మింగేద్దాం అని కంటికి కనబడితే కన్నేసి కబ్జాకు పాల్పడడంలో కబ్జాదారుల నైజం. ఇవి నిత్యం వరంగల్ హనుమకొండ కాజీపేట పట్టణ ప్రజలు చూస్తూనే ఉన్నారు. అదే విధంగా ఇప్పుడు ప్రభుత్వ భూమిలోని అభయాంజనేయ స్వామి దేవాలయానికి ఎసరు పెట్టిన కబ్జాదారులు. హనుమకొండ హంటర్ రోడ్ లోని న్యూ శాయంపేట శివారులో సర్వేనెంబర్ 122 లో స్థానికులు గత 15 సంవత్సరాల క్రితం సుమారు 2.ఎకరాల స్థలంలో పెద్ద పెద్ద గుట్టలను చదును చేసి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించుకొని పూజలు చేసుకుంటూ తెలుగు పండుగలు అన్ని ఇక్కడనే జరుపుకుంటారు. కబ్జాదారులకు ఇవి ఏమి పట్టనట్టు దేవాలయ ప్రహరీ గోడను గుర్తుతెలియని వ్యక్తులు శనివారం ఉదయం జేసీబీ తో కూల్చివేసి కబ్జాకు తెరలేపారు. దీంతో శ్రీ అభయ ఆంజనేయ స్వామి కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానికులు అడ్డుకున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు అక్కడి నుండి పారిపోయారు. ఇట్టి విషయాన్ని శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు హనుమకొండ పోలీస్ శాఖకు వినతి పత్రం అందజేశామని కమిటీ అధ్యక్షులు మార్త రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని కాపాడి ప్రజలకు న్యాయం చేయాలని, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. దేవాలయ ప్రహరీ గోడ కూల్చి వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయ స్వామి కాలనీ అభివృద్ధి సంరక్షణ కమిటీ కోశాధికారి మార్త రాంప్రసాద్, మెంబర్స్ సంజు కిషన్ రావు, లక్ష్మీప్రసాద్, అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



విశ్వంభర, జిల్లేడు చౌదరిగూడ: క్రీడల పోటీలు ప్రజల మధ్య ఐక్యతను పెంచి స్ఫూర్తిని చాటుతాయని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడ మండలం పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. క్రీడలు సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతాయని, నేటితరం యువకులు, బాల బాలికలు చదువుతోపాటు తమకిష్టమైన క్రీడలలో రాణించాలని కోరారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందని, అందుకు గ్రామస్తుల సహకారం కూడా ఉండాలని అన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించవలసిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హాఫీజ్, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ మాజీ సర్పంచ్ బాబూరావు, మాజీ ఎంపీటీసీలు సత్య ప్రమోద్, మానయ్య, రాములు నాయకులు జబ్బార్, శేఖర్, పాండు, నర్సింలు, వెంకట్రాములు, మోతిలాల్, సలీం, జబ్బార్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు గౌస్, శేఖర్, సత్యం, చందు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు విద్యా పరికరాలు పంపిణీ



**విశ్వంభర, భూపాలపల్లి:** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు మరియు అంగన్ ప్రీ స్కూలు పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం శనివారం ఐడీఓసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని పిల్లలకు పరికరాలు మరియు దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో సహాయపడుతున్నాయని కొనియాడారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రతి అంగన్వాడీకి చేరాలనే లక్ష్యంతోపని చేయాలని సూచించారు. జిల్లాలోని రెండు అంగన్వాడీ ప్రాజెక్టు లకు 394 ర్యాక్స్, 334 రౌండ్ టేబుల్స్, 334 రెక్టాంగిల్ టేబుల్స్, 408 మ్యాపులు పంపిణీ చేశామని అన్నారు. ఘనంగా లూసిస్ బ్రెయిలి జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. లూయిస్ బ్రెయిలీ కంటిచూపు లేని వారికోసం ఎంతో శ్రమపడి లూయిస్ బ్రెయిలి కనిపెట్టారని అన్నారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అంగన్వాడీ నుండే నుండి బాల్యం బలోపేతం కావాలని, ఆరోగ్యవంతమైన నవసమాజం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని మీ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పిల్లకు బాలామృతం అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు రంగులు వేయు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి చిన్నయ్య, సీడీపీఓ లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీవీ, టీ షర్ట్స్ అందజేత

*** బహుకరించిన డాక్టర్ దేవులపల్లి కేశవరావు**




**విశ్వంభర, మహబూబాబాద్:** విద్యార్థులకు 16,500 రూపాయల విలువ గల టీషర్ట్స్, మరియు 25,000 వేల రూపాయల విలువ గల కలర్ టీవీని ప్రముఖ వైద్యులు డాక్టర్ దేవులపల్లి కేశవరావు అందించారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని బలపాల గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ దేవులపల్లి కేశవరావు శనివారం స్కూల్ ప్రధానోపాధ్యాయులు తేలుకుంట్ల సునీత తో కలిసి విద్యార్థులకు టీ షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం బలపాల పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలకు పలు రకాల మౌలిక వసతులను కల్పించినట్టు తెలిపారు. అదేవిధంగా శనివారం పాఠశాలకు 43 ఇంచుల ఎల్ఈడి టీవీని అందించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల కోసం తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలనీ రాష్ట్రం లోనే మన ఊరి పాఠశాలకు, గ్రామానికి మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. అంతేకాకుండా ప్రధానోపాధ్యాయురాలు తేలుకుంట్ల సునీత మాట్లాడుతూ విద్యార్థుల్లో సామర్థ్యాలను వెలికి తీసేందుకు తమ వంతు కృషి చేస్తూ, 100 శాతం ఫలితాలు వచ్చేటట్లుగా పాఠశాలను మునుముందు ప్రగతి బాటలో నడిపిస్తామని, తమ ఉపాధ్యాయ బృందం ఎల్లవేళలా విద్యార్థుల అభ్యున్నతికై పాటుపడతామని, గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు తమకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవులపల్లి కేశవరావు కి, పాఠశాలకు మౌలిక వసతుల కోసం పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలకు పలు రకాల మౌలిక వసతులు కల్పించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి. మమత, వి.జ్యోతి, టి.రామారావు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగ్గురు సంతానమున్నా అవకాశమివ్వాలి

*** సీఎం రేవంత్ రెడ్డిని కోరుతూ ఫ్లెక్సీ ఏర్పాటు**



**విశ్వంభర, నెల్లికుదురు:** ముగ్గురు సంతానమున్న తల్లిదండ్రులను స్థానిక ఎలక్షన్లలో పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ సంధ్య తండా కాంగ్రెస్ నాయకులు బానోతు బాలాజీ నాయక్ సీఎం రేవంత్ రెడ్డిని కోరుతూ మండల కేంద్రం నెల్లికుదురు అంబేద్కర్ సెంటర్లో శనివారం ఫ్లెక్సీ కట్టారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజా సేవ చేయడానికి సంతానం అడ్డు కాదన్నారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికలకే ఇద్దరు పిల్లల నిబంధన విధించడం ప్రజా సేవ చేయాలనుకునే వారికి ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముగ్గురు పిల్లలున్నా అవకాశం కల్పించాలని సీఎంను కోరారు.

**జీసీసీ హమాలి వర్కర్స్ యూనియన్ సమ్మెకి**

## మద్దతు తెలిపిన తుడుం దెబ్బ నాయకులు




**విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట లో జీసీసీ హామాలి వర్కర్స్ యూనియన్ చేస్తున్న సమ్మెకు దమ్మపేట తుడుం దెబ్బ నాయకులు మద్దతు తెలిపారు. తంబళ్ల రవి మాట్లాడుతూ జీసీసీ హమాలి వర్కర్స్ అడుగుతున్న డిమాండ్లు చాలా న్యాయమైన వని, ప్రభుత్వం వెంటనే స్పందించి వాటిని అమలు చేయాలని, గతంలో జీసీసీ హమాలిలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం వారికి రావలసిన ఏరియల్ మొత్తం వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, వాళ్ళ డిమాండ్ల మొత్తం పరిష్కారం చేయాలని, పరిష్కారం అయ్యేవరకు తుడుం దెబ్బ వారికి మద్దతుగా ఉంటుందని, భవిష్యత్తులో జరిగే పోరాటాలకు కూడా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు సూర్యనారాయణ, తంబళ్ల రవి, కారం నాగేంద్ర, మధు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తండాల అభివృద్ధి

**-ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**విశ్వంభర, పరిగి:** పరిగి మండల పరిధిలోని ఒక కోటి 89 లక్షల వ్యయంతో సోండేపూర్ తండా నుండి సువాలీ తండా వరకు, రెండు కోట్ల 10 లక్షల వ్యయంతో సుల్తాన్పూర్ నుండి సుల్తాన్పూర్ తండా వరకు, ఒక్కకోటి పదిలక్షల వ్యయంతో దోమ రోడ్డు నుండి రాంరెడ్డిపల్లి వరకు, ఒక కోటి 47 లక్షల వ్యయంతో నజీరాబాద్ నుండి కాలాపూర్ తండా వరకు శనివారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తండాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు. దేశానికి గ్రామాలు పట్టు కొమ్మలని, గ్రామాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి హనుమంతు, డీసీసీ ఉపాధ్యక్షులు లాలుకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్రాంరెడ్డి, తౌరియా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట లో మున్నూరు కాపు మెదక్ జిల్లా నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను శనివారం పెద్ద శంకరంపేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్, పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్, మున్నూరు సంఘం బాధ్యుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు దత్తు స్వప్న శ్రీనివాస్, మాజీ సర్పంచ్లు కుంట్ల రాములు, దమ్మ సాయిలు, మున్నూరు కాపు సంఘం బాధ్యులు బుగుడాల సాయిలు, రాధాకృష్ణ, బుగుడాల కృష్ణ, అధిక సంఖ్యలో మున్నూరు కాపు సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే పోటీలు

**విశ్వంభర, సూర్యాపేట:** విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ప్రతిభ పాటవ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు దేవరశెట్టి జనార్ధన్, శ్రవణ్ కుమార్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాల భవన్ లో తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్షల ను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు సాంఘిక శాస్త్రం పైన మక్కువ పెంచుకోవాలని ప్రతి పోటీ పరీక్షల్లో ఈ సాంఘిక శాస్త్రానికి సంబంధించి అనేక అంశాలు ఉపయోగపడతాయన్నారు. జిల్లాలో వివిధ ఫోరమ్ల సభ్యులు ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని దీనివల్ల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ విద్యాశాఖ పరంగా త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో జిల్లా మొదటి ఐదు స్థానాల్లో నిలిచే విధంగా ప్రత్యేక దృష్టి సారించారని ఆ దిశగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా కృషి చేయాలన్నారు. జిల్లా నుండి 10/10 జీపీ సాధించడంతోపాటు ప్రతి విద్యార్థి 70 శాతం పైగా మార్కులు సాధించేలా ఉపాధ్యాయుల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సాంఘిక శాస్త్రంతో ప్రతి ఒక్కరికి అవినాభావ సంబంధం ఉంటుందని ప్రతి విషయంలో సాంఘిక శాస్త్రం లోని అంశాలు ఉపయోగపడతాయన్నారు. స్కూల్ స్థాయి, మండల స్థాయి నుండి ప్రస్తుతం జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థులు రావడం గొప్ప విషయమని ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వర్లు, ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రామినేని వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కొప్పుల కిరణ్, కోశాధికారి బొజ్జ మేరిల ,జిల్లా ఉపాధ్యక్షుడు వి సైదులు, కార్యవర్గ సభ్యులు సీనయ్య, సంఘమిత్ర ,అమర్ కుమార్, వీరారెడ్డి, జానయ్య, కర్నాటి శ్రీనివాస్, సైదులు, జ్యోతి, బాల భవన్ సూపర్డెంట్ బండి రాధాకృష్ణారెడ్డి, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశ్వంభర V3 NEWS

# ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

- ఇరిగేషన్, జాతీయ రహదారు లకోసం సేకరించిన భూములను ఆన్ లైన్ లో అప్డేట్ చేయాలి
- ప్రజావాణి లో సమర్పించిన భూ సమస్యల అర్జిలను వెంటనే పరిష్కరించాలి
- పంపిణి కానీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను గుర్తించాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**విశ్వంభర, సూర్యాపేట:** ప్రభుత్వ భూములను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని ఆర్డీవో లతో, తహసీల్దార్ లతో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ భవిష్యత్ లో ప్రభుత్వ అవసరాల కొరకు ప్రభుత్వ భూములతో అవసరాలు ఉంటాయి కాబట్టి ప్రభుత్వ భూమి ఒక్క ఇంచు కూడా కబ్జా కాకుండా చూడాలని ఇరిగేషన్, జాతీయ రహదారుల కోసం సేకరించిన భూ సేకరణ వివరాలను ఆన్ లైన్ లో అప్డేట్ చేయాలని ఆదేశించారు.భూ సమస్యల కోసం ప్రజావాణిలో పెట్టిన దరఖాస్తు లను,రెవిన్యూ కార్యాలయాలకి వచ్చే వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రెవిన్యూ రికార్డులు జాగ్రత్తగా నిర్వహించాలని మండలాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

నూతనంగా జిల్లాలో రెవిన్యూ శాఖలో 47మందికి గ్రూప్ 4 ఉద్యోగాలు ఇవ్వటం జరిగిందని వారికి తహసీల్దార్ లు రెవిన్యూ శాఖ పై అలాగే సమస్యలతో వచ్చే ప్రజలతో ఎలా ప్రవర్తించాలి లాంటి ప్రాధమిక అవగాహన కల్పించాలని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లులు పంపిణి కానీ వాటిని పరిశీలించి లబ్ధిదారులను గుర్తించి పంపిణికి సిద్ధం చేయాలని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ లూ పొందిన లబ్ధిదారులు మాత్రమే నివసించాలని వాటిని రెంట్ కి ఇవ్వరాదని అన్నారు. ఇండ్లు లేని వారికే ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులు అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించాలని ఏమైనా అవకతవకలు జరిగితే చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. మీ సేవ కేంద్రాలలో ఎక్కువ ధరలు తీసుకోకుండా తహసీల్దార్ లు పర్యవేక్షణ చేయాలని సూచించారు.గ్రామాలలో నిర్మించే సీ సీ రోడ్ల కొరకు తమ తమ పరిధిలో గల ఇసుకను కేటాయించాలని అధికారులకు సూచించారు. సోమవారం ఓటర్ జాబితా చివరి పబ్లికేషన్ చేయాలని అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో లు సూర్యనారాయణ, వేణు మాధవ్, శ్రీనివాసులు, ఏ డీ ఎస్ యల్ ఆర్ శ్రీనివాసరెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపరింటెండెంట్లు సాయి గౌడ్, పద్మారావు,ఎస్ఐ శ్రీలత,శ్రీనివాస రాజు తహసీల్దార్ లు,డీ టీ లు,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాలు



**విశ్వంభర, షాద్ నగర్:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం షాద్ నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉష ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు భద్రతపై, నిత్యం జరుగుతున్న యాక్సిడెంట్ లపై ఉద్యోగస్తులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్, అప్పడి ఇంజనీరు నాగులు, ఎస్ డి ఐ అర్జున్, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బైండ్ల కుమార్



**విశ్వంభర, పటాన్ చేరు:** నూతన సంవత్సరం పురస్కరించుకుని సెంట్రల్ టెలికాం బోర్డు మెంబర్, బీజేపీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా శ్రీవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరికి సుఖశాంతులు, సకల సంపదలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నానని అన్నారు. ఆయనతోపాటు దుర్గయ్య, జ్ఞానేశ్వర్,ఈశ్వర్,మహేష్ తదితరులు శ్రీవారిని దర్శించుకున్నారు.



## శ్రీను నాయక్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**విశ్వంభర, వెల్దండ:** వెల్దండ మండలం మర్రి గుంత తండ గ్రామ మాజీ సర్పంచ్ ఇస్లావత్ శ్రీను నాయక్ పది రోజుల క్రితం గుండె ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ ఆయన స్వగ్రామం వెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆరోగ్యపరమైన విషయంలో జాగ్రత్తగా ఉండాలని అని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొ మండల రైతు సమన్య మాజీ అధ్యక్షులు భాస్కరరావు, సింగిల్ విండో డైరెక్టర్ మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ బాల లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ శేఖర్ ముదిరాజ్, యూత్ వింగ్ అధ్యక్షులు జంగిల్ యాదగిరి, యువ నాయకులు పోలే అశోక్, కొండల్ యాదవ్, నాగయ్య, కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ



**విశ్వంభర, షాద్ నగర్:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ అంటూ భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణ మార్మోగింది. ఆలయ అర్చకులు రఘుపతిరావు, కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. షాద్ నగర్ పట్టణం డ్రీమ్ ల్యాండ్ కాలనీకి చెందిన నరేంద్ర ఠాకూర్ దేవాలయ ఆవరణలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆంజనేయ స్వామికి, అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాస కాలనీకి చెందిన వడ్ల పరమేశ్వరి శేఖర్ దంపతులు అన్నదానానికి 2500 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, పులిమామిడి శ్రీశైలం గౌడ్, జై కిషన్ జవార్, గూదే వసంతరావు, గూనెల్లి రమేష్, అశోక్ గౌడ్, సికేరా రమేష్, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, రఘునందన్ రెడ్డి, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శ



**విశ్వంభర, మొగుళ్ళపల్లి:** మొగుళ్ళపల్లి మండలం చింతలపల్లి గ్రామంలో తిప్పని అశోక్ గుండెపోటుతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియచేసి, ఆర్థిక సహాయం అందించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. అదే విధంగా ప్రమాదవు శాత్తు గాయపడి చికిత్స అనంతరం కోలుకుంటున్న ఎండీ సన్నీ ని కలిసి పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. అదే విదంగా మొగుళ్ళపల్లి మండలం, చింతలపల్లి గ్రామం వాస్తవ్యులు, సీనియర్ నాయకులు కీ.శే. లడే సమ్మరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మండల పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ పిట్ట సురేష్ నవాబు పేట గ్రామ శాఖ అధ్యక్షులు సదా రాజు, మాజీ డైరెక్టర్ ఎండీ హైమత్ పాషా, వలబోజు నరేష్, పప్పు శీను, ఎండీ రఫీ, ఇసంపెల్లి రాములు, దేవునూరి మనోహర్, సాదా రాజేష్, ఎలుకటి రాజు, చేరిపెల్లి దేవేందర్, చింతనిప్పుల యశ్వంత్, చెక్క శ్రీనివాస్,సాద రాకేష్ మొగుళ్ళపల్లి ఏఎంసీ మాజీ ఛైర్మన్ కొడారి రమేష్, మాజీ సర్పంచ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** మునుగోడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో నారాయణపూర్ కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన చిత్రకారుడు శ్రీనివాస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిత్రపటాన్ని పెన్సిల్ తో వేసి ఎమ్మెల్యేకి బహుకరించారు. ఈ కార్యక్రమంలో నారాయణపూర్ మండల పార్టీ అధ్యక్షుడు కరంటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ ఎంపీపీ వాంకుడోత్ బుజ్జి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, చిలువేరు అంజయ్య, జక్కలి విక్రం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది



**- శాసనసభ్యులు మందుల సామేల్**

**విశ్వంభర, నాగారం:** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శనివారం నాగారం మండల కేంద్రంలో క్రాంతి యువజన సంఘం 25 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడలను ప్రారంభించి మాట్లాడుతూ క్రీడలు దేహ దారుఢ్యనికి దోహదపడతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తుందని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు. యువజన సంఘం ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా క్రీడలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. యువకులు విద్యార్థులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. క్రీడలతో స్నేహభావన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. అనంతరం క్రీడల నిర్వహణకు 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కడియం పరమేశ్వర్, కదారి యాదవ రెడ్డి, కన్నెబోయిన వెంకట భిక్షం, కూరం వెంకన్న, మంగధుడ్ల దశరథ, తదితరులు ఉన్నారు.

## ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు



**విశ్వంభర, అంబర్‌పేట్ :** అంబర్ పేట్ డివిజన్ లో రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లను స్థానిక ప్రజల కోరిక మేరకు ఏర్పాటు చేశారు. గతం లో ఆ మార్గం లో నిత్యం వాహనదారులు ప్రమాదలకు గురవుతున్నారు. ఓ యువకడు అతి వేగం తో అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొని చనిపోయాడు. అలాంటి ప్రమాదలు పునరావృతం కాకుండా ఏర్పాటు చేయిస్తున్నట్లు అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. కార్పొరేటర్ స్థానికులు అడిగిన చోట మున్సిపల్ సిబ్బంది బాపునగర్, చెన్నారెడ్డి నగర్, న్యూ పటేల్ నగర్ లలో నూతన స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రమాదాల నివారణ కొరకు త్వరలోనే మరిన్ని ఏరియాలో కూడా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోవర్కింగ్ స్పెక్టర్ దుర్గ, స్థానికులు దయాకర్ యాదవ్, జాకీ బాబు, మోహన్, శారద, సంతోచారి తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్స్ డే పోస్టర్ ఆవిష్కరణ



**విశ్వంభర, ఇనుగుర్తి:** రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 9న, మానుకోటలో నిర్వహించే ఆలిండియా డిమాండ్స్ డే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఆ పోస్టర్ ను శనివారం ఇనుగుర్తిలో ఏఐయూకేఎస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐయూకేఎస్ జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య, వ్యకస జిల్లా నాయకులు జానకి రాములు, శ్రీశైలం, యాకయ్య వెంకట్, కొమురయ్య పాల్గొన్నారు.

క్యాన్సర్ రోగులకు

## అగస్త్య ట్రెడిషనల్ క్యూర్ ఆశ్రయం ఒక వరం

**- మున్సిపల్ ఛైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**



**విశ్వంభర, ఘట్కేసర్:** ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని అగస్త్య ట్రెడిషనల్ క్యూర్ ఆశ్రమం లో ఏర్పాటు చేసిన దశ అమృత కషాయం పంపిణీ కార్యక్రమంలో శనివారం ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ పాల్గొన్నారు. ఛైర్మన్ మాట్లాడుతూ అగస్త్య ట్రెడిషనల్ క్యూర్ కేంద్రంలో దశామృత కషాయం ఉచిత పంపిణీ చేస్తున్న వైద్యులకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. రోజు రోజు అభివృద్ధి చెందుతున్న ఆయుర్వేదిక కేంద్రం ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఉండడం సంతోషకరమని అన్నారు. ఆయుర్వేద వైద్యంతో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం సిద్ధించడం కోసం ప్రతి ఆదివారం ఉచితంగా పంపిణీ చేసే దశామృత కషాయం తయారు చేసిన సింహాచలం లక్ష్మణస్వామిని అభినందించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని ఆయుర్వేదిక క్లినిక్ ను సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కడపోల్ల మల్లేష్ ఆయుర్వేద విశ్రాంత ఆచార్యులు డాక్టర్ రఘుపతి ట్రెడిషనల్ క్యూర్ వ్యవస్థాపకుడు నల్లబోతు వెంకటేశ్వర్లు బీసీ సెల్ అధ్యక్షుడు గాజుల వీరేందర్ యాదవ్ కాంగ్రెస్ నాయకుడు ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎ.శ్యామలాదేవి జూనియర్ కళాశాల వార్షికోత్సవం



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ బర్కత్పురా లోని ఎ.శ్యామలాదేవి జూనియర్ కళాశాల, తెలంగాణ యువతి మండలి 1995 సంవత్సరం నుండి నడుపబడుతున్నది. ఈ కళాశాల వార్షికోత్సవం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా జస్టిస్ డా. వై. భాస్కర్ రావు (మాజీ కర్ణాటక హైకోర్టు చీఫ్ జస్టిస్) కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంబించారు. ప్రిన్సిపల్ ఐ.వి.ఎస్. వామమాలిని వారిక నివేదికను చదివి వినిపించారు. వార్షికోత్సవం ను పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను జస్టిస్. భాస్కర్ రావు అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గురువులను గౌరవించండి, పూజించండి అని, మనిషి జీవితం లో చదువు ఎంతో ముఖ్యమైనదని, కంప్యూటర్ లేనిదే భవిష్యతూ లేదన్నారు. రాబోయే తరమంత ఆర్టీ ఫిషయల్ ఇంటలిజెన్స్ కాబోతుంది కావున విద్యార్థులు ఆదిశగా మీ అడుగులు వేయాలని భారత బావి తారాలు మీరే అని అన్నారు. కార్యక్రమం లో ప్రెసిడెంట్ పద్మజా మల్లికార్జున్, జూనియర్ కళాశాల కరెస్పాండెంట్, సెక్రటరీ నివేదిత కుమార్, వైస్ ప్రెసిడెంట్ వై. అరుణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను ఆకట్టుకున్నాయి. గణపతి పాట తో ప్రాంభమై జాతీయ గీతంతో ముగిసింది. జాతీయ గీతం, జానాపద పాటల పై విద్యార్థుల నృత్యాలు, రాంప్ వాక్ లు అహుతులను అకట్టుకున్నాయి.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మార్కెట్ కమిటీ ఛైర్మన్



**విశ్వంభర, ఆమనగల్లు:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో ఆమనగల్లు మార్కెట్ ఛైర్మన్ మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన ఆమనగల్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాట గీత నర్సింహా ముదిరాజ్ మొదటిసారిగా సీఎంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా యాట గీత నరసింహ కు సీఎం పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజి జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, డీ.సి.సి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేఆర్ దిలీప్ రాజ్ జన్మదిన వేడుకలు



**విశ్వంభర, వరంగల్:** వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ జన్మదినం సందర్భంగా హసన్ పర్తి మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 1000 మంది విద్యార్థులకు పరీక్ష పాడ్ లను అందజేయడం జరిగినది. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగినది. వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గడ్డం వరుణ్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా యూత్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని వృధా ఖర్చులు చేయకుండా విద్యార్థులకు ఉపయోగపడే పాడ్ లను అందించామని తెలిపారు. ఇతరులు కూడా పెళ్లిరోజులు, ఫ్రెండ్షిప్ డే, జన్మదిన వేడుకల సందర్భంగా నిరుపేద విద్యార్థులకు, యాచకులకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, సీనియర్ నాయకులు రాయికంతి సుధాకర్, యుగంధర్, వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్, హసన్ పర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీర సుధాకర్, ఎర్రగట్టుగుట్ట దేవస్థాన పాలక మండలి సభ్యులు చల్లా సుమంత్, యూత్ నాయకులు నాగరాజు, మురళీ, రాజేష్, వంశీ, హరీష్, చింటూ, ప్రభాస్ పాల్గొన్నారు.

## లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు



**విశ్వంభర, హైదరాబాద్ :** హైదరాబాద్ మలక్ పేట్ లోని వికలాంగుల సంక్షేమ శాఖలో శనివారం లూయిస్ బ్రెయిలీ 216 వ జన్మదిన వేడుకలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథి వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ ముత్తినేని వీరయ్య పాల్గొని మాట్లాడుతూ ఆరు చుక్కల లిపితో ప్రపంచస్థాయి భాషలన్నీ బ్రెయిలీ లిపి ద్వారా చదువుకోవచ్చని ఇలాంటి భాష నీ కని పెట్టిన లుయిస్ బ్రెయిలిని ప్రపంచ వ్యాపితంగా ఉన్న మానవాళి ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఉమెన్ కార్పొరేషన్ ఛైర్మన్ శోభారాణి మాట్లాడుతూ మహిళా వికలాంగులకు అండగా ఉంటామని, మహిళా వికలాంగులకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అనితా రామచంద్రన్, డైరెక్టర్ శైలజ, జనరల్ మేనేజర్ ప్రభంజనరావు, గంగాధర్, శ్రీశైలం పాల్గొన్నారు.

## జూమ్ కాన్ఫరెన్స్ లో డీఎంహెచ్ఓ అప్పయ్య



**విశ్వంభర, హనుమకొండ:** హనుమకొండ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు, వ్యాక్సిన్లు టెస్టులకు కావలసినటువంటి రియేజంటులు, రాపిడ్ డయాగ్నొస్టిక్ కిట్స్ వినియోగంపై హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్ లతో జూము కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నెలవారీగావస్తున్న పేషెంట్స్, ఏఏ మందులు ఎంత మొత్తం అందుతున్నాయి. ఎంత మొత్తం ఖర్చు అవుతున్నాయి, కేటాయించిన త్రైమాసిక బడ్జెట్, ఎలా ఇండెంట్ చేస్తున్నారు, ఎలా అందుతున్నాయి అనే విషయాలను పీ హెచ్ సీ ల వారీగా సమీక్షించారు. వ్యాక్సిన్లు, యాంటీ స్నేక్ వెనమ్, ఎంత మొత్తం అందుబాటులో ఉన్నాయో తెలుసుకుని వాటిని సరైన ఉష్ణోగ్రతలో భద్రపరచాలన్నారు. ఏ ఏదైనా పీ హెచ్ సీ లో ఎక్కువ సంఖ్యలో మందులు అందుబాటులో ఉన్నట్లయితే ఇతర పీ హెచ్ సీ కు వాటిని ట్రాన్స్ఫర్ చేయాలన్నారు. ఫార్మసిస్టులతో పాటుగా స్టాఫ్ నర్స్ మరియు ఆయుష్ ఫార్మసిస్టుల సహకారం తీసుకోవాలన్నారు. స్టాక్ రిజిస్టర్ ను సరిగా మెయింటైన్ చేయాలని అలాగే, అయినవోలు కొత్తకొండ జాతరలకు సంబంధించి అదనంగా మందులు సమకూర్చుకోవాలన్నారు. ఎక్స్పైరీ తేదీని గమనించి మందులను వినియోగించుకోవాలన్నారు. అన్ని పీ హెచ్ సీ లలో మందులు, వ్యాక్సిన్లు సరిపడా అందుబాటులో ఉన్నాయని, 1203 యాంటీ ర్యాబీస్ వినం వయల్స్ , యాంటీ స్నేక్ వినం 172 వైల్స్ అందుబాటులో ఉన్నాయని, ప్రతి పది రోజులకు ఒకసారి ఇండెంట్ చేయాలని ఆదేశించారు. ఎమర్జెన్సీ మందులు అన్ని చోట్ల అందుబాటులో ఉన్నాయని, 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రతి క్వార్టర్ అంటే మూడు మాసాలకు 51 లక్షల బడ్జెట్ కేటాయించగా అవన్నీ సెంట్రల్ డ్రగ్ స్టోర్ ద్వారా పీ హెచ్ సీ లకు అందుతున్నాయని వాటిని సంక్రమంగా వినియోగిస్తున్నారని తెలియజేశారు.

# గత ప్రభుత్వాలు గ్రామాలభివృద్ధిని విస్మరించాయి: ప్రధాని మోడీ



ఢిల్లీ: దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని.. అటువంటి గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వాలు విస్మరించాయని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు.దిల్లీలో నిర్వహించిన 'గ్రామీణ భారత మహోత్సవం 2025' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని.. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు ఎక్కువయ్యాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందని వాపోయారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారినిఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమా నం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు.కానీ తమ ప్రభుత్వంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోనిఅత్యుత్తమ వైద్యులు,ఆసుపత్రులను గ్రామా లకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. పీఎం-కిసాన్ పథకం కింద, కేంద్రం రైతులకు రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతం లో పేదరికందాదాపు 26శాతం నుంచి 5శాతానికి తగ్గిందని వెల్లడించారు.

## ఒకవైపు నిరాహార దీక్ష.. మరోవైపు లగ్జరీ వ్యానిటీ వ్యాన్ చర్చనీయాంశంగా పీకే వ్యవహారం



**పాట్నా:** బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయని ఆరోపిస్తూ.. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తోన్న సంగతి తెలిసిందే. పట్నాలోని గాంధీమైదాన్‌లో మహాత్ముడి విగ్రహం వద్ద ఈ నిరశన చేస్తున్నారు. ఈ సమయంలో అక్కడ ఓ లగ్జరీ వ్యాన్ ఉండటం చర్చనీయాంశమైంది.ఆ వ్యాన్ ప్రశాంత్‌కిశోర్‌కు చెందినదే. అందులో ఏసీ, కిచెన్, బెడ్రూం వంటి సకల సదుపాయాలు ఉన్నాయి. కోట్ల రూపాయల విలువైన ఆ వాహనం .. వేదిక పక్కన ఉండటంతో నెట్టింట్లో పలు వ్యాఖ్యానాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. దీనిపై జన్ సురాజ్ పార్టీ ప్రతినిధి స్పందిస్తూ.. "ఆ వ్యాన్ అక్కడ ఉండటం అసలు సమస్య కానే కాదు. ఇక్కడ పట్టించుకోవాల్సిన అంశం విద్యార్థుల భవిష్యత్తు. పీకే ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకే దానిని మధ్యలోకి లాగుతున్నారు" అని విమర్శించారు. డిసెంబర్ 13న నిర్వహించిన బీపీఎస్సీ కంబైన్డ్ కాంపిటేటివ్ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో నిరుద్యోగులు ఆందోళన కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. పరీక్షను రద్దు చేసే ప్రసక్తే లేదని అధికారులు తేల్చి చెప్పారు. ఈక్రమంలో ఉద్యోగార్థులు తమ ఆందోళనల్ని ఉద్ధృతం చేయగా.. ప్రశాంత్ కిశోర్ వాళ్లకు మద్దతుగా నిలిచారు. విద్యార్థుల సమస్య పరిష్కారం అయ్యేవరకు నా నిరశన కొనసాగుతుందని ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదం.. గంగూలీ కుమార్తెకు తప్పిన ముప్పు



**కోల్‌కతా:** మాజీ క్రికెటర్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ కుమార్తె సనాకు త్రుటిలో ప్రమాదం తప్పింది. ఆమె ప్రయాణిస్తున్న కారును ఓ బస్సు ఢీకొట్టింది. కోల్‌కతాలోని డైమండ్ హార్బర్‌లో శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది .కోల్‌కతానుంచి రాయ్‌చక్‌వెళ్తున్న బస్సు.. బెహాలా చౌరస్తాలో సనా కారును వెనక నుంచి ఢీకొట్టింది. ఆ సమయంలో కారును డ్రైవర్ నడుపుతుండగా.. సనా పక్క సీట్లోకూర్చొని ఉన్నారు. ప్రమాదం తర్వాత బస్సు వేగంగా వెళ్లిపోగా.. కారు డ్రైవర్ దాన్ని వెంబడించారు. కొంతదూరం వెళ్లాక బస్సును అడ్డగించి గంగూలీ కుమార్తె పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనలోసనాగంగూలీ కారుస్వల్పంగా ధ్వంసమైనట్లు పోలీసులు తెలిపారు.ఆమె కు ఎలాంటి గాయాలు కాలేదని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఆమె నుంచి ఎలాంటి అధికారిక ఫిర్యాదు రాలేదని వెల్లడించారు.

## రోడ్డు ప్రమాదం.. ఇద్దరు సైనికుల మృతి..ముగ్గురి పరిస్థితి విషమం

**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పహారా కాసేందుకు



వెళ్తున్న ఓ సైనిక వాహనం బందిపోరాలోని వులార్ వ్యూపాయింట్ వద్ద అదుపు తప్పి..లోయలోకిపడిపోయింది.ఈ ఘటనలో ఇద్దరు సైనికులు మృత్యువాత పడగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాల య్యాయి. క్షతగాత్రులను బందిపోరా జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లగా..అక్కడి వైద్యులసూచన మేరకు శ్రీనగర్‌కు తరలించినట్లు ఆర్మీ అధికారుల ు వెల్లడించారు.ఈముగ్గురి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వారం రోజుల క్రితం పూంఛ్ జిల్లాలోనూ ఇదే తరహాప్రమాదం చోటుచేసుకుంది. జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం గరోవా ప్రాంతంలోని 300 అడుగుల లోతైన లోయలో పడిపోయింది.ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా.. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి.మంచు ఎక్కువగా కురుస్తుండటంతో రోడ్డును అంచనా వేయలేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## కేజ్రీవాల్‌కు పోటీగా మాజీ ఎంపీ.. ఢిల్లీఎన్నికలకు బీజేపీ తొలి జాబితా



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ ప్రకటించనప్పటికీ.. రాజకీయ వేడి మాత్రం రాజుకుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు అభ్యర్థుల పేర్లను ఖరారు చేస్తున్నాయి. తాజాగా భారతీయ జనతా పార్టీ ఢిల్లీ ఎన్నికలకు అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు పోటీగా మాజీ ఎంపీని బరిలోకి దింపింది.తొలి జాబితాలో 29 స్థానాలకు భాజపా అభ్యర్థులను ప్రకటించింది. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మాజీ ఎంపీ పర్వేశ్‌వర్మ పేరును ఖరారు చేసింది. ఇదే స్థానం నుంచి ఆప్ నేత కేజ్రీవాల్ పోటీ చేస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ కూడా ఈ స్థానానికి మాజీ సీఎం షీలాదీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ పేరును ప్రకటించింది. దీంతో ఈసారి ఎన్నికల్లో న్యూదిల్లీ నియోజకవర్గ పోరు ఆసక్తికరంగా మారింది.ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన పర్వేశ్ వర్మ.. 2014 నుంచి 2024 వరకు పశ్చిమ దిల్లీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా కొనసాగారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఈయన రికార్డు స్థాయిలో 5.78 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దిల్లీ చరిత్రలో ఓ లోక్‌సభ అభ్యర్థి సాధించిన అత్యధిక మెజార్టీ ఇదే కావడం విశేషం.ఇక, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీకి పోటీగా కల్కాజీ స్థానం నుంచి మరో మాజీ ఎంపీ రమేశ్ బిధూడీని నిలబెట్టింది. ఇటీవలే ఆమ్‌ఆద్మీ పార్టీ నుంచి భాజపాలో చేరిన మాజీ మంత్రి కైలాశ్ గహ్లోత్‌కు ఈ ఎన్నికల్లో టికెట్ దక్కింది. బిజ్వాసన్ నుంచి ఆయన పోటీ చేయనున్నట్లు భాజపా ప్రకటించింది. దిల్లీ కాంగ్రెస్ మాజీ చీఫ్ అరవింద్ సింగ్లీ లవ్లీ కూడా గతేడాది కమలదళంలో చేరగా.. తాజా జాబితాలో గాంధీనగర్ స్థానం నుంచి నిలబెట్టింది.70 శాసనసభ స్థానాలు ఉన్న దిల్లీ ప్రస్తుత అసెంబ్లీ గడువు ఈ ఏడాది ఫిబ్రవరితో ముగియనుంది. మరికొన్ని రోజుల్లో ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే ఆమ్‌ఆద్మీ పార్టీ మొత్తం అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. కాంగ్రెస్ కూడా కొంతమందిని ప్రకటించింది.

## బంగ్లాదేశ్ జల సరిహద్దులపై బీఎస్ఎఫ్ నిఘా కట్టుదిట్టం




**ఢాకా:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా పదవి నుంచి దిగిపోయిన అనంతరం భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య సంబంధాలు బలహీనం అయిన విషయం తెలిసిందే. అనంతరం అక్కడ హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ప్రభుత్వంతో భారత్‌కు దూరం పెరుగుతోంది. ఈక్రమంలో బంగ్లాదేశ్ జల సరిహద్దులపై సరిహద్దు భద్రతా దళం నిఘా కట్టుదిట్టం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. భారత్‌లోని పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాలతో బంగ్లాదేశ్ 4 వేల కిలోమీటర్ల సరిహద్దు పంచుకుంటుంది. గంగ, బ్రహ్మపుత్ర, సుందర్బన్‌లకు 53 కంటే ఎక్కువ చిన్న నదులు, వాగులు సరిహద్దులుగా ఉన్నాయి. అయితే నీటి పరిస్థితులు ఎప్పటికప్పుడు మారుతుంటాయి కాబట్టి 24 గంటలూ ఆ ప్రాంతాల్లో నిఘా ఉంచామని బీఎస్ఎఫ్ వర్గాలు వెల్లడించాయి. వీటికోసం ఈస్టర్న్ కమాండ్ కొత్తగా 'తేలియాడే సరిహద్దు ఔట్ పోస్టు'లు ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నాయి. ఇవి జల సరిహద్దుల్లో గస్తీ నిర్వహణకు సహకరిస్తాయని అధికారులు పేర్కొన్నారు. 1970కి ముందు పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదులు బెంగాల్ జలాల ద్వారా జమ్మూకశ్మీర్‌లోకి ప్రవేశించేవారని, ప్రస్తుతం అక్కడి ప్రభుత్వం మారినందున మళ్లీ పాకిస్థాన్ ఉగ్రవాదులకు భారత్‌లోకి ప్రవేశించే అవకాశం ఉండొచ్చని ఇంటెలిజెన్స్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. గత పది రోజుల్లో బెంగాల్ సరిహద్దు జలాల ద్వారా దేశంలోకి ముగ్గురు ఉగ్ర అనుమానితులు ప్రవేశించగా.. వారిని అదుపులోకి తీసుకున్నట్లు బీఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. ఉగ్రవాదులు దేశంలోకి చొరబడడానికి నీటి మార్గాలను ఎంచుకుంటుండడంతో జల సరిహద్దులపై నిఘా పెట్టినట్లు అధికారులు వెల్లడించారు.బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా పదవిని కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతుండడం, ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్‌ను అరెస్టు, భారత్‌కు చెందిన హిందువులపై, దేవాలయాలపై దాడులు వంటి పరిస్థితుల నేపథ్యంలో భారత్- బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు బలహీనం అవుతున్నాయి. అయినప్పటికీ తాము సత్సంబంధాలు కొనసాగించాలని భావిస్తున్నట్లు ఇరుదేశాలు పేర్కొంటున్నాయి.

# ఆ విషయాన్ని బహిరంగంగా ప్రకటించండి

### -కాంగ్రెస్‌కు కేజ్రీవాల్ సవాల్



ఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో దిల్లీ రాజకీయాలు వేడెక్కాయి. ఈ తరుణంలో బీజేపీ, కాంగ్రెస్‌పై ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ ఎన్నికల్లో రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని మండిపడ్డారు.పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలేదని ఆరోపిస్తూ ఆ రాష్ట్రానికి చెందిన కొందరు మహిళలు పార్టీ అధినేత కేజ్రీవాల్ నివాసం ముందు నిరసన తెలిపారు. దీనిపై ఆయన స్పందించారు. "కాంగ్రెస్, భాజపా రెండూ కావాలనే కూటమిగా ఏర్పడి మాపై దాడి చేస్తున్నాయి. ఆ మహిళలు వారి పార్టీలకు చెందినవారే. వారు పంజాబ్ నుంచి రాలేదు. ఆ రాష్ట్ర ప్రజల మద్దతు మాకే ఉంది. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌పై పోటీ చేస్తున్నట్టు భాజపా-కాంగ్రెస్ అధికారికంగా ప్రకటించాలి. కాంగ్రెస్‌ను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు" అని దుయ్యబట్టారు.

ఇదిలా ఉంటే, కేంద్ర ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ ప్రకటించనప్పటికీ.. ఇప్పటికే అన్ని పార్టీలు తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. తాజాగా భారతీయ జనతా పార్టీ దిల్లీ ఎన్నికలకు అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు పోటీగా మాజీ ఎంపీ పర్వేశ్‌వర్మ బరిలోకి దింపింది.70 శాసనసభ స్థానాలు ఉన్న దిల్లీ ప్రస్తుత అసెంబ్లీ గడువు ఈ ఏడాది ఫిబ్రవరితో ముగియనుంది. మరికొన్ని రోజుల్లో ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే ఆమ్‌ఆద్మీ పార్టీ మొత్తం అభ్యర్థుల పేర్లను ఖరారు చేసింది. కాంగ్రెస్ కూడా కొంతమంది పేర్లను ప్రకటించింది.

# ఆ నిర్ణయంతో అమెరికన్లు సంతోషంగా లేరు: ట్రంప్



వాషింగ్టన్‌: అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో 30 రోజుల పాటు జాతీయ జెండాను అవనతం చేయాలని ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుబట్టారు. అంతేకాక దీనిపై అమెరికన్లు సంతోషంగా లేరని వ్యాఖ్యానించారు. ఈమేరకు ఆయన ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ చేశారు.'నేను అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే సమయంలో జాతీయజెండా అవనతం చేసి ఉంటుంది. ఇది చాలా గొప్ప విషయంగా వారు భావిస్తున్నారు. ఎందుకంటే వాస్తవంగా వారికి దేశం అంటే ప్రేమ లేదు. అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మరణం కారణంగా.. కాబోయే అధ్యక్షుడి ప్రారంభానికి జెండా అవనతమై ఉండటం బహుశా ఇది మొదటిసారి కావచ్చు. ఎవరూ దీన్ని చూడాలని అనుకోరు. ఈ నిర్ణయంపై ఏ అమెరికన్ సంతోషంగా లేరు' అని ట్రంప్ రాసుకొచ్చారు. మరోవైపు.. తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించే ఆలోచన లేదని వైట్‌హౌస్ ప్రతినిధి కరీన్ జీన్ పియర్ పేర్కొన్నారు. ఇక, ట్రంప్ జనవరి 20న అధికార బాధ్యతలు చేపట్టనున్నారు. జిమ్మీ కార్టర్ అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్‌లో తుదిశ్వాస విడిచినట్లు ఆయన తనయుడు జేమ్స్ ఇ.కార్టర్ 3 తెలిపారు. 1977-1981 మధ్య కాలంలో అగ్రరాజ్యానికి 39వ అధ్యక్షుడిగా కార్టర్ పని చేశారు.

## ప్రధాని కీర్ స్టార్మర్‌పై మస్క్ విమర్శలు.. స్పందించిన బ్రిటన్




**లండన్‌:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ "గ్రూమింగ్ గ్యాంగ్"ల విషయంలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌పై సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై యూకే ఆరోగ్యశాఖ మంత్రి వెస్ స్ట్రీటింగ్ స్పందించారు. మస్క్‌కు అందిన సమాచారం తప్పు అని, ఆయన అంచనాలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి తాము మస్క్‌తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.శుక్రవారం మస్క్ సోషల్ మీడియా వేదికగా బ్రిటన్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2008-2013 సమయంలో పాకిస్థాన్ మూలాలు ఉన్న వ్యక్తి ఓల్డ్ హెూమ్‌లో లైంగిక వేధింపుల గ్యాంగ్‌లను నడిపినా అప్పట్లో క్రౌన్ ప్రాసిక్యూషన్ హెడ్‌గా ఉన్న ప్రస్తుత ప్రధాని కీర్‌స్టార్మర్ పట్టించుకోలేదని ఆరోపించారు. బ్రిటన్‌లో జరిగిన అత్యంత ఘోరమైన నేరాల్లో ఆయనకు కూడా భాగస్వామ్యం ఉందని అన్నారు. ఈవిషయంపై లేబర్ పార్టీ విచారణను తిరస్కరించిన నేపథ్యంలో బ్రిటన్ కింగ్ ఛార్లెస్ పార్లమెంటును రద్దు చేసి.. ఎన్నికల నిర్వహణకు ఆదేశించాలని మస్క్ పిలుపునిచ్చారు.ఎన్నో ఏళ్లుగా గ్రూమింగ్ గ్యాంగ్‌ల వల్ల బ్రిటన్‌లోని చిన్నారులు, యువతులు ఎదుర్కొంటున్న లైంగిక దోపిడీపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని ఓల్డ్ హెూమ్ కౌన్సిల్ చేసిన అభ్యర్థనను ప్రభుత్వం తిరస్కరించి, కౌన్సిల్‌ను దర్యాప్తు చేయమని ఆదేశించింది. కన్జర్వేటివ్‌లు కూడా ఈ అంశంపై విచారణ చేయాలని డిమాండ్ చేస్తుండడంతో ఈ సమస్య మళ్లీ తెరపైకి వచ్చింది.

### అసలు ఏమిటీ గ్యాంగ్‌లు..

బ్రిటన్‌లోని నేషనల్ సొసైటీ ఫర్ ది ప్రివెన్షన్‌ఆఫ్ క్రూయల్టీ టు చిల్డ్రన్‌ప్రకారం..పిల్లలు, కౌమారదశలోని వారితో గుర్తుతెలియని వ్యక్తులు సంబంధాలు పెట్టుకోవడం, వారిని వాడుకోవడం, వేధింపులకు పాల్పడటాన్ని గ్రూమింగ్ అంటారు. ముఖ్యంగా పిల్లలు, యవ్వనంలో ఉన్న వారితో లైంగిక అవసరాలు తీర్చుకోవడానికి, వారిని అక్రమరవాణా చేయడానికి ఈ సంబంధాలు పెట్టుకొంటారు. ఇందుకోసం చాలామంది వ్యక్తులు కలిసి ఓ గ్యాంగ్‌లా పని చేస్తారు. బ్రిటన్‌లో ఇప్పటికీ ఇలాంటి గ్యాంగ్‌లు ఎక్కువగానే ఉన్నాయని పలు దర్యాప్తులు వెల్లడిస్తున్నాయి. వీటిల్లో పేరు మోసిన రాజకీయ నాయకులు కూడా ఉన్నట్లు ఎన్ఎస్‌పీసీసీ పేర్కొంటున్నాయి.

# రష్యా నుంచి 1358 మంది ఉక్రెయిన్ పౌరుల విడుదల



కీవ్: ఉక్రెయిన్- రష్యాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కీలక విషయాలు వెల్లడించారు. తమ దేశానికి చెందిన 1358 మంది సైనికులు, పౌరులు రష్యా నుంచి సురక్షి తంగా తిరిగొచ్చారని తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. '2024లో రష్యన్ చెర నుంచి 1358 మంది సైనికులు, పౌరులను సురక్షితంగా తిరిగి తీసుకొచ్చాము. ఇందుకు మా సైనికుల బృందం తీవ్రం గా శ్రమించింది. 2025లోనూ ఇలాంటి శుభవార్తలు వినాలని ఉంది' అని జెలెన్స్కీ రాసుకొచ్చారు. ఈసంద ర్భంగా రష్యాతో యుద్ధం ముగియాలనే తన ఆకాంక్షను వ్యక్తం చేశారు.2022 ప్రారంభం నుంచి రష్యా- ఉక్రెయిన్ల మధ్య యుద్ధం నడుస్తోంది. ఈ ఘర్షణల నేపథ్యంలో కీవ్‌లో 39 వేల మంది పౌరులు ప్రాణాలు కోల్పోవడమో, గాయపడటమో జరిగిందని ఐరాసలోని ఉక్రెయిన్ మానవతావాద సమన్వయకర్త మథియాస్ ష్మాలే గతంలో పేర్కొన్నారు. అంతేకాక 3,400 కంటే ఎక్కువ పాఠశాలలు, ఆసుపత్రులు దెబ్బతిన్నాయన్నారు.10 మిలియన్ల మంది పౌరు లు తమ ఇళ్లను వీడినట్లు వెల్లడించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో ఉత్తం కొరియా సైనికులు మాస్కో తరఫున పోరాడుతున్నారు. తొలుత వీరికి ప్రత్యేక శిక్షణ ఇప్పించికదనరంగంలోకి దింపినప్పటికీ.. భాషసమస్య కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కీవ్ బల గాల చేతుల్లో హతమవు తున్నారని కథనాలు వెల్లడిస్తు న్నాయి. మరోవైపు రష్యా గత కొన్ని నెలలుగా ఉక్రెయిన్‌లోని మౌలిక సదుపా యాలపై భారీ దాడులు చేస్తోంది. క్రిస్మస్ పర్వదినాన కూడా కీవ్‌లోని పలు విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని రష్యా దళాలు విరుచు కుపడ్డాయి. కొత్త సంవత్సరం వేళ ఉక్రెయిన్‌పై భారీస్థాయిలో బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసింది. కాగా.. రష్యా దాడుల్లో తమ దేశంలోని దాదాపు సగం మౌలిక సదుపాయాలు నాశనమైనట్లు అధికారులు తెలిపారు.

# వైకుంఠ ఏకాదశి వేళ భక్తులకు టీటీడీ చైర్మన్ కీలక సూచనలు

**విశ్వంభర, తిరుపతి:**

వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో సామాన్య భక్తులు ప్రశాంతంగా శ్రీవారిని దర్శించుకునేలా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారని టీటీడీ చైర్మన్ బీఆర్. నాయుడు తెలిపారు. 2025 జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు భక్తులు శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా టీటీడీ అధికారులు, మునిసిపల్ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి శనివారం రామచంద్ర పుష్కరిణి వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. భక్తులు సంయమనం పాటించి శ్రీవారిని దర్శించుకోవాలని సూచించారు. 10 రోజుల పాటు భక్తులు వైకుంఠ ద్వార దర్శనం చేసేందుకు వీలుగా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. జనవరి 10, 11, 12వ తేదీలకు సంబంధించి జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటల నుంచి 1.20 లక్షల టోకెన్లు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఇందుకోసం తిరుపతిలోని 8 కేంద్రాలలో 90 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 94 కౌంటర్లలో టోకెన్లు మంజూరు చేస్తారన్నారు.తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, భైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కోసం తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాట్లు చేస్తున్నారని బీఆర్ నాయుడు తెలిపారు.జనవరి 13 నుంచి 19వ తేదీ వరకు ఏరోజుకారోజు ముందు రోజు టోకెన్లను తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో మాత్రమే టోకెన్లు జారీ చేసేందుకు వీలుగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. తిరుపతిలో భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, బారికేడ్లు, షెడ్లు, భద్రత, తాగునీరు, మరుగుదొడ్లు తదితర పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

**నేడు తిరుమల భక్తులకు స్థానిక కోటా టికెట్లు విడుదల**

ప్రతి నెల మొదటి మంగళవారం స్థానికులకు కల్పించే దర్శనంలో భాగంగా జనవరి 5వ తేదీ ఆదివారం నాడు స్థానిక దర్శన కోటా టికెట్లను టీటీడీ జారీ చేయనుంది. తిరుపతి మహతి ఆడిటోరియంలోని కౌంటర్లలో, తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాలులో శ్రీవారి దర్శన టోకెన్లు జారీ చేయబడును.స్థానిక కోటా కింద తిరుపతిలో 2500, తిరుమలలో 500 టికెట్లను ఇస్తున్నారు. తిరుమల, తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంటకు చెందిన ప్రజలు స్థానిక కోటా కింద శ్రీవారి దర్శన టికెట్లు పొందవచ్చు. ఇందుకోసం భక్తులు తమ ఒరిజినల్ కార్డును చూపించాల్సి ఉంటుంది. స్థానిక కోటా కింద ఒకసారి భక్తులు టికెట్లు పొందితే మళ్లీ 90 రోజుల వరకు ఈ కోటాను వినియోగించుకోలేరు.





## ఓషన్ ఎకానమీ.. పెద్ద ఆర్థిక అవకాశం

**సీఎం చంద్రబాబు**

**విశ్వంభర, విశాఖపట్నం:** ఓషన్ ఎకానమీ ఓ పెద్ద ఆర్థిక అవకాశమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖ సాగరతీరంలో నిర్వహించిన నేవీ డే ఉత్సవాల్లో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తూర్పు నావికాదళం విశాఖలో ఉండటం అదృష్టంగా భావించాలన్నారు. విశాఖ ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక రాజధాని అన్న సీఎం.. నాలెడ్జ్ హబ్, టూరిజం హబ్‌గా వర్థిల్లనుందని చెప్పారు. ప్రధాని మోదీ త్వరలోనే రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేస్తారని, త్వరలోనే మెట్రో రైలు కూడా రాబోతోందని తెలిపారు. అద్భుత విన్యాసాలు చేసిన నావికాదళ సిబ్బందికి అభినందనలు తెలిపారు. హుద్ హుద్ తుపాను సమయంలో నేవీ సాయం మరువలేనిదని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

## ఏపీలో సీనియర్ ఐపీఎస్, ఐఏఎస్ అధికారులకు పదోన్నతులు



**విశ్వంభర, అమరావతి:** 1994 బ్యాచ్‌కు చెందిన ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులకు డైరెక్టర్ జనరల్ హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. హోంశాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న కుమార్ విశ్వజిత్, సీఐడీ చీఫ్ ఎ.రవిశంకర్ అయ్యన్నార్‌కు డైరెక్టర్ జనరల్‌గా పదోన్నతి కల్పిస్తూ సీఎస్ కె.విజయానంద్ ఉత్తర్వులిచ్చారు. ఇద్దరు అధికారులు ప్రస్తుతం ఉన్న పోస్టుల్లోనే కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.1995 బ్యాచ్‌కు చెందిన ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులకు కూడా పదోన్నతులు కల్పిస్తూ సీఎస్ ఉత్తర్వులు ఇచ్చారు. చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్‌గా ఉన్న జి.జయలక్ష్మి, కార్మికశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఎ.వాణి ప్రసాద్‌లకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పదోన్నతి కల్పిస్తూ ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం వారిద్దరూ అవే పోస్టుల్లో కొనసాగుతారని పేర్కొంటూ ఆదేశాలిచ్చారు.

## శ్రీశైలం వెళ్లే భక్తులకు అలర్ట్..

**స్పర్శ దర్శనంలో మార్పులు చేసిన దేవస్థానం..**




**విశ్వంభర, శ్రీశైలం:** శ్రీశైల మహాక్షేత్రాన్ని దర్శించుకునే భక్తులకు దేవస్థానం కీలక నిర్ణయం తీసుకున్నది. రద్దీ రోజుల్లో స్పర్శ దర్శనంలో మార్పులు చేస్తున్నట్లు ప్రకటించింది. శ్రీశైలమహాక్షేత్రాన్ని దర్శించే భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతుండటంతోనూ, సర్వ దర్శనం క్యూలైన్‌లోని సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రద్దీ రోజుల్లో స్వామి వారి స్పర్శ దర్శన ఏర్పాటు విషయంలో మార్పులు చేసినట్లు తెలిపింది.ఇక మీదట రద్దీ ఎక్కువగా ఉండే ప్రతి శని, ఆది, సోమవారాలు, ప్రభుత్వ సెలవురోజులలో కేవలం రెండు సార్లు మాత్రమే స్పర్శ దర్శనానికి అవకాశం కల్పించినట్లు వెల్లడించింది. రద్దీ రోజుల్లో ఉదయం 7.30 గంటలకు, రాత్రి తొమ్మిది గంటలకు మాత్రమే స్పర్శ దర్శనం కల్పిస్తున్నట్లు దేవస్థానం ఈఓ ఎం శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇతర సమయమంతా కూడా స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పిస్తామని తెలిపారు. గతంలో అమలులో ఉన్న మధ్యాహ్న కాలపు స్పర్శ దర్శనం రద్దీ రోజుల్లో పూర్తిగా నిలిపేస్తున్నట్లు ప్రకటించారు. భక్తులు ఈ స్పర్శదర్శనం టికెట్లను ఆన్‌లైన్ ద్వారా పొందాల్సి ఉంటుందన్నారు. ఒక్కొక్క విడతలో కేవలం 500 టికెట్లు మాత్రమే జారీ చేస్తామని వెల్లడించారు.భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రతి శని, ఆది, సోమవారాలు, ప్రభుత్వ సెలవురోజులలో ఆర్జిత కుంకుమార్చనలు నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారి ఆలయంలోని ఆశీర్వచన మండపంలో రూ.1,000 సేవా రుసుముతో ఆర్జిత కుంకుమార్చనలు నిర్వహిస్తామన్నారు. కనుక భక్తులు ఈ మార్పులు గమనించాలని కోరారు.

## మహాకుంభ మేళలో శ్రీవారి నమూనా ఆలయం: టీటీడీ చైర్మన్

విశ్వంభర, తిరుపతి : ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్ (అలహాబాద్ )లో జరుగనున్న మహాకుంభ మేళలో శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్‌బీ.ఆర్.నాయుడు వెల్లడించారు.జనవరి 13, 2025 నుంచి ఫిబ్రవరి 26, 2025 వరకు మహాకుంభ మేళ జరుగనున్న నేపథ్యంలో సెక్టార్ 6 లో వాసుకి ఆలయం ప్రక్కన ఏర్పాటు చేస్తున్న శ్రీవారి నమూనా ఆలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఏర్పాట్లు చేసేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. రామచంద్ర పుష్కరిణి వద్ద మీడియాతో శనివారం ఆయన మాట్లాడారు.ప్రయాగ్ రాజ్‌లో ఉత్తరాధి భక్తులు శ్రీవారిని దర్శించుకునేలా శ్రీవారి నమూనా ఆలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. తిరుమల తరహాలో శ్రీవారి కల్యాణోత్సవాలు, చక్రస్నానం తదితర కైంకర్యాలు చేపడుతారని వివరించారు. భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్, పుష్ప అలంకరణలు చేపట్టాలని సూచించామన్నారు.మహాకుంభ మేళకు సంబంధించి ప్రధాన రోజులలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండడంతో ముందస్తుగా కార్యాచరణ సిద్ధం చేశారన్నారు. ఎస్వీబీసీ ద్వారా ఎప్పటికప్పుడు ప్రత్యక్ష ప్రసారాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జేఈవో ఎం. గౌతమి, సివిఎస్వో శ్రీధర్, మునిసిపల్ కమిషనర్ ఎన్. మౌర్య, టిటిడి సీఈ సత్యనారాయణ ,అధికారులు పాల్గొన్నారు.

## విజయానికి షార్ట్ కట్స్ ఉండవు.. కష్టపడితేనే ఫలితాలు: సుచిత్ర ఎల్ల

**విశ్వంభర, హైదరాబాద్:** విజయానికి షార్ట్ కట్స్ ఉండవని.. కష్టపడితేనే ఫలితాలు ఉంటాయని భారత్ బయోటెక్ కో-ఫౌండర్ సుచిత్ర ఎల్ల అన్నారు. వసుధైక కుటుంబంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, అందుకే విజయాలు సాధించగలుగుతున్నామని పేర్కొన్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా వైభవంగా జరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని సంఘటిత పరిచి... తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, సంప్రదాయ విలువలు, తెలుగు జాతి వారసత్వ సంపదను పరిపుష్టం చేస్తూ నేటితరం, భావితరాలకు అందించే లక్ష్యంతో సమావేశాలు, చర్చలు, సమాలోచనలు, కళా ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సుచిత్ర ఎల్ల మాట్లాడారు. ''నిన్నటి మహాసభలో సీఎం చంద్రబాబు మా గురించి ప్రస్తావించారు. ఆయన పిలుపుతోనే 1997లో యూఎస్ నుంచి హైదరాబాద్‌కు వచ్చాం. సాంకేతికత అప్పుడప్పుడే పరిచయం అవుతున్న కొత్తలో బయోటెక్ రంగంలోకి ప్రవేశించాం. భారత్‌లో 1990లో జనాభాకు తగ్గ వ్యాక్సిన్‌లు అందుబాటులో లేవు. అలాంటి సమయంలో సీఎం చంద్రబాబు ప్రోత్సాహంతో జీనోమ్ వ్యాలీలో వేసిన బీజంతో.. ప్రపంచానికి వ్యాక్సిన్‌లు అందిస్తున్నాం. వ్యాక్సిన్ మనం దిగుమతి చేసుకునే అవసరం లేకుండా.. ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. హైదరాబాద్ నుంచి ఎక్కువ శాతం వ్యాక్సిన్‌లు పంపుతున్నాం. అంతర్జాతీయ పేరెన్నికగల పరిశ్రమలు హైదరాబాద్‌లోనే ఉన్నాయి. ప్రపంచానికి వ్యాక్సిన్ పంపే స్థాయిలో మనం ఉండాలని ప్రధాని మోదీ చెప్పారు. గత ఐదేళ్లలో ఆ లక్ష్యాన్ని చేరుకున్నాం. కరోనా సమయంలో 90 దేశాలకు కొవిడ్ వ్యాక్సిన్ ఇవ్వగలిగాం. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు రాణిస్తున్నారు. దేశంలో మిగిలిన రంగాలతో పాటు బయోటెక్నాలజీలోనూ అగ్రగామిగా ఉన్నాం. యువత, భవిష్యత్ తరాల వారు ఏఐను అందిపుచ్చుకోవాలి. తెలుగు మహాసభలు నిర్వహించడం, పాల్గొనడం పండగలానే అనిపిస్తోంది'' అని సుచిత్ర ఎల్ల అన్నారు.



## ఇదేనా నీ సంతకం విలువ?..

**ఏపీ సీఎం చంద్రబాబుపై శ్యామల సెటైర్లు**




**విశ్వంభర, తాడేపల్లి:** సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు ప్రజలను నిలువునా మోసం చేశారని వైసీపీ అధికార ప్రతినిధి ఆరె శ్యామల విమర్శించారు. మహిళలకు ఎన్నో పథకాలను అమలు చేస్తామని చెప్పి మోసం చేశారని శ్యామల అన్నారు. శనివారం నాడు ఆరె శ్యామల మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆరె శ్యామల ప్రశ్నించారు. దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. నమ్మించి, మాటిచ్చి ప్రజలను చంద్రబాబు మోసం చేశారని విమర్శించారు. ఏరు దాటాక తెప్ప తగలేయడం బాబుకు అలవాటే అని ఎద్దేవా చేశారు. చేతగానప్పుడు.. చేయలేనప్పుడు.. శుష్క వాగ్దానాలు చేయకూడదని హితవు పలికారు. సూపర్ సిక్స్ పేరుతో బాండ్ పేపర్లు ఇచ్చి మరీ ప్రజలను చంద్రబాబు మోసం చేశారని ఆరె శ్యామల మండిపడ్డారు. ఇదేనా నీ సంతకం విలువ అని ప్రశ్నించారు. మహిళలను మోసం చేసినందుకు చంద్రబాబుపై 420 కేసు పెట్టవచ్చని తెలిపారు. హామీలు మాత్రం జనాల్లో ఇచ్చి.. పథకాలను ఇవ్వలేకపోతున్నామని నాలుగు గోడల మధ్య ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. తల్లికి వందనం పేరు చెప్పి జగన్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అమ్మ ఒడి పథకాన్ని కూడా ఆపేశారని విమర్శించారు. తల్లికి వందనం ఇవ్వట్లేదని టీడీపీ నేతలు జనాల్లోకి వచ్చి చెప్పాలన్నారు. 2025 జనవరి 1వ తేదీన జాబ్ క్యాలెండర్ ఇస్తామని నారా లోకేశ్ ప్రకటించిన విషయాన్ని ఆరె శ్యామల గుర్తు చేశారు. ఎన్ని ఉద్యోగాలు ఇస్తారో కాదు కదా.. కనీసం జాబ్ క్యాలెండర్ ఎప్పుడు ప్రకటిస్తారనే విషయాన్ని కూడా చెప్పడం లేదని విమర్శించారు. హామీలు అమలు చేయలేకపోవడంపై కూటమి నేతలు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే బాగుండేదని ప్రతి ఒక్కరూ అనుకుంటున్నారని తెలిపారు. కూటమి నాయకులు ఇచ్చిన హామీల అమలుపై వైసీపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు సంపద సృష్టి అని చంద్రబాబు అంటే ప్రజలకేమో అని అనుకున్నామని.. కానీ ఆయన సొంతంగా సంపద సృష్టించుకోవడం అని ఇప్పుడే తెలిసిందని ఆరె శ్యామల ఎద్దేవా చేశారు.

## తాడిపత్రిలో జనసేన నేత శ్రీకాంత్ రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు!

**విశ్వంభర, తాడిపత్రి:** తాడిపత్రి జనసేన ఇంచార్జి కదిరి శ్రీకాంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. దొంగలతో పోలీసులు చేతులు కలిపారని శ్రీకాంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో శనివారం ఆయన్ను అరెస్టు చేశారు.తాడిపత్రిలో దొంగలతో పోలీసులు చేతులు కలిపి వాటాలు పంచుకుంటున్నారని జనసేన నేత కదిరి శ్రీకాంత్ శుక్రవారం నాడు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఈ ఆరోపణలను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు శనివారం ఉదయం శ్రీకాంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. తమపై చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని కోరారు. కానీ వివరణ ఇవ్వాలని ఇంటికి వచ్చిన పోలీసులతోనూ శ్రీకాంత్ రెడ్డి దురుసుగా ప్రవర్తించారు. సీఐ ప్రసాద్‌తో వాగ్వాదానికి దిగారు. దీంతో ఆగ్రహించిన పోలీసులు శ్రీకాంత్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తాడిపత్రి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ తర్వాత కాసేపటికే శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు విడిచిపెట్టారు. జనసేన నేత శ్రీకాంత్ రెడ్డిని అరెస్టు చేయడం, ఆ వెంటనే విడుదల చేయడంపై పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు శ్రీకాంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేశారు? ఆ వెంటనే ఎందుకు విడుదల చేశారని ప్రశ్నిస్తున్నారు. దీనిపై క్లారిటీ ఇవ్వాలని కోరారు.



## జగన్ హయాంలో పోలవరం నిర్వాసితులకు అన్యాయం

**ఏపీ మంత్రి నిమ్మల**



**విశ్వంభర, అమరావతి :** వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో పోలవరం నిర్వాసితులకు మొండి చేయి చూపారని ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామ్మోహన్ నాయుడుఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే రూ. 10 లక్షల పరిహారం అందిస్తామని పాదయాత్రలో చెప్పి, అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల్లో ఒక్క రూపాయి ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు.పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం నిర్వహించిన పలు అభివృద్ధి, శంకుస్థాపనల కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం తాజాగా పోలవరం నిర్వాసితులకు ఒకే రోజు రూ. 815 కోట్ల పరిహారం అకౌంట్లలో జమ చేశామన్నారు. వైసీపీ హయాంలో పోలవరం విధ్వంసానికి గురైందని ఆరోపించారు.చంద్రబాబు పోలవరాన్ని పునర్నిర్మిస్తున్నారని తెలిపారు. జాతీయ ప్రాజెక్టయిన పోలవరానికి కేంద్రం అన్ని రకాలుగా సహకారాలు అందిస్తుందని , నిర్దేశిత సమయంలో పోలవరాన్ని పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని కేంద్రం తక్షణమే స్పష్టత ఇవ్వాలి



**విశ్వంభర, వైజాగ్:** ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కుతో కేంద్ర ప్రభుత్వం ఇంకా చెలగాటం ఆడుతూనే ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేసే కుట్రలకు ఆజ్యం పోస్తూనే ఉందని మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని కేంద్రం తక్షణమే క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై ఈ నెల 8న విశాఖ పర్యటనకు వస్తున్న ప్రధాని మోదీ, కూటమి పార్టీ నాయకులు క్లారిటీ ఇవ్వాలన్నారు. SAILలో విలీనం చేస్తున్నట్లు అధికారిక ప్రకటన వెంటనే విడుదల చేయాలన్నారు.ఆర్థికంగా స్టీల్ ప్లాంట్ కష్టాలను గట్టెక్కించేందుకు సుమారు రూ.20వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో స్టీల్ ప్లాంట్‌కు ఇబ్బంది రాకుండా ప్రత్యేకంగా సొంత గనులను కేటాయించాలన్నారు. ప్లాంట్‌కున్న 7 మిలియన్ టన్నుల సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో స్టీల్ ఉత్పత్తి చేయాలన్నారు.1400 రోజులుగా ఆందోళనలు చేస్తున్న కార్మికుల డిమాండ్లపై యాజమాన్యంతో స్పష్టత ఇప్పించాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలు అడుగుతున్నట్లు మూడేళ్ల పాటు స్టీల్ ప్లాంట్‌కి ట్యాక్స్ హాలీడే ఇవ్వాలని కోరారు. స్టీల్ ప్లాంట్ భవిష్యత్‌పై నిర్ణయం ప్రకటించాకే మోదీ విశాఖలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు.

## టీటీడీ సిఫార్సు లేఖలపై దుమారం..

**పీఏను విధుల్లో నుంచి తొలగించిన హోంమంత్రి అనిత**



**విశ్వంభర, అమరావతి:** ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత పీఏ జగదీశ్ వసూళ్ల పర్వం ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. గత పదేళ్లుగా అనిత దగ్గర పీఏగా పనిచేస్తున్న జగదీశ్.. ఆమె అండతోనే అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని కొద్దిరోజులుగా ఆరోపణలు ఉన్నాయి. పేకాట శిబిరాలు నిర్వహించడంతో పాటు ఉద్యోగుల బదిలీల విషయంలో లక్షల డబ్బు వసూలు చేశారనే విమర్శలు వస్తున్నాయి.పేకాట శిబిరాల నిర్వహణతో పాటు మద్యం దుకాణాల్లో వాటాలు, ఆఖరికి టీడీపీ సిఫార్సు లేఖలు అమ్ముకోవడం ఇలా లెక్కకు మించి అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. మంత్రి తర్వాత తానే అన్నట్లు వ్యవహరించారని తెలుస్తోంది. ఇలా అనిత పీఏ జగదీశ్ చేస్తున్న అవినీతి దందాపై కొద్దిరోజులుగా విమర్శలు వస్తున్నాయి. అనిత అండతోనే జగదీశ్ ఇదంతా చేస్తున్నాడని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే జగదీశ్ అవినీతిలో మీ వాటా ఎంత అని ప్రశ్నిస్తున్నారు. పీఏ జగదీశ్ వ్యవహారంలో తనపై వస్తున్న ఆరోపణలతో హోంమంత్రి వంగలపూడి అనిత చర్యలకు దిగారు. తన ప్రైవేటు పీఏ జగదీశ్‌ను విధుల్లో నుంచి తొలగించారు. ఈ విషయాన్ని శనివారం పాయకరావుపేటలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో వెల్లడించారు.



## అరుదైన రికార్డును సృష్టించిన యశస్వి జైస్వాల్..

**92ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి..!**

**సిడ్నీ:** సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టెస్టులో టీమిండియా యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ ప్రత్యేక రికార్డును నెలకొల్పాడు. భారత్ 1932 నుంచి టెస్టు క్రికెట్ ఆడుతుండగా.. 92 సంవత్సరాల చరిత్రలో ఇలా జరుగడం ఇదే తొలిసారి. ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ వేసిన బంతులను చితక్కొట్టి ఈ రికార్డును సృష్టించాడు. సిడ్నీ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి 35 బంతుల్లో నాలుగు ఫోర్ల సాయంతో 22 పరుగులు చేశాడు.

**స్పెషల్ క్లబ్‌లో..**

సునీల్ గవాస్కర్, వీరేంద్ర సెహ్వాగ్ వంటి ఆటగాళ్లతో కూడిన స్పెషల్ క్లబ్‌లో చేరాడు. టీమిండియా రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన వెంటనే స్టార్క్ వేసిన తొలి ఓవర్‌లో యశస్వి జైస్వాల్ గేమ్ మార్చి ఒకే ఓవర్‌లో నాలుగు ఫోర్లు బాదాడు. ఆ ఓవర్‌లో రెండు, మూడు, నాలుగు, ఆరో బంతిని బౌండరీకి పంపి.. 16 పరుగులు చేశాడు. దాంతో టెస్టుల్లో తొలి ఓవర్‌లోనే అత్యధిక పరుగులు రాబట్టిన తొలి బ్యాటర్‌గా జైస్వాల్ రికార్డును సృష్టించాడు. ఒక టెస్టు ఇన్నింగ్స్‌లో తొలి ఓవర్‌లో భారత బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక పరుగులు ఇదే.

**ఈ సిరీస్‌లో యశస్వి 391 పరుగులతో టాప్ స్కోరర్..**

యశస్వి 10 ఇన్నింగ్స్‌లలో కలిపి 391 పరుగులు చేశాడు. 43.44 సగటుతో పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ, రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ కోసం పర్యటించడం ఇదే తొలిసారి. ఆస్ట్రేలియాలో తొలి టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత ఓపెనర్ల జాబితాలో నాలుగో స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో మురళీ విజయ్ ముందున్నాడు. విజయ్ 2014-15లో 482 పరుగులు చేశాడు. వీరేంద్ర సెహ్వాగ్ 2003-04లో 464, సునీల్ గవాస్కర్ 1977-78లో అరంగేట్రం చేసిన టెస్టు సిరీస్‌లో 450 పరుగులు చేశారు.

# పంత్ హాఫ్ సెంచరీ.. భారత్ స్కోరు 141/6







- టీమ్‌ఇండియా ఆధిక్యం 145 పరుగులు
- రెండో రోజు ఆటలో చెలరేగిన భారత బౌలర్లు.. ఆసీస్ మొదటి ఇన్నింగ్స్‌లో 181 పరుగులకు ఆలౌట్

**సిడ్నీ:** బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియా - భారత్ జట్ల మధ్య సిడ్నీ ఐదో టెస్టు జరుగుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి టీమ్‌ఇండియా రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. క్రీజ్‌లో రవీంద్ర జడేజా (8*), వాషింగ్టన్ సుందర్ (6*) ఉన్నారు. ప్రస్తుతం టీమ్‌ఇండియా ఆధిక్యం 145 పరుగులకు చేరింది. రిషభ్ పంత్ (61: 33 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) వేగవంతమైన హాఫ్ సెంచరీ చేశాడు. బోలాండ్ 4.. కమిన్స్, వెబ్‌స్టర్ ఒక్కో వికెట్ తీశారు. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 185 పరుగులు చేయగా.. ఆసీస్ 181 పరుగులకు ఆలౌటైంది.

**వచ్చినప్పటి నుంచి..**

నాలుగు పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించిన ఉత్సాహంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (22) తొలి ఓవర్‌లోనే నాలుగు ఫోర్లు కొట్టాడు. అదీనూ స్టార్క్ వేసిన ఓవర్ కావడం గమనార్హం. మరోవైపు ఆరంభంలో ఆచితూచి ఆడిన కేఎల్ (13) బౌండరీతో పరుగుల ఖాతా తెరిచాడు. వీరిద్దరూ ఏడు ఓవర్లలోనే 42 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యం నిర్మించారు. అయితే, బోలాండ్ స్వల్ప వ్యవధిలో చెలరేగి ఓపెనర్లను పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లి (6) తన ఆఫ్‌సైడ్ బలహీనతతో వికెట్ సమర్పించాడు. శుభ్‌మన్ గిల్ (13) వేగంగా ఆడేందుకు ప్రయత్నించి ఔటయ్యాడు. 41/0తో ఉన్న స్కోరు 78/4కి పడిపోయింది.

**వీరిద్దరూ కలిసి..**

వరుసగా వికెట్లను కోల్పోయినప్పటికీ.. క్రీజ్‌లోకి వచ్చిన రిషభ్ పంత్ మాత్రం నెమ్మదించలేదు. తొలి బంతి నుంచే దూకుడుగా ఆడేశాడు. ఈ క్రమంలో పలు బంతులు అతడిని తాకినా ఏమాత్రం వెనకడుగు వేయలేదు. స్టార్క్ బౌలింగ్‌లో వరుసగా రెండు సిక్స్‌లు బాదేశాడు. కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. జడేజాతో కలిసి ఐదో వికెట్‌కు 46 పరుగులు జోడించాడు. అంతా బాగుందనుకున్న వేళ.. మళ్లీ బోలాండ్, కమిన్స్ అద్భుతమైన స్పెల్‌తో భారత్‌ను ఇబ్బందుల్లోకి నెట్టారు. పంత్, నితీశ్ (4)ను ఔట్ చేశారు. అయితే, రెండో రోజు ఆట ముగింపునకు మరికొద్ది సమయం ఉందనగా జడేజా ఇచ్చిన క్యాచ్‌ను స్మిత్ నేలపాలు చేశాడు. లైఫ్ రావడంతో ఏమాత్రం షాట్లకు పోకుండా జడేజా ఆటను ముగించాడు.

**చెలరేగిన భారత బౌలర్లు..**

సిడ్నీటెస్టులో భారత్ స్వల్ప ఆధిక్యం సాధించడంలో భారత బౌలర్లు కీలక పాత్ర పోషించారు. కెప్టెన్ బుమ్రా ముందుండి నడిపించాడు. ఓవర్ నైట్ 9/1తో ఆటను ప్రారంభించిన ఆసీస్‌ను బుమ్రా (2/33) దెబ్బ కొట్టాడు. డేంజరస్ ఆటగాడు మార్నస్ లబుషేన్ (2)ను బుమ్రా ఔట్ చేశాడు. ఆ తర్వాత సిరాజ్ (3/51), ప్రసిధ్ (3/42), నితీశ్ (2/32) అదరగొట్టారు. ఇన్నింగ్స్ 31వ ఓవర్ తర్వాత వెన్ను నొప్పితో బుమ్రా మైదానం వీడాడు. అప్పటికి ఆసీస్ ఐదు వికెట్లను కోల్పోయింది. స్కానింగ్ అనంతరం బుమ్రా మళ్లీ డగౌట్‌కు వచ్చాడు. ఈ సమయంలో విరాట్ నాయకత్వం చేపట్టాడు. సిరాజ్ నేతృత్వంలోని బౌలింగ్ దళం ఆసీస్ మిగతా వికెట్లను పడగొట్టింది.



## వివాహ బంధంలోకి చెస్ దిగ్గజం మాగ్నస్ కార్ల్‌సన్

**విశ్వంభర (క్రీడలు):** ప్రపంచ నంబర్‌వన్ చెస్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్ .. త్వరలో పెళ్లిపీటలు ఎక్కనున్నారు. ఈ వారాంతంలో తన ప్రియురాలు ఎల్లా విక్టోరియా మలోన్‌ను కార్ల్‌సన్ వివాహం చేసుకోనున్నట్లు నార్వేకు చెందిన పలు మీడియా వర్గాలు వెల్లడించాయి. ఓ రహస్య ప్రాంతంలో వీరు వివాహం చేసుకోనున్నట్లు సమాచారం. ఈవిషయాన్ని కార్ల్‌సన్ స్నేహితుడు మాగ్నస్ బార్‌స్టాడ్ ధ్రువీకరించారు. అయితే కుటుంబసభ్యులు, కొద్దిమంది బంధువుల సమక్షంలో వీరి వివాహం జరగనున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన వరల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల ఓపెన్ విభాగంలో ప్రపంచ నంబర్‌వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్ రష్యాకు చెందిన ఇయాన్ నెపోమ్నియాచితో తలపడ్డారు. కానీ, మూడుసార్లు గేమ్ డ్రాగా ముగిసింది. దీంతో టైటిల్‌ను ఇద్దరూ పంచుకోవాల్సి వచ్చింది. కార్ల్‌సన్ బ్లిట్జ్ టైటిల్ కైవసం చేసుకోవడం ఇది ఎనిమిదోసారి.

## టాప్ క్లాస్ ఎయిర్‌లైన్స్‌గా ఎయిరిండియా

**టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్**

**చెన్నై:** ప్రభుత్వం నుంచి కొనుగోలు చేసిన ఎయిరిండియాను టాప్- క్లాస్ విమానయాన సంస్థగా నిలిపేందుకు కట్టుబడి ఉన్నామని టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ తెలిపారు. ఎన్ఐటీ తిరుచ్చిలో నిర్వహించిన గ్లోబల్ అలుమ్ని మీట్‌లో శనివారం పాల్గొన్న ఆయన దీనిపై మాట్లాడారు. టీవీఎస్ సప్లయ్ చైన్ సొల్యూషన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రవి విశ్వనాథన్ నుంచి ఎయిరిండియాను కొనుగోలు చేసిన టాటా గ్రూప్ నుంచి ఎలాంటి సేవలు ఆశించొచ్చన్న ప్రశ్నించగా.. దానిపై చంద్రశేఖరన్ స్పందించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ విమానయాన సంస్థగా నిలపాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నట్లు చంద్రశేఖరన్ తెలిపారు. హార్డ్‌వేర్ పరంగా, ప్రయాణ సౌకర్యం, టెక్నాలజీ పరంగా ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆడిటోరియంలో ఉన్న సభికులను ఉద్దేశిస్తూ.. 'మీరంతా నాకో సాయం చేయాలి. బోయింగ్, ఎయిర్‌బస్‌ను త్వరగా విమానాలు అందించేలా ఒత్తిడి చేయాలి'' అంటూ సరదాగా అన్నారు. ఎయిర్‌బస్ నుంచి 250, బోయింగ్ నుంచి 220 చొప్పున విమానాల కొనుగోలుకు ఎయిరిండియా ఆర్డర్ చేసిన సంగతి తెలిసిందే. సెమీ కండక్టర్ పరిశ్రమకు చాలా మంచి భవిష్యత్ ఉందని చంద్రశేఖరన్ చెప్పారు. టాటా గ్రూప్ కూడా సెమీ కండక్టర్ రంగంలోకి అడుగుపెట్టిందని, 2026 నుంచి తమ సెమీ కండక్టర్ ఫ్యాబ్ అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ రంగంలో తాము ఒక వ్యవస్థను ఏర్పాటు చేశామని, రాబోయే 18-24 నెలల్లో ఇందులోకి వేలాది కంపెనీలు భాగస్వామ్యం కానున్నాయని తెలిపారు. సెమీకండక్టర్ రంగంలో మరిన్ని పెట్టుబడులు, పరిశోధనలు జరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. విద్యా సంస్థలు సైతం ఇందులో భాగస్వాములు కావాలని చంద్రశేఖరన్ పిలుపునిచ్చారు.





# అప్పుడు గంభీర్.. ఇప్పుడు రోహిత్..

**పేలవ ఫామ్‌తో తుది జట్టుకు దూరం**

**ముంబయి:** దూకుడైన ఆటగాడిగా పేరున్న గౌతమ్ గంభీర్‌గతేడాది జులైలో భారత జట్టు కోచ్‌గా నియమితుడయ్యాడు. కానీ, కోచ్‌గా అతని ప్రయాణం అంత సాఫీగా సాగట్లేదు. ఆరంభంలోనే శ్రీలంక పర్యటనలో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. లంకతో టీ20 సిరీస్‌ను భారత్ నెగ్గగా.. వన్డే సిరీస్‌ను కోల్పోయింది. తర్వాత రెండు, మూడు సిరీస్‌ల్లో భారత విజయం సాధించింది. కానీ, స్వదేశంలో కివీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో వైట్‌వాష్ కావడం, ఇప్పుడు బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో 1-2తో వెనుకబడింది. దీంతో కోచ్‌గా గంభీర్ ఫెయిల్ అయ్యాడనే విమర్శలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో ఉండాలంటే సిడ్నీ టెస్టులో తప్పక నెగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో పేలవ ఫామ్‌తో ఇబ్బందిపడుతున్న కెప్టెన్ రోహిత్ శర్మ తుది జట్టులో ఉండటానికి గంభీర్ అంగీకరించలేదని, అందుకే రోహిత్ మ్యాచ్‌కు దూరమైనట్లు వార్తలొచ్చాయి. కానీ, ఫామ్‌లో లేనందున, జట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకొని తానే నిర్ణయం తీసుకున్నానని రోహిత్ తాజాగా పేర్కొన్నాడు. అయితే, ఇప్పుడు కోచ్‌గా ఉన్న గంభీర్ కూడా ఒకసారి ఇలా పేలవ ఫామ్‌తో ఇబ్బంది స్వయంగా జట్టు నుంచి వైదొలిగాడు. తాజా పరిణామాల నేపథ్యంలో ఆ విషయం మరోసారి వెలుగులోకి వచ్చింది. ఐపీఎల్ 2018 సీజన్‌లో గంభీర్ దిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుతం దిల్లీ క్యాపిటల్స్)కు కెప్టెన్‌గా ఉన్నాడు. సారథిగా ఉన్న అతడు బ్యాటర్‌గా విఫలమయ్యాడు. మొదటి ఆరు మ్యాచ్‌ల్లో 85 పరుగులే చేయగా.. ఐదు మ్యాచ్‌ల్లో దిల్లీ ఓటమిపాలైంది. దీంతో జట్టు పగ్గాలను శ్రేయస్ అయ్యర్‌కు అప్పగించారు. శ్రేయస్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో దిల్లీ విజయం సాధించింది. గంభీర్ స్థానంలో తుది జట్టులోకి వచ్చిన కోలిన్ మున్రో 18 బంతుల్లో 33 పరుగులు చేశాడు. గంభీర్‌ను తుది జట్టు నుంచి తప్పించలేదని, అతనే స్వయంగా ఆ నిర్ణయం తీసుకున్నాడని ఆ మ్యాచ్ అనంతరం శ్రేయస్ అయ్యర్ పేర్కొన్నాడు. దాంతో అతడిపై తమకు మరింత గౌరవం పెరిగిందన్నాడు. తర్వాత గంభీర్ మ్యాచ్‌లు ఆడలేదు. అదే ఏడాది చివర్లో ఐపీఎల్‌తోపాటు అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అంతేకాదు ఐపీఎల్ 2018 సీజన్‌కు సంబంధించిన తన వేతనం రూ.2.8 కోట్లు కూడా తీసుకోలేదని అప్పట్లో వార్తలొచ్చాయి.

## హ్యాండిచ్చిన క్యాబ్ డ్రైవర్..

**₹54 వేలు చెల్లించాలని ఉబర్ ఇండియాకు ఆదేశం!**





**ముంబయి:** క్యాబ్ బుక్ చేసినప్పటికీ డ్రైవర్ స్పందించకపోవడంతో ఓ ప్రయాణికుడు విమానం అందుకోలేకపోయాడు. దీంతో చిర్రెత్తుకొచ్చిన ఆ వ్యక్తి.. వినియోగదారుల ఫోరంలో ఉబర్ ఇండియాపై దావా వేశాడు. సేవలు అందించడంలో ఉబర్ విఫలమైనట్లు తేలడంతో కన్జూమర్ కోర్టు ఆ ప్రయాణికుడికి రూ.54 వేలు చెల్లించాలని ఆదేశించింది. ఇంకో విమానంలో ప్రయాణానికైన ఖర్చు రూ.24 వేలు, మానసిక ఒత్తిడికి కారణమైనందుకు మరో రూ.30వేలు కలిపి ఆ మొత్తాన్ని సదరు పిటిషనర్‌కు చెల్లించాలని పేర్కొంది. దాదాపు మూడేళ్ల తర్వాత తీర్పు వెలువడింది. దిల్లీకి చెందిన వైద్యుడు ఉదయం 3 గంటలకు ఉబర్ క్యాబ్‌ను బుక్ చేశాడు. బుకింగ్ కన్ఫామ్ అవడంతో క్యాబ్ కోసం ఎదురుచూస్తున్నాడు. ఎంతకీ క్యాబ్ రాకపోవడంతో డ్రైవర్‌కి కాల్ చేశాడు. స్పందించకపోవడంతో ఉబర్ కస్టమర్ కేర్‌కి ఫోన్ చేశాడు. అక్కడా ప్రయోజనం లేకపోయింది. దీంతో అప్పటికప్పుడు ట్యాక్సీ మాట్లాడుకొని ఎయిర్‌పోర్టుకు వెళ్లాడు. అప్పటికే తాను ఎక్కాల్సిన విస్తారా విమానం వెళ్లిపోయింది. దీంతో చేసేది లేక ఇంకో విమానానికి టికెట్ బుక్ చేసుకొని వెళ్లాడు. తన విమానం అందుకోకపోవడానికి కారణమైన ఉబర్ ఇండియాపై జిల్లా కన్జూమర్ కమిషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ కేసులో ఉబర్ సేవా లోపాన్ని గుర్తించి కన్జూమర్ కమిషన్ ఆ సంస్థకు ఫైన్ వేసింది. ఉబర్ ఇండియా సేవాలోపం కారణంగానే వేకువజామున వైద్యుడికి ఈ పరిస్థితి తలెత్తిందని కోర్టు గుర్తించింది. విమానం అందుకోకపోవడమే కాకుండా.. అధిక ధరకు రెండో టికెట్ కొనుగోలు చేసి వెళ్లాల్సివచ్చిందని తేలింది. తిరుగు ప్రయాణం టికెట్ కూడా ముందే కొనుగోలు చేసి ఉండడంతో కుటుంబంతో ఎక్కువసేపు గడపకుండానే వెనుదిరిగి రావడానికి కారణమైందని పేర్కొంది. ఈ కారణాలు ఉబర్ ఇండియా సేవా లోపాన్ని సూచిస్తున్నాయని పేర్కొంది. పిటిషనర్ ఇంకో క్యాబ్ బుక్ చేయాల్సి ఉండేదని ఉబర్ పేర్కొన్నప్పటికీ.. ఆ వాదనలను కొట్టిపారేసింది. దీంతో రూ.54వేలు ఫైన్ వేసింది.ఆ మొత్తాన్ని 45 రోజుల్లోగా చెల్లించాలని ఆదేశించింది. నిర్ణీత గడువులోగా చెల్లించకుంటే 6 శాతం వడ్డీతో చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది.

## వచ్చే వారంలో 7 సబ్‌స్క్రిప్షన్లు, 6 లిస్టింగ్‌లు

**ముంబయి:** వచ్చే వారంలో మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు పలు సంస్థలు సిద్ధమవుతున్నాయి. ఏకంగా 7 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి రానున్నాయి. ఇందులో మూడు మెయిన్ బోర్డ్ నుంచి కాగా.. నాలుగు ఎస్ఎంఈ విభాగం నుంచి వస్తున్నాయి. మరో 6 కంపెనీలు దలాల్ స్ట్రీట్‌లో లిస్ట్ కానున్నాయి.





**స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ**

హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జనవరి 6న ప్రారంభమై 8న ముగుస్తుంది. ఫార్మా కంపెనీలకు గ్లాస్ లైనింగ్ పరికరాలు, ప్రత్యేక ఇంజినీరింగ్ ఉపకరణాలు, అత్యంత సంక్లిష్ట విడిభాగాలు సరఫరా చేసే ఈ సంస్థ ఐపీఓ ద్వారా రూ.410.05 కోట్లు నిధుల్ని సమీకరించాలని నిర్ణయించుకుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా రూ.210 కోట్ల విలువైన తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.200.05 కోట్ల విలువైన షేర్లు జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.133 -140గా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఒక్కో లాట్ కోసం రూ.14,980 వెచ్చించాల్సి ఉంటుంది.

**క్యాపిటల్ ఇన్‌ఫ్రా**

రూ.1,578 కోట్ల నిధుల్ని సమీకరించాలనే లక్ష్యంతో క్యాపిటల్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ ఇన్విట్ ఐపీఓకు రానుంది. ధరల శ్రేణి రూ.99 -100గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జనవరి7న మొదలై 9తో ముగుస్తుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 10.77 కోట్లు తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 5.01 కోట్ల షేర్లు జారీ చేయనుంది. ఇన్వెస్టర్లు ఒక్కో లాట్ కోసం రూ.15వేలు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది.

**క్వాడ్రంట్ ఫ్యూచర్**

భారత రైల్వేలకు చెందిన కవచ్ ప్రాజెక్ట్ కింద అధునాతన కంట్రోల్, సిగ్నలింగ్ వ్యవస్థల ఆవిష్కరణ కోసం పరిశోధనలు చేసే సంస్థ క్వాడ్రంట్ ఫ్యూచర్ టెక్ లిమిటెడ్ ఐపీఓ ఈనెల 7న ప్రారంభమై 9న ముగియనుంది. ధరల శ్రేణిగా రూ.275- 290 నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.290 కోట్లు సమీకరించనుంది. రిటైల్ మదుపర్లు కనీసం ఒక్క లాట్ (50 షేర్లు) కోసం రూ.14,500 వెచ్చించాలి.ఎస్ఎంఈ విభాగంలో.. నాలుగు ఎస్ఎంఈ సంస్థలు కూడా వచ్చే వారం ఐపీఓకు వస్తున్నాయి. ఇండోబెల్ ఇన్సులేషన్ లిమిటెడ్ ఐపీఓ జనవరి 6న ప్రారంభమై 8న ముగుస్తుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.10.14 కోట్ల నిధుల్ని సమీకరించనుంది. ఒక్కో షేరు ధర రూ.46 గా కంపెనీ నిర్ణయించింది.
బీఆర్ గోయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.85.21 కోట్లు నిధుల్ని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ధరల శ్రేణి రూ.128 -135గా నిర్ణయించింది. ఐపీఓలో భాగంగా 63.12 లక్షల కోట్ల తాజా షేర్లు జారీ చేయనుంది. మార్కెట్ నుంచి రూ.54.60 కోట్ల నిధుల్ని సమీకరించాలనే ఉద్దేశంతో డెల్టా ఆటోక్రాప్ లిమిటెడ్ ఐపీఓకు రానుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 38.88 లక్షల షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 3.12 లక్షల షేర్లు జారీ చేయనున్నారు. ధరల శ్రేణి వివరాల్ని కంపెనీ ఇంకా వెల్లడించలేదు.
జనవరి 7న మరో సంస్థ అవాక్స్ అపెరల్స్ అండ్ ఆర్నమెంట్ లిమిటెడ్ ఐపీఓకు రానుంది. మార్కెట్ ద్వారా రూ.1.92 కోట్ల నిధుల్ని సమీకరించనుంది. ఒక్కో షేరు ధర రూ.70గా కంపెనీ ప్రకటించింది. బీఆర్‌గోయల్, డెల్టా ఆటోక్రాప్, అవాక్స్ అపెరల్స్ మూడు ఐపీఓల సబ్‌స్క్రిప్షన్ విండో జనవరి 7న మొదలై 9న ముగియనుంది.

**లిస్టింగ్‌లు ఇవే..**

మెయిన్ బోర్డ్‌కు చెందిన ఇండో ఫార్మ్ ఎక్విప్‌మెంట్ షేర్లు జనవరి 7న మార్కెట్లో లిస్ట్ కానున్నాయి. సబ్‌స్క్రిప్షన్ ముగిసేసరికి అనూహ్య స్పందన సొంతం చేసుకున్న ఈ షేర్ల లిస్టింగ్ కోసం మదుపర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక ఎస్ఎంఈ విభాగం నుంచి టెక్నికెమ్ ఆర్గానిక్ లిమిటెడ్ (జనవరి 7), లియో డ్రై ఫ్రూట్స్ అండ్ స్పైసస్ (జనవరి 8), పరమేశ్వర్ మెటల్ (జనవరి 9), ఫ్యాబ్‌టెక్ టెక్నాలజీస్ క్లీన్‌రూమ్ (జనవరి 10) దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇవ్వనున్నాయి.






## టాప్ క్లాస్ ఎయిర్‌లైన్స్‌గా ఎయిరిండియా

**టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్**

**చెన్నై:** ప్రభుత్వం నుంచి కొనుగోలు చేసిన ఎయిరిండియాను టాప్- క్లాస్ విమానయాన సంస్థగా నిలిపేందుకు కట్టుబడి ఉన్నామని టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ తెలిపారు. ఎన్ఐటీ తిరుచ్చిలో నిర్వహించిన గ్లోబల్ అలుమ్ని మీట్‌లో శనివారం పాల్గొన్న ఆయన దీనిపై మాట్లాడారు. టీవీఎస్ సప్లయ్ చైన్ సొల్యూషన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రవి విశ్వనాథన్ నుంచి ఎయిరిండియాను కొనుగోలు చేసిన టాటా గ్రూప్ నుంచి ఎలాంటి సేవలు ఆశించొచ్చన్న ప్రశ్నించగా.. దానిపై చంద్రశేఖరన్ స్పందించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ విమానయాన సంస్థగా నిలపాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నట్లు చంద్రశేఖరన్ తెలిపారు. హార్డ్‌వేర్ పరంగా, ప్రయాణ సౌకర్యం, టెక్నాలజీ పరంగా ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆడిటోరియంలో ఉన్న సభికులను ఉద్దేశిస్తూ.. 'మీరంతా నాకో సాయం చేయాలి. బోయింగ్, ఎయిర్‌బస్‌ను త్వరగా విమానాలు అందించేలా ఒత్తిడి చేయాలి'' అంటూ సరదాగా అన్నారు. ఎయిర్‌బస్ నుంచి 250, బోయింగ్ నుంచి 220 చొప్పున విమానాల కొనుగోలుకు ఎయిరిండియా ఆర్డర్ చేసిన సంగతి తెలిసిందే.సెమీ కండక్టర్ పరిశ్రమకు చాలా మంచి భవిష్యత్ ఉందని చంద్రశేఖరన్ చెప్పారు. టాటా గ్రూప్ కూడా సెమీ కండక్టర్ రంగంలోకి అడుగుపెట్టిందని, 2026 నుంచి తమ సెమీ కండక్టర్ ఫ్యాబ్ అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ రంగంలో తాము ఒక వ్యవస్థను ఏర్పాటు చేశామని, రాబోయే 18-24 నెలల్లో ఇందులోకి వేలాది కంపెనీలు భాగస్వామ్యం కానున్నాయని తెలిపారు. సెమీకండక్టర్ రంగంలో మరిన్ని పెట్టుబడులు, పరిశోధనలు జరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. విద్యా సంస్థలు సైతం ఇందులో భాగస్వాములు కావాలని చంద్రశేఖరన్ పిలుపునిచ్చారు.

విశ్వంభర
V3 NEWS




# 72 రోజుల్లోనే 'సంక్రాంతికి వస్తున్నాం' షూట్ పూర్తి!

**హైదరాబాద్:** ఒకప్పుడు అటు కథానాయకులు, ఇటు దర్శకులు వేగంగా సినిమాలు తీసేవారు. ఆ తర్వాత ఏడాదికి ఒకటి రావడమే గగనమైపోయింది. ఇప్పుడు స్టార్ హీరో సినిమా చూడాలంటే కనీసం రెండేళ్లు వేచి చూడాల్సిందే. మరోవైపు దర్శకుల మేకింగ్ కూడా అలాగే ఉంది. నేటి దర్శకుల్లో అత్యంత వేగంగా సినిమాలు తీసే వ్యక్తిగా పూరి జగన్నాథ్‌కు పేరుంది. ఇప్పుడు ఆ మార్కును అనిల్ రావిపూడి బద్దలు కొడుతున్నారు. వెంకటేశ్ కథానాయకుడిగా ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ కథానాయికలు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ప్రచార కార్యక్రమంలో భాగంగా అనిల్‌రావిపూడి ఈ మూవీ మేకింగ్ గురించి ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు.

''ఇతర పండగలతో పోలిస్తే, సంక్రాంతికి వచ్చే సినిమాలను చూడాలని ప్రతి తెలుగు ప్రేక్షకుడు అనుకుంటాడు. ఈ ప్రాజెక్ట్ ఓకే అయినప్పుడే అందుకు తగినట్లుగానే విడుదల చేయాలని అనుకున్నాం. సాధారణంగా ముందు సినిమాకు సంబంధించిన సన్నివేశాలు తీసేసి, ఎడిటింగ్ సమయంలో చూసుకుందామనుకుంటాం. కానీ, నా గత సినిమాలకు భిన్నంగా ఈసారి ప్రయత్నించాం. స్క్రిప్ట్ సమయంలోనే ఎడిటింగ్ చేసేశాం. ఫలానా సీన్ మూడు నిమిషాలు తీయాలనుకుంటే, అంతే తీశాం. అందుకే ఈ చిత్రం 72 రోజుల్లో షూటింగ్ పూర్తయింది. 'F2'కు 74 రోజులు పట్టగా, రెండు రోజులు ముందుగానే 'సంక్రాంతికి వస్తున్నాం' పూర్తి చేశాం. మొత్తం సినిమా దాదాపు 2 గంటలా 26 నిమిషాలు వస్తే, ఎడిట్ చేసి, సెన్సార్‌కు 2 గంటలా 22 నిమిషాల నిడివితో పంపాం. అంటే ఐదారు నిమిషాలకు మించి ఎడిట్ చేయలేదు. ఎప్పుడైతే తక్కువ వర్కింగ్ డేస్‌లో తీస్తామో అప్పుడు ప్రాజెక్ట్ సేఫ్ హ్యాండ్స్‌లో ఉంటుంది. ఈ మూవీకి ఎంత బడ్జెట్ అవసరమో అంతకు ఏమాత్రం తగ్గకుండా తీశాం. క్వాలిటీ విషయంలోనూ అస్సలు రాజీపడలేదు'' ''అగ్ర హీరోలతో సినిమా చేయాలన్నది నా కల. అలా వెంకటేశ్, బాలయ్యబాబులతో చేశా. చిరంజీవిగారితోనూ సినిమా చేస్తా. ఇప్పుడే దాని గురించి మాట్లాడటం కాస్త తొందరే అవుతుంది. ఇక మహేశ్ బాబు - రాజమౌళి కాంబోలో రాబోయే మూవీని ఎవరూ ఊహించలేరు''అని అన్నారు. రాజమౌళి మూవీ పట్టాలెక్కేలోపు మహేశ్.. మీతో ఓ సినిమా చేస్తారని సోషల్‌మీడియా వార్తలు వచ్చాయి కదా! అని అడగ్గా, 'మధ్యలో నాతో సినిమా చేయడం కన్నా రాజమౌళిలాంటి గ్రేట్ డైరెక్టర్ మూవీకి కమిట్ అయి ఉండటమే బెటర్. ఈ విషయంలో మహేశ్‌బాబు చాలా క్లారిటీతో ఉన్నారు' అని అనిల్ రావిపూడి సమాధానం ఇచ్చారు.

# చిత్ర పరిశ్రమకు రాజకీయ రంగు పులమొద్దు

## డిప్యూటీ సీఎం పవన్

**రాజమహేంద్రవరం:** సినిమా టికెట్ ధరల పెంపుపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. డిమాండ్ అండ్ సప్లై ఆధారంగానే టికెట్ ధరల పెంపు ఉంటుందన్నారు. దర్శకుడు శంకర్ సినిమాను తను బ్లాక్‌లో టికెట్ కొని చూశారని చెప్పారు. అలా టికెట్ కొనడం వల్ల ఆ డబ్బు వేరేవాళ్లకు వెళ్తుందన్నారు. ప్రభుత్వం టికెట్ ధరలు ఊరికే పెంచడం లేదని.. టికెట్ ధరలు పెంచడం వల్ల జీఎస్టీ కడతారని, ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్ని పేర్కొన్నారు. గత ప్రభుత్వం బీమ్లానాయక్ చిత్రానికి టికెట్ ధరలు పెంచలేదన్నారు. చిత్ర పరిశ్రమకు రాజకీయ రంగు పులమడానికి కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని పవన్ స్పష్టం చేశారు.''టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ అని కాదు. భారతీయ చిత్ర పరిశ్రమ అనేదే మన నినాదం. హాలీవుడ్ పద్ధతులు పాటించకపోయినా 'వుడ్' మాత్రం తీసుకున్నాం. మన జాతి ప్రాముఖ్యతను సినిమాల ద్వారా ప్రపంచానికి చూపించాలి. చిత్ర పరిశ్రమలో క్రమశిక్షణ రావాలి. తెలుగు చలన చిత్ర పరిశ్రమ గురించి మాట్లాడాలంటే సినిమాలు తీసే వాళ్లే మాట్లాడాలి. సినిమాలు తీస్తే వాళ్లతోనే మేం మాట్లాడుతాం. సినిమా టికెట్ ధరల విషయంలో హీరోలతో పనేంటి?నిర్మాతలు రావాలి. హీరోలు వచ్చి నమస్కారాలు పెట్టాలనేంత కిందిస్థాయి వ్యక్తులం కాదు. ఎన్టీఆర్ పాటించిన ఔన్నత్యాన్ని మేం పాటిస్తున్నాం. సినీ పరిశ్రమపై మా కూటమి ప్రభుత్వానికి గౌరవం ఉంది. సీఎం చంద్రబాబు తెలుగు సినీ పరిశ్రమను ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే ఉన్నారు. నిజ జీవితంలో జరగని సంఘటనలు సినిమా ప్రపంచంలో స్ఫూర్తినిస్తాయి. సినిమా ప్రపంచంలో విలువలుంటాయి. సినిమా.. మంచి, చెడు రెండింటినీ చూపిస్తుంది. ఏది తీసుకోవాలో ప్రేక్షకుల ఇష్టం. కేవలం డబ్బులు సంపాదించడం కాదు.. విలువలు నేర్పించాలి. తెలుగు చలన చిత్ర పరిశ్రమ సమాజాన్ని ఆలోచింపజేసే బాధ్యతతో సినిమాలు తీయాలి'' అని పవన్ సూచించారు.



### నాకు తల్లే ఇష్టం.. పిల్ల కాదు..

# జాహ్నవి కపూర్‌పై రామ్ గోపాల్ వర్మ కామెంట్స్

డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ గురించి సినీ ప్రేమకులకు ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఆర్జీవీ ఏం చేసినా.. ఏం మాట్లాడినా.. అది సెన్సేషనల్. మొత్తానికి ఆయన వివాదాలకు కేరాఫ్ అడ్రస్. ఒకప్పుడు తెలుగు సినిమా స్థాయిని పెంచేలా ఎన్నో అద్భుతమైన సినిమాలు తీశాడు. కానీ, నేటి ప్రేక్షకుల అభిరుచులకు తగిన విధంగా సినిమాలు తీయలేకపోతున్నారనే చెప్పాలి. ఎప్పుడు ఏదో ఒక పోస్ట్ పెట్టి నెట్టింట్లో హల్చల్ చేస్తూనే ఉంటాడు. తాజాగా దివంగత నటి శ్రీదేవి గారాలపట్టి జాహ్నవి కపూర్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు ఎంతకీ సెన్సేషనల్ డైరెక్టర్ కామెంట్స్ ఏంటో ఓ లుక్కెయ్యండి. రాంగోపాల్ వర్మ కు దివంగత నటి శ్రీదేవి అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఆమెను ఓ నటిగా కాకుండా దేవతలా ఆరాధించాడు ఆర్జీవి. ఆమెతో కలిసి ఎన్నో సినిమాలను తెరకెక్కించాడు. ఒకానొక సమయంలో ఆర్జీవి శ్రీదేవిని పెళ్లి కూడా చేసుకుందామని భావించాడట. కానీ ఆ అదృష్టం ఆర్జీవికి దక్కలేదు. కానీ శ్రీదేవిని మిస్ అయ్యానంటూ తరచూ తన అభిమానాన్ని చాటుకుంటాడు రామ్ గోపాల్ వర్మ. శ్రీదేవి చనిపోయినప్పుడు ఎవరు ఎంత బాధపడ్డారో తెలియదు కానీ.. ఆర్జీవి మాత్రం చాలా బాధపడ్డారు ఆమె అంటే అంత ప్రేమ ఆయనకు. ఇప్పుడు ఏ చిన్న అవకాశం వచ్చినా శ్రీదేవి గురించి చెప్పడానికి అస్సలుకు వెనకాడడు. శ్రీదేవి మీద ఇష్టం ఉన్న ఆమె కూతురు జాహ్నవి కపూర్ పై ఇష్టం లేదని ఆమెతో సినిమాలు తీయాలని ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. రాంగోపాల్ వర్మ ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూలో పాల్గొని శ్రీదేవి గురించి మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆర్జీవి మాట్లాడుతూ.. శ్రీదేవిని వేరే వారితో పోల్చడం తనకి ఇష్టం లేదని, ఆమెలా ఆమె కూతురు జాన్వి కపూర్ లేదని కామెంట్స్ చేశారు. శ్రీదేవిని చూస్తే అలానే ఉండి పోవాలని, ఒక పదహారేళ్ళ వయసు కావచ్చు ఒక వసంత కోరికల కావచ్చు ఇలా ఎన్నో అద్భుతమైన పాత్రలలో శ్రీదేవి నటించిన మెప్పించింది. ఆమె ను స్క్రీన్ పై చూసినప్పుడు తాను ఓ డైరెక్టర్ అనే విషయాన్ని మరిచిపోతానని చెప్పుకొచ్చాడు. ఈ సమయంలో శ్రీదేవి కుమార్తె జాహ్నవి కపూర్ తో ఏదైనా సినిమా తీస్తారా అని ప్రశ్నించగా.. రాంగోపాల్ వర్మ నో చెప్పారు. నాకు శ్రీదేవి అంటే ఇష్టం కూతురు జాన్వి కపూర్ అంటే కాదు. జాన్వి లో శ్రీదేవి అందం లేదు .. ఇంకా చెప్పాలంటే నేను ఎక్కువగా వారితో అంత కలెక్షన్ లేదు. ఏదేమైనా జాన్వికపూర్ తో సినిమా తీసే ఉద్దేశం లేదు. అంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు.






# నాగచైతన్య - సాయిపల్లవి 'తండేల్'.. 'శివ శక్తి' పాట రిలీజ్

నాగచైతన్య కథానాయకుడిగా గీతా ఆర్ట్స్ పతాకంపై తెరకెక్కుతోన్న చిత్రం 'తండేల్' . సాయిపల్లవి కథానాయిక. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. బన్నీ వాసు నిర్మాత. అల్లు అరవింద్ సమర్పకులు. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా నుంచి విడుదలైన 'బుజ్జి తల్లి' పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న విషయం తెలిసిందే. సినిమాలో హైలైట్‌గా నిలిచే శివ శక్తి పాటను తాజాగా చిత్రబృందం విడుదల చేసింది. శ్రీకాకుళం సాంస్కృతిక వారసత్వాన్ని, పురాతన శ్రీ ముఖలింగం శివాలయాన్ని ప్రతిబింబించే పాటగా దీనిని తీర్చిదిద్దారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. నమో నమః శివాయ అంటూ సాగే ఈపాటను అనురాగ్ కులకర్ణి, హరిప్రియ దీనిని ఆలపించారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు అందించారు.

# మీ అందరి సపోర్ట్ నాకెంతో అవసరం: నాగవంశీ

సినీప్రియులను ఉద్దేశించి నిర్మాత నాగవంశీ తాజాగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ''ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం. అందరం ప్రశాంతంగా ఉండి మన సినిమా అతి పెద్ద బ్లాక్ బస్టర్ కావడానికి ప్రయత్నిద్దాం'' అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్‌గా మారింది. నాగవంశీ నిర్మాతగా వ్యవహరించిన 'డాకు మహారాజ్' సంక్రాంతికి విడుదల కానుంది. బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వంలో ఈ సినిమా రూపుదిద్దుకుంది. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా ఇది సిద్ధమైంది. శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలు. బాబీ దేవోల్, చాందిని చౌదరి ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ఇది రిలీజ్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు సినిమాపై అంచనాలు పెంచాయి.ఇందులోని సెకండాఫ్‌లో ఓ యాక్షన్ సీక్వెన్స్ ఉంటుందని.. అది 'సమర సింహారెడ్డి' ఫైట్ తరహా ఎపిసోడ్‌లా ఉంటుందని.. అభిమానులు తప్పకుండా ఎంజాయ్ చేస్తారని శుక్రవారం ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ సినిమా విషయంలో తాము పూర్తి నమ్మకంతో ఉన్నామని ఇప్పటికే పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. యూఎస్ వేదికగా 'డాకు మహారాజ్' ఈవెంట్ ప్లాన్ చేశారు. ఈమేరకు చిత్రబృందం అక్కడికి చేరుకుంది.

# మాధురి దీక్షిత్‌తో సినిమా.. పిచ్చి పట్టిందా అని తిట్టారు

## దర్శకుడు

'దిల్', 'బేటా', 'రాజా' వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ఇంద్ర కుమార్. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. కెరీర్ ఆరంభంలో తాను దర్శకత్వం వహించిన పలు చిత్రాల గురించి మాట్లాడారు. 'దిల్', 'బేటా' సినిమాల విషయంలో కొంతమంది తన నిర్ణయాన్ని తప్పుపట్టారని వెల్లడించారు. ఆ సమయంలో మాధురి దీక్షిత్‌ను హీరోయిన్‌గా తీసుకునేందుకు ఎవరూ ముందుకు వచ్చేవారు కాదని చెప్పారు. ''1990లో విడుదలైన 'దిల్' చిత్రాన్ని తెరకెక్కించాలనుకున్నప్పుడు హీరో పాత్రకు ఆమిర్ ఖాన్ సెట్ అవుతాడనిపించింది. అప్పటికి ఆయన 'ఖయామత్ సే ఖయామత్ తక్' తో విజయాన్ని అందుకుని ఉన్నారు. హీరోయిన్‌గా మాధురి దీక్షిత్‌ను తీసుకున్నా. అప్పటివరకూ ఆమె నటించిన ఏ సినిమా కూడా సక్సెస్ అయిన దాఖలాల్లేవు. ఆమెను అందరూ అన్‌లక్కీ స్టార్ అని పిలిచేవారు. ఏ సినిమాలో భాగమైతే అది ఫ్లాప్ అవుతుందని పేర్కొంటూ పలు కథనాలు కూడా ప్రచురితమయ్యాయి. వాటిని నేను ఏమాత్రం పట్టించుకోలేదు. నా కథలపై నమ్మకం ఉంచా. ఆమె మాత్రమే నా కథలోని పాత్రకు న్యాయం చేయగలదని నమ్మా. 'దిల్', 'బేటా' చిత్రాల కోసం ఆమెతో అగ్రిమెంట్ కుదుర్చుకున్నా. ఈ విషయం తెలిసి చాలామంది నన్ను తిట్టారు. ''పిచ్చి పట్టిందా. ఆమె నటించిన ఏ సినిమా విజయం అందుకోలేదు తెలుసా?'' అని అన్నారు. 1988 అక్టోబర్‌లో మా సినిమా (దిల్) మొదలు పెట్టాం. అది షూట్‌లో ఉన్నప్పుడే ఆమె నటించిన 'తేజాబ్' విడుదలై ఘన విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత 'రామ్ లక్ష్మణ్' రిలీజైంది. ఆమెకు ఉన్న ట్యాగ్ పోయింది. 'బేటా', 'దిల్' విశేష ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్నాయి'' అని దర్శకుడు చెప్పారు. 1988లో విడుదలైన 'తేజాబ్'తో విజయాన్ని అందుకున్నారు నటి మాధురి దీక్షిత్. అనిల్ కపూర్ హీరోగా నటించారు. ఎన్.చంద్ర దర్శకత్వం వహించారు. యాక్షన్ రొమాన్స్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకున్న ఈ సినిమాలోని 'ఏక్ దో తీన్' పాట ఒక సెన్సేషన్ క్రియేట్ చేసింది. మాధురి డ్యాన్స్‌కు సినీ ప్రియులు ఫిదా అయ్యారు.



# గేమ్ ఛేంజర్ టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతి

అమరావతి: రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'గేమ్ ఛేంజర్' . కియారా అద్వాణీ కథానాయిక. దిల్ రాజు నిర్మాత. సంక్రాంతి కానుకగా జనవరి 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం టికెట్ ధరల పెంపుతో పాటు, (Game బెనిఫిట్ షోలకూ అనుమతి ఇచ్చింది. అర్ధరాత్రి 1గంట బెనిఫిట్ షో టికెట్ ధరను రూ.600 (పన్నులతో కలిపి) నిర్ణయించారు. అలాగే, జనవరి 10న ఆరు షోలకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉదయం 4 గంటలకు ప్రత్యేక షో నిర్వహించేందుకూ అనుమతి ఇచ్చారు. మల్టీ ప్లెక్స్‌లో అదనంగా రూ.175 (జీఎస్టీతో కలిపి), సింగిల్ థియేటర్లలో రూ.135 (జీఎస్టీతో కలిపి) వరకూ టికెట్ పెంచుకునేందుకు అనుమతి ఇచ్చింది. జనవరి 11 తేదీ నుంచి 23 తేదీ వరకూ ఇవే ధరలతో ఐదు షోలకే అనుమతి ఇస్తున్నట్లు పేర్కొంది.

**ఆచితూచి ధరలను పెంచి..**

డిసెంబరులో విడుదలైన 'పుష్ప2' టికెట్ ధరలను భారీగా పెంచుకునేందుకు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతి ఇచ్చాయి. ముందురోజు రాత్రి 9.30 గంటల షోకు టికెట్ ధరపై రూ.800 పెంచగా, పన్నులతో కలిపి రూ.1000 దాటిపోయింది. మల్టీప్లెక్స్‌లలో ఈ ధర ఏకంగా రూ.1200లకు చేరింది. సంధ్య థియేటర్ ఘటన తదనంతర పరిణామాల నేపథ్యంలో ఈసారి ఏపీ ప్రభుత్వం ఆచితూచి వ్యవహరించింది. ప్రీమియర్ షోలు లేకుండా జాగ్రత్త పడింది. అగ్ర కథానాయకుల సినిమాలు విడుదలైనప్పుడు అర్ధరాత్రి 1గంట బెనిఫిట్ షోకు అనుమతి ఇస్తూ వస్తున్నారు. ఈసారి కూడా ఏపీ ప్రభుత్వం అదే దారిలో నడిచింది. 'పుష్ప2'తో పోలిస్తే, 'గేమ్ ఛేంజర్' టికెట్ ధరలను కాస్త అందుబాటులోనే ఉంచింది. బెనిఫిట్ షో టికెట్ ధర ఒక్కొక్కటీ రూ.600 (జీఎస్టీతో కలిపి) నిర్ణయించింది.మిగిలిన షోలకు టికెట్ ధరపై మల్టీప్లెక్స్‌లో రూ.175 (జీఎస్టీతో కలిపి), సింగిల్ స్క్రీన్‌లో రూ.135 (జీఎస్టీతో కలిపి) పెంచింది. 'పుష్ప2'తో పోలిస్తే ఇవి కాస్త తక్కువే అయినా, జనవరి 11 నుంచి 23 వరకూ అంటే దాదాపు 13 రోజుల పాటు ఈ ధరలు అమల్లో ఉండటంతో పాటు, ఐదు షోల ప్రదర్శనకు అనుమతి ఇవ్వడం వసూళ్లపరంగా సినిమాకు మేలు చేసే అంశం. ప్రస్తుతం టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చిన నేపథ్యంలో అందరి దృష్టి తెలంగాణ ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపైనే పడింది. 'రాబోయే సినిమాల బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపునకు అనుమతి ఉండదు' అని ప్రభుత్వ ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో సంక్రాంతి సినిమాలపై ఏ నిర్ణయం తీసుకుంటారనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది.




Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com